సత్యం, సమర్థత, విశ్వసనీయత

WWW.SAKSHYAM.COM

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

సంపుటి: 17 | సంచిక: 130

పేజీలు: 08 | వెల: రూ.2:00

హైదరాబాద్ | శుక్రవారం 08 మే 2026

Published from Hyderabad, Vijayawada.


## పదేళ్లలో గ్లోబల్ సిటీగా హైదరాబాద్

- భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు
- అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించేలా అభివృద్ధి
- 'నాస్కామ్ జీసీసీ సమ్మిట్ 2026'లో మంత్రి శ్రీధర్ బాబు



హైదరాబాద్,మే 7 (సాక్ష్యం): అంతర్జాతీయ పెట్టుబడులను భారీగా ఆకర్షించేలా... పదేళ్లలో హైదరాబాద్ ను గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దేందుకు తమ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. మహా నగరాల అభివృద్ధిలో ఎదురయ్యే సవాళ్లను అధిగమించేలా... భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల

మిగతా 2 లో..



## పంజాబ్‌లో ఈడీ సోదాలు

**కిందకు విసిరేసిన నోట్ల కట్టల బ్యాగులు**

**కారులో వచ్చిన డ్రైవర్ వాటితో పరార్**

చండీఘడ్,మే7(సాక్ష్యం): పంజాబ్ లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు సోదాలు నిర్వహిస్తుండగా.. అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. ఈడీ దాడుల భయంతో..

మిగతా 2 లో..



## తండాలున్న ప్రాంతాల్లో ఇళ్ల సంఖ్య పెంచాలి: కోమటిరెడ్డి

హైదరాబాద్,మే7(సాక్ష్యం): దేవరకొండ,ఆలేరు లాంటి ఎస్టీ జనాభా,తండాలు అధికంగా ఉన్న నియోజక వర్గాల్లో అదనపు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటిని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి

మిగతా 2 లో..




## మహిళా సంఘాలకు సీతక్క శుభవార్త

- వడ్డీలేని రుణాలు పది లక్షలకు పెంపు
- బ్యాంకు రుణాలకు ప్రభుత్వమే వడ్డీల చెల్లింపు
- పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్క వెల్లడి

హైదరాబాద్,మే7(సాక్ష్యం): మహిళా స్వయం సహాయక బృందాలకు పంచాయతీ రాజ్,

మిగతా 2 లో..

# ఇంకా అనిశ్చితే..!!

## తమిళనాట కొనసాగుతున్న ఉత్కంఠ

- గవర్నర్‌తో మరోమారు విజయ్ భేటీ
- మద్దతు లేఖలు కోరిన గవర్నర్
- టీవీకేకి అధికారంపై తొలగని అనిశ్చితి
- మద్దతు లేఖలే అసలు సమస్య
- మెజార్టీ కోసం ప్రయత్నించని విజయ్
- గతంలోనూ అనేక రాష్ట్రాల్లో ఇదే సమస్య
- గవర్నర్ల విచక్షణ మేరకు నిర్ణయాలు



చెన్నై,మే7(సాక్ష్యం): తమిళనాడులో రాజకీయ పరిణామాలు క్షణక్షణానికి మారుతున్నాయి. టీవీకే చీఫ్ విజయ్ గురువారం మరోసారి లోక్‌భవన్‌కు వెళ్లి, గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్‌ను కలిశారు. తమిళనాడులో ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయడానికి, అసెంబ్లీలో మెజార్టీ నిరూపించుకునేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ భేటీపై లోక్ భవన్ తాజాగా ప్రకటన విడుదల చేసింది. గవర్నర్ ఆర్లేకర్‌తో విజయ్ భేటీ అయ్యారు. మెజార్టీ కనిపించడం లేదని వివరించారు. మెజార్టీతోనే రావాలని గవర్నర్ సూచించారు అని లోక్‌భవన్ నుంచి అధికారిక ప్రకటన వెలువడింది. అయితే, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు మరే ఇతర పార్టీని ఆహ్వానించబోమని విజయ్‌కు గవర్నర్ హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. గవర్నర్ ఆహ్వానం మేరకే విజయ్ ఆయన్ను కలిసినట్లు తెలుస్తోంది. ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత రెండు రోజుల వ్యవధిలో రెండుసార్లు వీరి భేటీ జరిగింది. కాంగ్రెస్ మద్దతు ఇచ్చిన నేపథ్యంలో బుధవారం గవర్నర్‌తో టీవీకే చీఫ్ భేటీ కాగా.. సంఖ్యాబలంపై గవర్నర్ సంతృప్తి వ్యక్తం చేయలేదు. 118 మంది సభ్యులు సమకూరిన అనంతరం రావాలని సూచించినట్టు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ప్రభుత్వం ఏర్పాటుచేయడానికి విజయ్‌కు అనుమతి ఇవ్వాలని వీసీకే

మిగతా 5 లో..

### గవర్నర్ తీరుపై కాంగ్రెస్ ఆగ్రహం

- నేడు లోక్‌భవన్ ముట్టడికి నిర్ణయం
- రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలకు పిలుపు
- అతిపెద్ద పార్టీగా టీవీకేను ఆహ్వానించాలి
- గవర్నర్ తాత్సారం చేయడం తగదు
- తమిళనాడు లెఫ్ట్ పార్టీల డిమాండ్

5 లో




## భూ వివాదాలకు శాశ్వత..

# పరిష్కారం

**ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు**

- గృహ విప్లవంతో నవశకానికి శ్రీకారం
- అదనపు ఎమ్మార్వోల నియామకం
- ఏ చిన్న పొరపాటును ఉపేక్షించేది లేదు
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి

హైదరాబాద్,మే 7(సాక్ష్యం): ప్రతి పేదవాడికి సొంత ఇల్లును సమకూర్చడం, భూ యాజమానులకు తమ భూమి పై స్పష్టమైన హక్కులను కల్పించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం పేదల జీవితాల్లో శాశ్వత మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోందన్నారు. ఇల్లు, భూమి ప్రతి కుటుంబానికి ఆత్మగౌరవానికి ప్రతీకని పేదవాడికి భద్రమైన భవిష్యత్తు కల్పించడమే ప్రభుత్వ సంకల్పం అని మంత్రి పేర్కొన్నారు. పేదల జీవితాల్లో గౌరవప్రదమైన మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో ప్రజాప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు అనే మహత్తర కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు.

మిగతా 3 లో..

## రాజీనామాకు మమత ససేమిరా

### పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ రద్దు

### గవర్నర్ ఆర్ఎన్ రవి ఉత్తర్వులు

కోల్‌కతా,మే7(సాక్ష్యం): పశ్చిమ బెంగాల్ అసెంబ్లీని ఆ రాష్ట్ర గవర్నర్ ఆర్.ఎన్. రవి గురువారం రద్దు చేశారు. ముఖ్యమంత్రి పదవికి తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మమతా బెనర్జీ రాజీనామా చేయకపోవడంతో.. గవర్నర్ ఈ నిర్ణయం తీసుకున్నారు. బెంగాల్‌లో శనివారం కొత్త ప్రభుత్వం కొలువుదీరనుంది. శుక్రవారం బీజేపీ శాసనసభాపక్షం సమావేశం కానుంది. ఈ సమావేశంలో శాసనసభా పక్ష నేతను ఎమ్మెల్యేలు ఎన్నుకోనున్నారు. అసెంబ్లీ రద్దుతో మమతా బెనర్జీ ప్రభుత్వాన్ని గవర్నర్ రవి బర్తరఫ్ చేసినట్లు అయింది. రాజీనామా చేసేది లేదని ఇటీవల మమతా బెనర్జీ ప్రకటించారు. దీంతో ఈ చర్య అనివార్యమయ్యింది. లేకుంటే రాజ్యాంగ పరంగా చిక్కులు వచ్చేవి. 294 స్థానాలు ఉన్న పశ్చిమ బెంగాల్ అసెంబ్లీకి

మిగతా 5 లో..



## పొన్నంకు మంత్రి నితిన్ గడ్కరీ ప్రశంసలు

న్యూఢిల్లీ,మే7(సాక్ష్యం): తెలంగాణ రవాణా శాఖ పనితీరును కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ప్రశంసించారు. రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కేంద్రమంత్రి అభినందనలు తెలిపారు. మంత్రి పొన్న ప్రభాకర్‌ని ప్రశంసిస్తూ నితిన్ గడ్గరీ గురువారం లేఖ రాశారు. చెక్‌పోస్టుల రద్దు నిర్ణయంపై ప్రశంసలు కురిపించారు. వాహన్ సమీకరణపై కేంద్రమంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు.

## డ్రగ్స్ కట్టడి చేయడమే తొలి ప్రాధాన్యం


**రిపీటెడ్‌గా పట్టుబడితే పీడీ యాక్ట్!**

**ఈగల్ ఫోర్స్ ద్వారా మంచి ఫలితాలు**

**ఈగల్ ఫోర్స్‌పై సమీక్షలో డీజీపీ ఆనంద్**

హైదరాబాద్,మే7(సాక్ష్యం): రాష్ట్రంలో డ్రగ్స్ కట్టడి చేయడమే తమ తొలి ప్రాధాన్యమని తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ స్పష్టం చేశారు. రిపీటెడ్‌గా డ్రగ్స్ కేసులో పట్టుబడితే పీడీ యాక్ట్ తరహా చట్టాన్ని ఉపయోగిస్తామన్నారు. రాష్ట్ర డీజీపీగా బాధ్యతలు చేపట్టిన తర్వాత గురువారం

మిగతా 5 లో..



# పరస్పర దాడులు

- కరీంనగర్‌లో దాడులతో ఉద్రిక్తత
- గంగుల కమలాకర్ కార్యాలయంపై దాడి
- కౌశిక్ రెడ్డి కారు అద్దాలు ధ్వంసం
- లాఠీఛార్జ్ చేసి చెదరగొట్టిన పోలీసులు
- మండిపడ్డ కేటీఆర్, హరీష్ రావులు

కరీంనగర్,మే7(సాక్ష్యం): కరీంనగర్ పట్టణంలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. కేంద్రమంత్రి బండి సంజయ్‌పై ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఉద్రిక్తతలకు కారణమయ్యాయి. బీజేపీ కార్యకర్తలు రెచ్చిపోయారు. ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంప్ ఆఫీస్‌పై కర్రలు, రాడ్లతో దాడి చేశారు. కిటికీల అద్దాలు పగులగొట్టారు. హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ప్రెస్ మీట్ ముగిసిన 10 నిమిషాలకే బీజేపీ నాయకులు, కార్యకర్తలు దాడికి పాల్పడి కౌశిక్ రెడ్డి వాహనం ధ్వంసం చేశారు. కౌశిక్ రెడ్డిపై సైతం దాడికి యత్నించారు. దీంతో హుజురాబాద్‌లో తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కార్యాలయంలోకి బీజేపీ శ్రేణులు చొచ్చుకెళ్లారు. ఇరు పార్టీలకు చెందిన కార్యకర్తలు పరస్పరం దాడులు చేసుకున్నారు. బీజేపీ కార్యకర్తలపై బీఆర్ఎస్ శ్రేణులు కర్రలతో దాడి చేశారు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు పరిస్థితిని అదుపు చేసేందుకు కార్యకర్తలపై లాఠీఛార్జ్ చేశారు. బీజేపీ శ్రేణులను అరెస్ట్ చేసి..

మిగతా 5 లో..






# భూ వివాదాలకు శాశ్వత.. పరిష్కారం




మొదటిపేజీ తరువాయి..

పథకం కింద పేద కుటుంబాలకు వారి సొంత స్థలాల్లో ఇళ్ల నిర్మాణం కోసం ఒక్కొక్క ఇంటికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. దాదాపు 4 లక్షల ఇళ్లను మంజూరు చేసి, రాష్ట్రవ్యాప్తంగా గృహ విప్లవానికి శ్రీకారం చుట్టామని చెప్పారు. హౌసింగ్, రెవెన్యూ అంశాలపై జిల్లాల వారీగా ప్రజా ప్రతినిధులతో జరుపుతున్న సమీక్షలో భాగంగా గురువారం హౌసింగ్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో ఉమ్మడి నల్గొండ, మహబూబ్ నగర్ జిల్లాలకు చెందిన ఇన్ ఛార్జి మంత్రులు, మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు, హౌసింగ్, రెవెన్యూ, ఫారెస్టు అధికారాలతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాల్లో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, నల్గొండ ఇన్ ఛార్జి మంత్రి ఎస్సీ ,ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్, వాకాటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు, ప్రణాళిక బోర్డు వైస్ చైర్మన్ జి. చిన్నా రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు జితేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో క్షేత్ర స్థాయిలోని పరిస్థితులపై స్థానిక ప్రజాప్రతినిధులతో సమన్వయంతో వ్యవహరించాలని, జిల్లా స్థాయిలో అధికారయంత్రాగమంతా సమన్వయంతో పనిచేస్తే అక్కడికక్కడే సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా కలెక్టర్లు పనిచేయాలని ఆదేశించారు. ఒదిరమ్మ ఇండ్ల పథకం అమలులో అత్యధిక శాతం అధికారాలను కలెక్టర్లకే దఖలు పరిచామన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఒకసారి ప్రొసీడింగ్స్ ఇచ్చి, మొదటి బిల్లు వారి ఖాతాల్లో జమ అయిన లబ్ధిదారులందరికీ తదుపరి విడతల బిల్లులన్నిటిని సకాలంలోనే విడుదలయ్యేలా చూడాలని మంత్రిగారు కలెక్టర్లను ఆదేశించారు. అలాగే ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ఎటువంటి అక్రమాలకు తావివ్వకుండా, పూర్తి పారదర్శకంగా జవాబుదారీ తనంతో పనిచేస్తూ అర్హులైన వారికే ఫలాలు దక్కేలా చూడాలని ఈ విషయంలో ఎక్కడ పొరపాటు జరిగినా ఉపేక్షించేది లేదన్నారు. గతంలో ఇందిరమ్మ ఇండ్ల కోసం సేకరించి పూర్తి స్థాయిలో వినియోగించకుండా మిగిలి ఉన్న భూముల్లో అర్హులైన వారికి ఇండ్ల పట్టాలు ఇచ్చేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్లకు ఆదేశాలిచ్చారు. గతంలో ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇల్లు మంజూరైనా వివిధ కారాణలతో నిర్మాణాలను పూర్తి చేయని వారికి కూడా వెసులుబాటు కల్పించే యోచనలో ఉన్నామని తెలిపారు. ముఖ్యంగా జిల్లాల్లో గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరక్టర్లు పూర్తి బాధ్యతాయుతంగా విధులను నిర్వహించాలని, లబ్ధిదారులు, ఉన్నతాధికారుల మధ్య సమన్వయకర్తలుగా వ్యవహరిస్తూ సమస్యల పరిష్కారంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని , ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. అలాగే డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణపు పనులు ఏ స్థాయిలో ఉన్నా, ఈ నెల 20 వ తేదీలోగా లబ్ధిదారుల ఎంపికను పూర్తి చేయాలని, ఈ విషయంలో స్థానిక ప్రజాప్రతినిధులు కూడా చొరవ చూపాలని మంత్రి పొంగులేటి సూచించారు. అర్హులైన పేదలనే లబ్ధిదారులుగా ఎంపిక చేయాలన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో రెవెన్యూ, రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు నూతన భవనాలను నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ఈ కార్యాలయాలన్నింటిని ప్రజలకు అందుబాటులో ఉండే ప్రదేశాల్లో నెలకొల్పేలా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. అలాగే లక్షకు పైగా జనాభా ఉన్న మండలాల్లో, అవసరానికి అనుగుణంగా, అదనంగా మరో తహశీల్దార్‌ను నియమించనున్నా మని మంత్రి తెలిపారు. ఇందుకు సంబంధించిన జిల్లా కలెక్టర్లు ప్రతిపాదనలను సిద్ధం చేయాలన్నారు. రెవెన్యూ, అటవీ తదితర శాఖల మధ్య ఉన్నభూ వివాదాల సమస్య కు శాశ్వత పరిష్కారం కోసం ఆయా విభాగాలు ఉమ్మడిగా సర్వే చేయడమే మార్గమన్నారు. ఈ దిశలో మరింత వేగవంతమైన చర్యలు తీసుకోవాలని అటవీ, రెవెన్యూ అధికారులకు మంత్రి స్పష్టం చేశారు. గతంలో ఎన్నడూ లేనట్లుగా రెవెన్యూ విభాగంలో అనేక సంస్కరణలు తీసుకుని వచ్చి ఆర్డీవోలకు విస్తృతమైన అధికారాలు కల్పించామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కాకుండా, ఇతర ప్రయోజనాలకు వీటిని వినియోగిస్తే అత్యంత కఠినంగా వ్యవహరిస్తామని పేర్కొన్నారు. రాష్ట్రంలో భూ పరిపాలనను బలోపేతం చేయడంలో భాగంగా సర్వే, సెటిల్మెంట్స్ మరియు భూ రికార్డుల శాఖ ద్వారా సమగ్ర సంస్కరణలు అమలు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. భూ రికార్డుల్లో పారదర్శకత, ఖచ్చితత్వం తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి నాయకత్వంలో ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి పేర్కొన్నారు. పేదలకు న్యాయం జరిగేలా వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని అన్నారు.


## ప్రజా ప్రకటన
**ఆభరణాల వేలం మరియు ఆహ్వాన ప్రకటన**

రిజిష్టర్డ్ ఆఫీస్ : 601 & 602, పెనిన్సులా బిజినెస్ పార్క్, 6వ అంతస్తు, టవర్ ఎ, సేనాపతి బాపట్ మార్గ్, లోయర్ పరేల్, ముంబై - 400 013.

**DCB BANK**

DCB బ్యాంక్ లిమిటెడ్ వద్ద తాకట్టు పెట్టిన ఆభరణాలకు గాను, వారు DCB బ్యాంక్ లిమిటెడ్ నుండి పొందిన సౌకర్యాలలోని మొత్తం బకాయిలను చెల్లించమని క్రింద పేర్కొన్న రుణగ్రహీతలకు నోటీసులు జారీ చేయబడ్డాయి. వారు మొత్తం బకాయిలను చెల్లించడంలో విఫలమైనందున, తాకట్టు పెట్టిన ఆభరణాల మొదటి వేలం నిర్వహించవలసి వచ్చింది. మొదటి వేలం 08.06.2026 & 09.06.2026 తేదీలలో మధ్యాహ్నం 12:00 గంటల నుండి సాయంత్రం 04:00 గంటల వరకు, పట్టికలో పేర్కొన్న క్రింద పేర్కొన్న శాఖలు / ప్రదేశాలలో నిర్వహించబడుతుంది. వేలం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతులతో సహా మరిన్ని వివరాల కోసం, కాబోయే బిడ్డర్లు సంబంధిత బ్యాంక్ శాఖను సంప్రదించవలసిందిగా సూచించడమైనది. రుణగ్రహీతలు & బిడ్డర్లు శాఖల చిరునామాలు / వేలం జరిగే ప్రదేశం కోసం మా వెబ్‌దీతిజిజిసైట్ www.dcb.bank.in ను చూడవచ్చు.

| వ.సంఖ్య | కస్టమర్ ఐ.డి. | కస్టమర్ పేరు | లొకేషన్ / స్థలం |
|---|---|---|---|
| 1 | 100210920 | వరికుప్పల సాయి కుమార్ | చందానగర్-హైదరాబాద్ |
| 2 | 100462302 | చందన కృష్ణ కుమార్ | హైదరాబాద్-హైదరాబాద్ |
| 3 | 100476218 | ఐతా కృష్ణ | గడ్డిఅన్నారం-హైదరాబాద్ |
| 4 | 100481533 | ఐత విజయ | గడ్డిఅన్నారం-హైదరాబాద్ |
| 5 | 100502708 | నోముల శ్రీనివాస్ | చందానగర్-హైదరాబాద్ |
| 6 | 100654628 | జుబేదా దరేడియా | హైదరాబాద్-హైదరాబాద్ |
| 7 | 100814428 | జోహ్రా విరాణి | హైదరాబాద్-హైదరాబాద్ |
| 8 | 101074270 | బి ప్రేమ లత | చందానగర్-హైదరాబాద్ |
| 9 | 101203881 | బొజ్జ శ్రీకర్ | వరంగల్-వరంగల్ |
| 10 | 101380862 | జ జ ష్ర ఛ ప్రసాద్ | చందానగర్-హైదరాబాద్ |
| 11 | 101486919 | నూర్జహాన్ | ఐ.ఎ్ర.నగర్-హైదరాబాద్ |
| 12 | 101549182 | ఆండ్రూ డేవిస్ | సికింద్రాబాద్-హైదరాబాద్ |
| 13 | 101606513 | పొట్లబత్తిని ప్రభాకర్ డి | పెద్దతండా-పెద్దతండా |
| 14 | 101622461 | ఐతా శ్రీకాంత్ | గడ్డిఅన్నారం-హైదరాబాద్ |
| 15 | 101679996 | గ్యారా రాము | గడ్డిఅన్నారం-హైదరాబాద్ |
| 16 | 101730749 | దయాగ నాగరాజు | కూకట్‌పల్లి-మేడ్చల్-మల్కాజిగిరి |
| 17 | 101868987 | మహమ్మద్ ఖాజా | మొయినుద్దీన్ నక్కల్‌గుట్ట-వరంగల్ |
| 18 | 101928957 | నజ్బీన్ మంజూర్ | నక్కల్‌గుట్ట-వరంగల్ |
| 19 | 101954723 | తుందురి వెంకటేశ్వరరావు | కరీంనగర్-కరీంనగర్ |
| 20 | 101971187 | మంకాల చంద్ర కిరణ్ | నర్సాపూర్-నర్సాపూర్ |
| 21 | 101999381 | మంగ పద్మిని స్టెల్లా | హైదరాబాద్-హైదరాబాద్ |
| 22 | 102005560 | వెంకట్ రావు | కల్వకుంట్ల కొంపల్లె-రంగా రెడ్డి |
| 23 | 102187668 | అబ్దుల్ గని | హబ్సిగూడ-హైదరాబాద్ |
| 24 | 102246846 | కోట పద్మ | నక్కల్‌గుట్ట-వరంగల్ |
| 25 | 102310188 | బుగ్గ వర్షిణి | గడ్డిఅన్నారం-హైదరాబాద్ |
| 26 | 102366220 | కోతా రవీందర్ రెడ్డి | నక్కల్‌గుట్ట-వరంగల్ |
| 27 | 102366819 | బిజిలి సంపత్ | నక్కల్‌గుట్ట-వరంగల్ |
| 28 | 102568712 | బత్తుల పావని | వరంగల్-వరంగల్ |
| 29 | 102610109 | అన్నం శ్రవణ్ | రేకుర్తి-రేకుర్తి |
| 30 | 102751845 | బోరిగం శారద | వరంగల్-వరంగల్ |
| 31 | 102792820 | కథల ప్రశాంత్ | నక్కల్‌గుట్ట-వరంగల్ |
| 32 | 102800190 | మిరియానం సాయికుమార్ | హైదరాబాద్-హైదరాబాద్ |
| 33 | 102803071 | రవి తెల్ల | బంజారా హిల్స్-హైదరాబాద్ |
| 34 | 102805881 | మహమ్మద్ జియావుద్దీన్ | వరంగల్-వరంగల్ |
| 35 | 102860746 | సులేగం చంద్ర శేఖర్ | హైదరాబాద్-హైదరాబాద్ |
| 36 | 103114584 | కె మనోహర్ కృష్ణ | మాదాపూర్-హైదరాబాద్ |
| 37 | 103251782 | ధరమ్ వీర్ ప్రతాప్ సింగ్ | నక్కల్‌గుట్ట-వరంగల్ |
| 38 | 103335692 | దేవకరణ్ యాదవ్ | హైదరాబాద్-హైదరాబాద్ |
| 39 | 103359657 | డప్పు సోలమన్ | సంగారెడ్డి-సంగారెడ్డి |
| 40 | 103486660 | బచ్చు సందీప్ కుమార్ | వరంగల్-వరంగల్ |
| 41 | 103676827 | మేళ్ల రాజశేఖర్ | చుంచుపల్లె-ఖమ్మం |
| 42 | 103773211 | ప్ర్ఱ క రవి | గడ్డిఅన్నారం-హైదరాబాద్ |
| 43 | 103775592 | సత్తు గీత | వరంగల్-వరంగల్ |
| 44 | 104271571 | కారుకూరి వాణి | వరంగల్-వరంగల్ |
| 45 | 104285066 | కురాకుల చైతన్య | డా. ఎ.ఎస్.రావు నగర్-హైదరాబాద్ |
| 46 | 104405845 | రహల్లా | వరంగల్-వరంగల్ |
| 47 | 104412415 | ఇందుకూరి జ్యోతిర్మయి | చందానగర్-హైదరాబాద్ |
| 48 | 104531849 | అపర్ణ కన్నెబోయిన | నర్సంపేట-వరంగల్ |
| 49 | 104726109 | మహమ్మద్ ఇమ్రాన్ | నక్కల్‌గుట్ట-వరంగల్ |
| 50 | 104810743 | తీగల ఉషా రాణి | నక్కల్‌గుట్ట-వరంగల్ |
| 51 | 104936009 | రబీనారాయణ మిశ్రా | డా. ఎ.ఎస్.రావు నగర్-హైదరాబాద్ |
| 52 | 104944640 | అమ్మ రోహిత్ | నర్సంపేట-వరంగల్ |
| 53 | 104958227 | అర్షియ ఇరం | నక్కల్‌గుట్ట-వరంగల్ |
| 54 | 105162216 | చెప్యాల రామచంద్రం | నర్సాపూర్-నర్సాపూర్ |
| 55 | 105177854 | వనం నాగరాజు | కరీంనగర్-కరీంనగర్ |
| 56 | 105287229 | ధనవత్ రాజేశ్వరి | ఘట్‌కేసర్-మేడ్చల్-మల్కాజిగిరి |
| 57 | 105289212 | ఈధునూరి రవీందర్ రెడ్డి | నర్సంపేట-వరంగల్ |
| 58 | 105356454 | క్రాంతి కిరణ్ తిరుమల | గడ్డిఅన్నారం-హైదరాబాద్ |
| 59 | 105541088 | మహమ్మద్ రహమత్ ఉల్లా | మాదాపూర్-హైదరాబాద్ |
| 60 | 105568167 | ఆదిపల్లి శ్రీనివాస్ | రేకుర్తి-రేకుర్తి |
| 61 | 105699608 | శ్రీరాములు రాములు | ఐ.ఎ్ర.నగర్-హైదరాబాద్ |
| 62 | 105748037 | మసీహ సుల్తానా | పెద్దపల్లె-కరీంనగర్ |
| 63 | 105878675 | పిడుగు లక్ష్మి | చుంచుపల్లె-ఖమ్మం |
| 64 | 105908537 | తహ్నియత్ ఖాటూన్ షాహనా | గడ్డిఅన్నారం-హైదరాబాద్ |
| 65 | 105952651 | గడ్డం సాహసి క్రాంత్ గిర్ | గడ్డిఅన్నారం-హైదరాబాద్ |
| 66 | 105990099 | మహమ్మద్ ముజీబుల్లా | ఖాన్ సికింద్రాబాద్-హైదరాబాద్ |
| 67 | 106199394 | తారక ఉమా రాణి | గడ్డిఅన్నారం-హైదరాబాద్ |
| 68 | 106541741 | బెసే దుర్గా భవాని | చుంచుపల్లె-ఖమ్మం |
| 69 | 106548361 | బేగారి అరుణ్ కుమార్ | సంగారెడ్డి-సంగారెడ్డి |
| 70 | 106626091 | ఖ భూమిక | హబ్సిగూడ-హైదరాబాద్ |
| 71 | 106788379 | యేసుపోగు సాయి | ఐ.ఎ్ర.నగర్-హైదరాబాద్ |
| 72 | 106815495 | బత్కా కిస్తాయా | ఘట్‌కేసర్-మేడ్చల్-మల్కాజిగిరి |
| 73 | 106827517 | దురెడ్డి పవన్ కుమార్ | గడ్డిఅన్నారం-హైదరాబాద్ |
| 74 | 106857653 | మసరత్ ఖాటూన్ | గడ్డిఅన్నారం-హైదరాబాద్ |
| 75 | 106881658 | కూలంపేట్ అపర్ణా | సంగారెడ్డి-సంగారెడ్డి |
| 76 | 106940829 | మహ్మద్ సలీమ్ పాషా | నక్కల్‌గుట్ట-వరంగల్ |
| 77 | 106952438 | డి లతా | గడ్డిఅన్నారం-హైదరాబాద్ |
| 78 | 107020108 | ఐచ షఫీయుల్లా | పెద్దపల్లె-కరీంనగర్ |
| 79 | 107059336 | సయ్యద్ గౌస్ మొహియుద్దీన్ | నక్కల్‌గుట్ట-వరంగల్ |
| 80 | 107280226 | అబ్దుల్ ఖలీల్ | ఐ.ఎ్ర.నగర్-హైదరాబాద్ |
| 81 | 107296284 | మురహరి అనిత | వరంగల్-వరంగల్ |
| 82 | 107325695 | యర్రా ప్రదీప్ | ఐ.ఎ్ర.నగర్-హైదరాబాద్ |
| 83 | 107396903 | రామిడి సతీ రెడ్డి | డా. ఎ.ఎస్.రావు నగర్-హైదరాబాద్ |
| 84 | 107633093 | బొంత ఎల్లయ్య | నక్కల్‌గుట్ట-వరంగల్ |
| 85 | 107717270 | మజన్ ప్రకాష్ | వరంగల్-వరంగల్ |
| 86 | 107816829 | సద్ది శ్రీనివాస్ రెడ్డి | కొంపల్లె-రంగా రెడ్డి |
| 87 | 108103317 | సబ్బని శివ | నర్సంపేట-వరంగల్ |
| 88 | 108381186 | కొండేపి సాంబ శివరావు | కూకట్‌పల్లి-మేడ్చల్-మల్కాజిగిరి |
| 89 | 108397612 | తంగళ్లపల్లి బాల సరో | వరంగల్-వరంగల్ |
| 90 | 108507379 | తిప్పని మంగ | కొత్తపల్లి-కొత్తపల్లి |
| 91 | 108508448 | తంగెళ్లపెల్లి మహేందర్ | వరంగల్-వరంగల్ |
| 92 | 108516550 | పైళ్ల అందాలు | ఘట్‌కేసర్-మేడ్చల్-మల్కాజిగిరి |
| 93 | 108654974 | చామర్తి సూర్యనాగా గే | సికింద్రాబాద్-హైదరాబాద్ |
| 94 | 108803118 | జసరం | చందానగర్-హైదరాబాద్ |
| 95 | 109048110 | ఇంద్రా దేవి | చందానగర్-హైదరాబాద్ |
| 96 | 109054485 | చుక్కా అరుణారాణి | కొంపల్లె-రంగా రెడ్డి |
| 97 | 109058888 | బర్రెన్కాల ప్రసాద్ | సికింద్రాబాద్-హైదరాబాద్ |
| 98 | 109070213 | ఇర్ఫాన్ ఖాన్ | చందానగర్-హైదరాబాద్ |
| 99 | 109091968 | అబ్బిరెడ్డి వీరబాబు | కొంపల్లె-రంగా రెడ్డి |
| 100 | 109114259 | జితేంద్ర | చందానగర్-హైదరాబాద్ |
| 101 | 109116245 | బోయపల్లి వరుణ్ రెడ్డి | సికింద్రాబాద్-హైదరాబాద్ |
| 102 | 109192335 | మహమ్మద్ యాకూబి | నక్కల్‌గుట్ట-వరంగల్ |
| 103 | 109204135 | బాల్నే వినత | నర్సంపేట-వరంగల్ |
| 104 | 109212668 | పల్లపు రవి కుమార్ | డా. ఎ.ఎస్.రావు నగర్-హైదరాబాద్ |
| 105 | 109213670 | బొమ్మ వెన్నెల | చందానగర్-హైదరాబాద్ |
| 106 | 109233612 | మర్నేని ఉపేందర్ రావు | నక్కల్‌గుట్ట-వరంగల్ |
| 107 | 109260747 | భార్గవి కలివేముల | సంగారెడ్డి-సంగారెడ్డి |
| 108 | 109266201 | గంటా శిరీష | చందానగర్-హైదరాబాద్ |
| 109 | 109298778 | మహమ్మద్ హఫీజ్ గౌరీ | హైదరాబాద్-హైదరాబాద్ |
| 110 | 109318430 | వంగల శ్రీకాంత్ రెడ్డి | రేకుర్తి-రేకుర్తి |
| 111 | 100097585 | వరకంతం కృష్ణ చైట్ | గడ్డిఅన్నారం-హైదరాబాద్ |
| 112 | 100285662 | ఎస్ సుదర్శన్ | చందానగర్-హైదరాబాద్ |
| 113 | 100643779 | అనిషా లలాని | కొంపల్లె-రంగా రెడ్డి |
| 114 | 100735663 | చిలుకూరి శిరీషా | హబ్సిగూడ-హైదరాబాద్ |
| 115 | 100903245 | వోర్సు ఉదయ్ భాను | ఘట్‌దీకేసర్-మేడ్చల్-మల్కాజిగిరి |
| 116 | 101946029 | నేరేడుకొమ్మ సాయికృష్ణ | సికింద్రాబాద్-హైదరాబాద్ |
| 117 | 102269902 | మద్దూరు కృష్ణ కుమార్ | గడ్డిఅన్నారం-హైదరాబాద్ |
| 118 | 102353630 | కొమరవెల్లి ప్రదీప్‌కుమార్ | నర్సాపూర్-నర్సాపూర్ |
| 119 | 102747531 | పోతురాజు భారతి | ఖమ్మం-ఖమ్మం |
| 120 | 102761101 | బానోతు రాజశేఖర్ | భూపాలపల్లి-భూపాలపల్లి |
| 121 | 102799945 | తండ్రికటి రమేష్ | జడ్చర్ల-జడ్చర్ల |
| 122 | 102807136 | చకినం గంగాధర్ | మోతే-మోతే |
| 123 | 102854193 | గూడెపు లక్ష్మీ నారాయణ | వరంగల్-వరంగల్ |
| 124 | 102857817 | నీలిసెట్టి భాను | బంజారా హిల్స్-హైదరాబాద్ |
| 125 | 102887655 | మహమ్మద్ రషీద్ | చందానగర్-హైదరాబాద్ |
| 126 | 102911721 | సలంద్రి ప్రకాష్ అఖిల్ వై | సికింద్రాబాద్-హైదరాబాద్ |
| 127 | 103225181 | శ్రీ ఉ శివ సాయి | సికింద్రాబాద్-హైదరాబాద్ |
| 128 | 103356196 | సయ్యద్ ఇమ్తియాజ్ అహ్మద్ | నక్కల్‌గుట్ట-వరంగల్ |
| 129 | 103400176 | దురేనాజ్ | నక్కల్‌గుట్ట-వరంగల్ |
| 130 | 104806582 | షాహులమీద్ రిఫయ్యుద్దీన్ | వరంగల్-వరంగల్ |
| 131 | 105214896 | పసరగొండ మానస | నర్సంపేట-వరంగల్ |
| 132 | 105738738 | ఉప్పల స్నేహ | రేకుర్తి-రేకుర్తి |
| 133 | 105773688 | డోనాదుల రాములు | ఘట్‌కేసర్-మేడ్చల్-మల్కాజిగిరి |
| 134 | 106302595 | కొండబత్తిని కృష్ణ చాయ్ | ఘట్‌కేసర్-మేడ్చల్-మల్కాజిగిరి |
| 135 | 106516724 | ముడెడ్ల ప్రవీణ్ | నక్కలగుట్ట-వరంగల్ |
| 136 | 106629929 | శంబునోళ్ల శ్రీకాంత్ | సంగారెడ్డి-సంగారెడ్డి |
| 137 | 106763713 | తాండ్ర సంధ్య రాణి | నక్కల్‌దీతిజిజిగుట్ట-వరంగల్ |
| 138 | 106787656 | రేగురి వంశీ కృష్ణ | రేకుర్తి-రేకుర్తి |
| 139 | 107378560 | విశ్వనాథ శిరీషా | మోతే-మోతే |
| 140 | 107465941 | కమెరి ఆశన్న | దస్నాపూర్-ఆదిలాబాద్ |
| 141 | 107611355 | అర్రోజు సంతోష్ | చెన్నూర్-మంచెరియల్ |
| 142 | 107733091 | దుద్దె యమునా | నర్సంపేట-వరంగల్ |
| 143 | 107734076 | సయ్యద్ ఖాసిం ఖుంద్మిరి | గడ్డిఅన్నారం-హైదరాబాద్ |
| 144 | 108151462 | ప్రతి ఝాన్సీ దేవి | డా. ఎ.ఎస్.రావు నగర్-హైదరాబాద్ |
| 145 | 108161297 | మారెల్లి బిక్షపతి | సంగారెడ్డి-సంగారెడ్డి |
| 146 | 108409154 | కడిగేకర్ లావణ్య | గడ్డిఅన్నారం-హైదరాబాద్ |
| 147 | 108657375 | కందాళం వెంకట మురళి | సికింద్రాబాద్-హైదరాబాద్ |
| 148 | 108884433 | చుండి వెంకట శ్రీలక్ష్మి | హబ్సిగూడ-హైదరాబాద్ |
| 149 | 109055342 | ఇరగవరపు పూర్వజ్ఞ | సికింద్రాబాద్-హైదరాబాద్ |
| 150 | 109175236 | అలీషా రహీమ్ లఖానీ ఛత్రపతి | శంభాజీనగర్-రంగా రెడ్డి |
| 151 | 109214220 | కొక్కొండ మహేశ్ | సంగారెడ్డి-సంగారెడ్డి |
| 152 | 109238389 | అవుల భువన శ్రీ | కూకట్‌పల్లి-మేడ్చల్-మల్కాజిగిరి |
| 153 | 015052405 | తోట రాజేంద్ర ప్రసాద్ | వరంగల్-వరంగల్ |
| 154 | 100584605 | శాంత కుమారి | చందానగర్-హైదరాబాద్ |
| 155 | 100746361 | కటుకూరి రాజేష్ | ఎస్.ఆర్.నగర్-హైదరాబాద్ |
| 156 | 100789822 | మన్నెరి సరోజిని మంజుషా | మాదాపూర్-హైదరాబాద్ |
| 157 | 102380940 | సుద్దాల సుమా గడ్డి | అన్నారం-హైదరాబాద్ |
| 158 | 103199565 | జ సాయినాథ్ | చందానగర్-హైదరాబాద్ |
| 159 | 103929459 | యధుగాని రాజు | గడ్డిఅన్నారం-హైదరాబాద్ |
| 160 | 104909615 | వొడ్నాల భూమరాజు | మోతే-మోతే |
| 161 | 105291934 | బోదాసు వెన్నెల | పెద్దపల్లె-కరీంనగర్ |
| 162 | 108550706 | మేత్రి రవీందర్ | సంగారెడ్డి-సంగారెడ్డి |
| 163 | 100746715 | శ్రీ ఇందిర | చందానగర్-హైదరాబాద్ |
| 164 | 102751414 | తల్లా మౌనిక | గడ్డిఅన్నారం-హైదరాబాద్ |
| 165 | 102843659 | అబ్దుల్ జలీల్ | ఐ.ఎ్ర.నగర్-హైదరాబాద్ |
| 166 | 105194892 | పాటిబండ్ల సిద్ధార్థ | చుంచుపల్లె-ఖమ్మం |
| 167 | 101295679 | మల్లేష్ అదుల్లా | గడ్డిఅన్నారం-హైదరాబాద్ |
| 168 | 102041552 | ఎస్ హరిబాబు | మాదాపూర్ - హైదరాబాద్ |

ఈ ప్రకటన ద్వారా, సంబంధిత రుణగ్రహీతలు/తాకట్టుదారులు/చట్టపరమైన వారసులు/ప్రతినిధులు/వారసులు/నామినీలకు, వెనక్కి తీసుకున్న సౌకర్యం యొక్క పూర్తి మొత్తాన్ని, అన్ని వడ్డీ మరియు ఛార్జీలతో సహా, నిర్ణీత వేలం తేదీన లేదా అంతకంటే ముందుగా వెంటనే చెల్లించడానికి తుది నోటీసు మరియు చివరి అవకాశం ఇవ్వబడుతోంది. అలా చేయడంలో విఫలమైతే, ఆభరణాలు వేలం వేయబడతాయి. నిర్ణీత వేలం తేదీలలో వేలం వేయబడని వస్తువులను, ఈ-వేలం, ప్రైవేట్ అమ్మకం మొదలైన ఇతర అమ్మకపు పద్ధతుల ద్వారా, ముందస్తు నోటీసు లేకుండా, ఆ తర్వాత ఏ రోజు(ల)లోనైనా అమ్మే హక్కును బ్యాంకు కలిగి ఉంటుంది. మరియు తదుపరి నోటీసు లేకుండా వేలం వేదికను/అమ్మకం స్థలాన్ని మార్చే హక్కును కూడా కలిగి ఉంటుంది. వేలంలో పాల్గొనడం మరియు బిడ్‌దీతిజిజిలను అంగీకరించడం పూర్తిగా ఈసిబి బ్యాంక్ యొక్క విచక్షణ మేరకు ఉంటుంది. ఎలాంటి ముందస్తు నోటీసు లేకుండా ఖాతా(ల)ను తొలగించడానికి / వేలం తేదీ(ల)ను మార్చడానికి ఈసిబి బ్యాంక్ లిమిటెడ్‌దీతిజిజికు అధికారం ఉంది. రుణగ్రహీతలకు ఇది చివరి బహిరంగ ప్రకటన అని పునరుద్ఘాటించడమైనది మరియు పైన పేర్కొన్న దాని తర్వాత ఆభరణాల వేలం కోసం తదుపరి నోటీసు ఏదీ ఇవ్వబడదు. దయచేసి గమనించండి. వేలం "ఉన్నది ఉన్నట్లుగా", "ఉన్నది ఉన్నట్లుగా", "ఏది ఉంటే అది" మరియు "ఎటువంటి పరిహారం కోరే అవకాశం లేదు" అనే ప్రాతిపదికన జరుగుతుంది మరియు ఆభరణాలకు లేదా వాటి వేలానికి సంబంధించిన ఏవైనా క్లెయిమ్‌లు, వివాదాలు, అభ్యంతరాలకు ఈసిబి బ్యాంక్ ఏ విధంగానూ బాధ్యత వహించదు.

స్థలం : తెలంగాణ,
తేది : 08-05-2026

సం/- ఆథరైజ్డ్ ఆఫీసర్,
డిసిబి బ్యాంక్ లిమిటెడ్


# రెగ్యులర్‌గానే సీఎం కాన్వాయ్

**ట్రాఫిక్ ఆపకుండా నేరుగా ప్రయాణం**

హైదరాబాద్,మే7(సాక్ష్యం): తన కాన్వాయ్ కోసం సాధారణ ప్రజలకు ఆటంకం కలిగించొద్దంటూ తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి డీజీపీని బుధవారం ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో గురువారం ఆయన కాన్వాయ్ సాధారణ ట్రాఫిక్‌లోనే ప్రయాణం చేసింది. శంషాబాద్ విమానాశ్రయం నుంచి తన నివాసానికి రెగ్యులర్ ట్రాఫిక్‌లోనే సీఎం వెళ్లడం విశేషం. తన కాన్వాయ్ రాకపోకల కోసం నగరవ్యాప్తంగా ప్రజల వాహనాలను నిలిపివేయొద్దంటూ నిన్న సీనియర్ పోలీసు అధికారులకు సీఎం ఆదేశించారు.

రోడ్లపై ప్రజలకు అసౌకర్యం కలిగించే చర్యల్ని పూర్తిగా నివారించాలని సూచించారు. ఈ నేపథ్యంలో సీఎం కాన్వాయ్ కదలికల సమయంలో ట్రాఫిక్‌ను పూర్తిగా నిలిపివేయడానికి బదులుగా ట్రాఫిక్ పోలీసులు వాహనాలను ఒకే లేన్‌లో కదలడానికి అనుమతించారు.


## కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్

Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS • DEPOSITS Translating Dreams into Reality

ఇంటి నెం. 58, ఎంఐజి 1వ అంతస్తు, ఫేజ్ 2, సైట్ 1, పోతిరెడ్డిపల్లి, బైపాస్ రోడ్డు, సంగారెడ్డి 502295.
టెలిఫోన్: 7625079234, CIN: L85110KA1987PLC008699

### స్వాధీనతా ప్రకటన
**(స్థిరాస్తి కొరకు) (రూల్ 8(1))**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ **కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింద సంతకముదారు జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారము దిగువ తెలిపిన రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీతలు/హామీదారులను నోటీసులో తెలిపిన బకాయి మొత్తం వసూలయ్యే తేది వరకు ఒప్పంద రేట్ల వంతున తదుపరి వడ్డీతో నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది. సదరు రుణగ్రహీతలు రుణ బకాయి చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు దిగువ తెలిపిన తేదీన స్వాధీనము చేసుకోవడమైనదని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

| క్ర. సం. | రుణగ్రహీతలు మరియు హామీదారుల పేరు | ఆస్తి యొక్క వివరణ | డిమాండ్ నోటీసు తేది | బకాయి మొత్తం | స్వాధీనత తేది |
|---|---|---|---|---|---|
| 1 | **1. శ్రీ బాత రాజు శాములు తండ్రి బాత రాజు మారయ్య (దరఖాస్తుదారు) 2. శ్రీమతి జాలిగం సరిత తండ్రి జాలిగం కనకయ్య (సహ-దరఖాస్తుదారు)** చిరునామా: ఫ్లాట్ నెం. 101, లక్ష్మి నిలయం, పద్మా నగర్, ఫేజ్-2, చింతల్, కుత్బుల్లాపూర్, తెలంగాణ - 500054 | తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, కుత్బుల్లాపూర్ గ్రా॥ మరియు మం॥, పద్మానగర్ కాలనీ-2 వద్ద బ్లాక్ నెం. 49 క్రింద కవర్ చేయబడి సర్వే నెం. 102లోని ప్లాట్ నెం. 571/భాగము పై ఉన్న 34.77 చ॥గ॥ల (భూమి విస్తీర్ణము 400 చ॥గ॥ల లోనిది) విస్తీర్ణము గల భూమి అవిభాజ్య వాటాతో పాటు లక్ష్మి నిలయం వద్ద 850.00 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో మొదటి అంతస్తు నివాస ఫ్లాట్ నెం. 101 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: కారిడార్, దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: ఖాళీ ప్రదేశం, పడమర: ఖాళీ ప్రదేశం. | 03.03.2026 | రూ. 26,17,435/- (రూపాయలు ఇరవై ఆరు లక్షల పదిహేడు వేల నాలుగు వందల ముప్పై ఐదు మాత్రమే) | 07-05-2026 |
| 2 | **1. శ్రీ పత్‌లోత్ శ్యామ్ తండ్రి పత్‌లోత్ ఫూల్ సింగ్ (రుణగ్రహీత) 2. శ్రీమతి పత్‌లోత్ పార్వతి భర్త పత్‌లోత్ ఫూల్‌సింగ్ (సహ-రుణగ్రహీత)** చిరునామా: 1-59/బి, రామయ్య నగర్, శేరిలింగంపల్లి, హైదరాబాద్, తెలంగాణ-500019. | తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మం॥ & ఎఎంపి, మున్సిపాలిటీ, శేరిలింగంపల్లి గ్రా॥, రామయ్య నగర్ వద్ద సర్వే నెంలు. 138 & ఎఎంపి, 139, 146 లలో 110 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ఖాళీ ప్లాట్ నెం. 59/1తో నివాస గృహము ఇంటి నెం. 1-59/బి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 20 వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. 59, తూర్పు: ప్లాట్ నెం. 60/1 భాగము, పడమర: యాజమాన్య భూమి. | 03.03.2026 | రూ. 18,36,888/- (రూపాయలు పద్దెనిమిది లక్షల ముప్పై ఆరు వేల ఎనిమిది వందల ఎనభై ఎనిమిది మాత్రమే) | 07-05-2026 |

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది. సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలైననూ ఒక్కొక్క ఆస్తికి ఎదురుగా తెలిపిన మొత్తమును మరియు విడిపించుకునే తేదీ వరకు అందుమీది వడ్డీ కొరకు సిఎఫ్‌హెచ్‌ఎల్ వారి ఛార్జ్‌కి లోబడియుండునని ముఖ్యంగా రుణగ్రహీతలను మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలముగా హెచ్చరించడమైనది.

**తేది: 07-05-2026**
**ప్రదేశం: సంగారెడ్డి**

**సం/- అధీకృత అధికారి,**
**కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్**

## Bandhan Bank

ప్రాంతీయ కార్యాలయం: నేతాజీ మార్గ్, మిఠాఖాలి సిక్స్ రోడ్స్ సమీపంలో, ఎల్లిస్‌బ్రిడ్జ్, అహ్మదాబాద్-6. ఫోన్: +91-79-26421671-75

### రుణగ్రహీతలకు డిమాండ్ నోటీస్

ఈ కింద పేర్కొన్న అకౌంట్ ఎన్‌పిఎగా మారింది మరియు సెక్యూరిటైజేషన్ మరియు ఆర్థిక ఆస్తుల పునర్నిర్మాణ మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం (చట్టం) అమలు, 2002 లోని సెక్షన్ 13 (2) కింద ఈ కింది రుణగ్రహీతలకు బంధన్ బ్యాంక్ లిమిటెడ్ డిమాండ్ నోటీసు జారీచేసింది. కాబట్టి, మీకు మరియు ప్రజలకు ప్రచురణ ద్వారా ఈ నోటీసు జారీచేయడమైనది.

| రుణగ్రహీతల పేరు మరియు రుణ ఖాతా నంబర్లు | తనఖా పెట్టిన ఆస్తి (సెక్యూర్డ్ ఆస్తి) విశదీకరణ | డిమాండ్ నోటీసు తేదీ/ ఎన్‌పిఎ తేదీ | డిమాండ్ నోటీసు తేదీ నాటికి ఒ/ఎస్ సొమ్ము | నోటీసు అతికించిన తేదీ |
|---|---|---|---|---|
| మహమ్మద్ యూసుఫ్- రుణగ్రహీత మరియు తనఖాదారు అహమ్మది బేగమ్- సహ-రుణగ్రహీత 20003500000161 | కొత్తగా నిర్మించిన ఇల్లు, ప్లాట్ నం. 1194/పార్ట్, (దక్షిణం బ్లాక్), బ్లాక్-జి, బిల్టప్ ఏరియా గ్రౌండ్ ఫ్లోర్ 783.8 మరియు మొదటి అంతస్తు 783.8 కలుపుకొని మొత్తం బిల్టప్ ఏరియా 1567.8 చదరపు అడుగులు (ఆర్‌సిసి), సర్వే నం. 134/20, విస్తీర్ణం 150.0 చదరపు గజాలు లేదా 125.4 చదరపు మీటర్లకు సమానం (మొత్తం 300.00 చదరపు గజాల్లో), శాస్త్రిపురం కాలనీ, మైలార్‌దేవ్‌పల్లి గ్రామం, రాజేంద్రనగర్, జిహెచ్ఎంసి, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం మరియు దీనికి హద్దులు ఇలా ఉన్నాయి. మహమ్మద్ యూసుఫ్‌కి చెందినది మరియు దీనికి హద్దులు ఇలా ఉన్నాయి: ఉత్తరాన లేదా ఆ వైపు: ప్లాట్ నం. 1194/పార్ట్ (ఉత్తర భాగం), తూర్పున లేదా ఆ వైపు: ప్లాట్ నం. 1121, పశ్చిమాన లేదా ఆ వైపు: 25-0 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణాన లేదా ఆ వైపు: ప్లాట్ నం. 1193 | జనవరి 21, 2026/ జనవరి 03, 2026 | రూ. 42,31,919.82 | మార్చి 11, 2026 |

బకాయిలను మున్ముందు అయ్యే వడ్డీ, వ్యయాలు మరియు చార్జీలతోసహా, ఈ నోటీసు అందిన తేదీ నుంచి 60 రోజుల లోపు బ్యాంకుకు తిరిగిచెల్లించవలసిందిగా ఈ నోటీసు ద్వారా మిమ్మల్ని డిమాండ్ చేయడమైనది, చెల్లించడంలో విఫలమైతే, సర్ఫేయిసీ చట్టంలోని సెక్షన్ 13 (4) కింద బ్యాంకు తదుపరి చర్యలు తీసుకుంటుంది. సెక్యూర్డ్ ఆస్తులను రిడీమ్ చేసుకునేందుకు, లభిస్తున్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని ఉప-సెక్షన్ (8) నిబంధనలపై దృష్టిపెట్టవలసిందిగా రుణగ్రహీతలు/తనఖాదారులను కోరడమైనది.

స్థలం: హైదరాబాద్
తేదీ: మే 08, 2026

బంధన్ బ్యాంక్ లిమిటెడ్
అధీకృత అధికారి

## కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్

Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS • DEPOSITS Translating Dreams into Reality

బ్రాంచ్ ఆఫీస్: ప్లాట్ నెం. 28, 1వ అంతస్తు, భ్రమరాంబిక కాలనీ, రామచంద్రాపురం, హైదరాబాద్ - 502032, ఫోన్: 08455280777, +91-7625079184, వెబ్‌సైట్: www.canfinhomes.com, ఇ-మెయిల్: ramachandrapuram@canfinhomes.com

### డిమాండ్ నోటీసు

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (రూల్స్)లోని రూల్ 3(1)తో చదవబడుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (SARFAESI యాక్ట్)లోని సెక్షన్ 13(2) క్రింద**

SARFAESI చట్టము క్రింద **కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్** వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకముదారు రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ సదరు చట్టములోని సెక్షన్ 13(2) క్రింద నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా నోటీసులో తెలుపబడిన మొత్తాలను తిరిగి చెల్లించమని దిగువ జాబితాలో గల రుణగ్రహీతలు/హామీదారులు (ఇకమీదట "సదరు రుణగ్రహీతలు"గా రెఫర్ చేయబడుదురు)లను కోరుతూ డిమాండ్ నోటీసు జారీచేసినారు. వివరాలు దిగువ ఇవ్వబడినవి.
సదరు నోటీసులలో రుణగ్రహీతలచే అక్నాలెజ్డ్ చేయబడకుండా/పోస్టల్ అథారిటీలచే బట్వాడా కాకుండా తిరిగి వచ్చినవి. అందువలన కంపెనీ సమృద్ధిగా ఈ డిమాండ్ నోటీసు (రూల్ 3(1)లోని నిబంధనల ప్రకారం) ప్రచురణ ప్రభావితమైనది. దిగువ సంతకముదారు ఈ నోటీసులను సదరు చట్టము ప్రకారము సదరు రుణగ్రహీతల యొక్క మాకు తెలిసిన వారి ఆఖరి చిరునామాల యొక్క ఆవరణములవద్ద అతికించినారు.
**రుణము యొక్క బకాయి తిరిగి చెల్లింపు కొరకు సెక్యూరిటీగా దిగువ ఆస్తులను దిగువ తెలిపిన విధంగా సంబంధిత పార్టీలచే కంపెనీకి తనఖా పెట్టబడినవి.**

| క్ర. సం. | రుణగ్రహీతలు/హామీదారులు పేరు & చిరునామా | డిమాండ్ నోటీసు ప్రకారం క్లెయిమ్ చేసిన మొత్తం | సెక్యూర్డ్ ఆస్తుల వివరణ | ఎన్‌పిఎ తేది / డిమాండ్ నోటీసు తేది |
|---|---|---|---|---|
| 1 | **శ్రీ గులాం యహైయా బేగ్, తండ్రి జిలానీ బేగ్ గులాం,** ఇంటి నెం. 2-19-104/జి-4, ఫ్లాట్ నెం. 201, రెండవ అంతస్తు, ఆర్ బి రెసిడెన్సీ, కళ్యాణ్‌పురి, ఉప్పల్, హైదరాబాద్, తెలంగాణ - 500039, మొబైల్: 9849522144. **శ్రీమతి జరీనా బేగం భర్త గులాం యహైయా బేగ్,** ఇంటి నెం. 2-18-104/జి-4, ఫ్లాట్ నెం. 201, రెండవ అంతస్తు, ఆర్ బి రెసిడెన్సీ, కళ్యాణ్‌పురి, ఉప్పల్, హైదరాబాద్, తెలంగాణ - 500039, మొబైల్: 7702612613. **శ్రీ గులాం యహైయా బేగ్ తండ్రి జిలానీ బేగ్ గులాం,** ఇంటి నెం. 2-632/1, ఫ్లాట్ నెం. 203, రెండవ అంతస్తు, ఎన్ఎల్ హోమ్స్, దమ్మాయిగూడ, కీసర, మేడ్చల్ మల్కాజ్‌గిరి, హైదరాబాద్, తెలంగాణ, 500083, మొబైల్: 9849522144. **శ్రీమతి జరీనా బేగం భర్త గులాం యహైయా బేగ్,** ఇంటి నెం. 2-632/1, ఫ్లాట్ నెం. 203 రెండవ అంతస్తు, ఎన్ఎల్ హోమ్స్, దమ్మాయిగూడ, కీసర, మేడ్చల్ మల్కాజ్‌గిరి, హైదరాబాద్, తెలంగాణ, 500083 మొబైల్: 7702612613. | రావలసిన బకాయి మొత్తం **రూ. 44,53,002/-** | తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, కీసర మం॥, దమ్మాయిగూడ మున్సిపాలిటీ క్రింద, దమ్మాయిగూడ గ్రా॥ వద్ద సర్వే నెంలు. 474, 475, 476, 477, 486 మరియు 494 లలో మొత్తం విస్తీర్ణము 512 చ॥గ॥లు లేదా 428.03 చ॥మీ॥లు కలిగిన ప్లాట్ నెం. 32 (255 చ॥గ॥ల విస్తీర్ణము) మరియు ప్లాట్ నెం. 33 (257 చ॥గ॥ల విస్తీర్ణము) పై నిర్మించబడిన 32 చ॥గ॥లు లేదా 26.75 చ॥మీ॥ల (512 చ॥గ॥లు లేదా 428.03 చ॥మీ॥లలోనిది) విస్తీర్ణము గల దామాషా భూమి అవిభాజ్య వాటాతోపాటు 1095 చ॥అ॥ల ప్లింత్ ఏరియా (సూపర్ బిల్టప్ ఏరియా 1015 చ॥అ॥లు మరియు కార్ పార్కింగ్ ఏరియా 80 చ॥అ॥లు), కామన్ ఏరియాలు మరియు కార్ పార్కింగ్ కలుపుకొని "ఎన్ఎల్ హోమ్స్" అని పిలువబడే భవనములోని రెండవ అంతస్తులో గల నివాస ఫ్లాట్ నెం. 203 మున్సిపల్ నెం. 2-632/1 (పిటిఐఎన్ నెం. 1226205773) యావదాస్తి. **ఫ్లాట్ సరిహద్దులు:** ఉత్తరం: ఖాళీ ప్రదేశం, దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: ఖాళీ ప్రదేశం, పడమర: మెట్ల మార్గం & కారిడార్. **భూమి సరిహద్దులు:** ఉత్తరం: ప్లాట్ నెం. 31, దక్షిణం: ప్లాట్ నెం. 34, తూర్పు: పొరుగువారి భూమి, పడమర: 30 వెడల్పు రోడ్డు. | **01/05/2026** / **04/05/2026** |

***చెల్లింపు తేది వరకు పైన తెలిపిన తేదీ నుండి అంగీకరించిన విధంగా అంగీకరించిన రేట్ల వంతున తదుపరి వడ్డీతో చెల్లించవలసియున్నది.**
ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా అంగీకరించిన రేటు వంతున వడ్డీతో పైన తెలిపిన మొత్తమును చెల్లించవలసిందిగా మిమ్మల్ని కోరడమైనది. విఫలమైనచో పైన తెలిపిన సెక్యూరిటీని అమలు చేయుటకు SARFAESI చట్టము క్రింద చర్యలను ప్రారంభించుటకు దిగువ సంతకముదారు ముందుకు సాగెదరు. తదుపరిగా సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు వారికి లభించే సమయానికి సంబంధించి చట్టములోని సెక్షన్ 13(8) యొక్క నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను/హామీదారులను కోరడమైనది.

**తేది: 07-05-2026, ప్రదేశం: రామచంద్రాపురం**
**సం/- అధీకృత అధికారి, కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్**

## బహిరంగ మద్యం సేవించడం, గంజాయి వినియోగంపై ఉస్మానియా యూనివర్సిటీ పోలీసుల ప్రత్యేక డ్రైవ్

సికింద్రాబాద్, మే 7 (సాక్ష్యం): నగర పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు గురువారం సాయంత్రం పిఎస్ పరిధిలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, గంజాయి వినియోగాన్ని అరికట్టేందుకు ఓయూ సిటీ పోలీసులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఓయూ డివిజన్ ఏసిపి జగన్, ఓయూ ఇన్స్ పెక్టర్





మహేష్ గౌడ్ మాట్లాడుతూ చట్ట విరుద్ధంగా మద్యం సేవిస్తున్న ప్రాంతాలు, గంజాయి వినియోగదారులపై కఠిన చర్యలు తీసుకునే దిశగా ఈ తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు.ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా వైన్ షాపుల పర్మిట్ రూమ్‌ల వెలుపల, జీహెచ్ఎంసీ పార్కులు, శ్మశాన వాటికల పరిసరాలు, క్రైమ్ ప్రోన్ ఏరియాలు తదితర ప్రాంతాల్లో పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా బహిరంగంగా మద్యం సేవిస్తున్న వ్యక్తులకు హెచ్చరికలు జారీ చేయడంతో పాటు, గంజాయి వినియోగిస్తున్న వారిపై కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. నగరంలో శాంతిభద్రతలు పరిరక్షించడం, యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడడం లక్ష్యంగా ఇలాంటి ప్రత్యేక డ్రైవ్‌లు కొనసాగుతాయని పోలీసులు తెలిపారు. ప్రజలు కూడా చట్టాలను గౌరవిస్తూ పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## స్వామి వారిని దర్శించుకున్న తెలంగాణ హైకోర్టు జడ్జి

యాదగిరి కొండ, సాక్ష్యం న్యూస్:
యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకున్న తెలంగాణ హై



కోర్టు జడ్జి వాకిటి రామకృష్ణా రెడ్డి వీరికి దర్శనం, ఏర్పాట్లు గావించి అనంతరము వేద మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనం చేసి అక్షింతలు అందజేయగా ఆలయ ఈవో భవాని శంకర్ స్వామి వారి చిత్రపటం,లడ్డు ప్రసాదం అందజేశారు.

## స్వామివారి సేవలో ఉత్తరప్రదేశ్ మంత్రి

యాదగిరి కొండ, సాక్ష్యం న్యూస్:
శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకున్న ఉత్తరప్రదేశ్ రాష్ట్ర సివిల్ డిఫెన్స్,హోమ్ గార్డ్స్ డిపార్ట్మెంట్ శాఖ మంత్రి ధర్మవీర్ ప్రజాపతి వీరికి దర్శనం



ఏర్పాట్లు గావించి అనంతరము వేద మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనం చేసి అక్షింతలు అందజేయగా ఈఓ భవాని శంకర్ స్వామి వారి చిత్రపటం,లడ్డు ప్రసాదం అందజేశారు.

## ఖానాపూర్ ఎస్సైకి పురస్కారం

వరంగల్ 7 మే (సాక్ష్యం):
మూగ జీవాల అక్రమ పాల్పడుతున్న ముఠాకు చెందిన నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన ఖానాపూర్ ఎస్.ఐ జి.రామ్మోహన్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అభినందిస్తూ గురువారం సీపీ కార్యాలయంలో ఎస్.ఐ రాంమోహన్ కు నగదు రివార్డ్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో వెస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ పాల్గొన్నారు.




## కాంగ్రెస్, బీజేపీ నేతల అవినీతి, అక్రమాలపై బీఆర్ఎస్ శంఖారావం

వరంగల్, 7 మే(సాక్ష్యం):
గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పాలనలో జరుగుతున్న అవినీతి, అక్రమాలు మరియు కాంగ్రెస్, బీజేపీ ప్రజాప్రతినిధుల వైఫల్యాలను




నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు వరంగల్ తూర్పు నియోజకవర్గ బీఆర్ఎస్ శ్రేణులు కార్పొరేషన్ ప్రాంగణంలో భారీ నిరసన కార్యక్రమం చేపట్టాయి. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పాల్గొని, ప్రస్తుత పాలనపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. మే 6వ తేదీతో మేయర్, కార్పొరేటర్ల పదవీకాలం ముగిసిన సందర్భంగా, గడచిన కాంగ్రెస్ ప్రభుత్వ పాలన కాలంలో జరిగిన ప్రతి తప్పును ప్రశ్నిస్తామని నరేందర్ స్పష్టం చేశారు. తప్పు చేసిన ప్రజాప్రతినిధులను, అధికారులను వదిలిపెట్టే ప్రసక్తి లేదని, తమ వద్ద అన్ని ఆధారాలు ఉన్నాయని హెచ్చరించారు. కార్పొరేషన్‌లో కమీషన్ల దందా పరాకాష్టకు చేరిందని ఆయన ఆరోపించారు. కొందరు నేతలకు 6 లక్కీ నంబర్ అయితే 6 శాతం, మరికొందరికి 9 లక్కీ నంబర్ అయితే 9 శాతం కమీషన్లు వసూలు చేస్తున్నారు. చివరకు బదిలీల కోసం కూడా కమీషన్లు అడుగుతున్న దౌర్భాగ్య స్థితి నెలకొంది అని ఆయన ఎద్దేవా చేశారు. "రాష్ట్రంలోనే తొలి మేయర్‌గా తాను రాష్ట్రపతి అవార్డు తీసుకున్నాననీ గౌరవంగా పదవి నుంచి బయటకు వచ్చాననీ. గత పదేళ్లలో బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి ఏంటో, గత 30 నెలల్లో కాంగ్రెస్, బీజేపీలు చేసిన విధ్వంసం ఏంటో చర్చించడానికి తాను సిద్ధం. మీరు సిద్ధమా?" అని ఆయన సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్లు కుందారపు రాజేందర్, దండు దయాసాగర్, రామ బాబురావు,, గోరంట్ల మనోహర్, మొడం ప్రవీణ్, తూర్పు నియోజకవర్గం డివిజన్ మాజీ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సౌర విద్యుత్ పథకాలతో రైతులు ఆర్థికంగా లాభపడాలి

### జిల్లా కలెక్టర్ సత్య శారద

వరంగల్, 7 మే (సాక్ష్యం):
ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక (99 డేస్ యాక్షన్ ప్లాన్)లో భాగంగా నిర్వహిస్తున్న "రైతు వారం" కార్యక్రమంలో గురువారం ఫోర్ట్ వరంగల్ మండలంలోని ఈస్ట్ ఫోర్ట్‌లో రైతు అవగాహన సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ డా. సత్య శారద మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సూర్యఘర్ పథకాల ద్వారా రైతులు సౌర విద్యుత్ వినియోగాన్ని పెంపొందించుకుని ఆర్థికంగా లాభపడవచ్చని తెలిపారు. వ్యవసాయ పంపుసెట్లకు సౌర విద్యుత్ వినియోగం ద్వారా విద్యుత్ వ్యయం తగ్గడమే కాకుండా అదనపు విద్యుత్‌ను గ్రిడ్‌కు సరఫరా చేసి రైతులు అదనపు ఆదాయం పొందే అవకాశాలు ఉన్నాయని ఆమె వివరించారు. సౌర విద్యుత్ వినియోగం పర్యావరణ పరిరక్షణకు కూడా దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రైతులు వినియోగదారుల కోసం రూపొందించిన విద్యుత్ భద్రత అవగాహన పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. సమావేశంలో పిఎం కుసుమం పథకాల అమలు విధానం, సౌర వ్యవసాయ పంపుసెట్ల ప్రయోజనాలు, విద్యుత్ వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, విద్యుత్ భద్రత సేవలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి కె. అనురాధ, మండల వ్యవసాయ అధికారి జి. విజ్ఞాన్, డా. శ్రావణ్, డా. హరి, వరంగల్ సీనియర్ సైంటిస్టులు రైతులకు పలు కీలక అంశాలపై అవగాహన కల్పించారు. అధిక లాభాలనిచ్చే ఆయిల్ పామ్ సాగు, పంట మార్పిడి విధానాలు, నానో యూరియా వినియోగం, ఎరువుల సమతుల్య యాజమాన్యం, పారాక్వాట్ వంటి నిషేధిత మందుల దుష్ప్రభావాలు, వరి కోతల అనంతరం వ్యర్థాలను తగులబెట్టకుండా



భూమిలోనే కుళ్ళింపజేసే పద్ధతులు, సన్న రకపు వరి సాగు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పాటించాల్సిన నాణ్యత ప్రమాణాలపై రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి, రెడ్కో జిఎం రాజేందర్, ఎన్పీడీసీఎల్ ఎస్,ఈ ఆనందం, అనురాధ, మల్లికార్జున్, రామకృష్ణ, విద్యుత్ శాఖ అధికారులు, రైతులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిన సాంఘిక సంక్షేమం

### మందుబాబులకు, జూదరులకు వినోదాన్నిస్తున్న చదువులమ్మ ఒడి

వరంగల్ 7 మే (సాక్ష్యం):
వరంగల్ జిల్లా దేశాయిపేటలో 2003 లో నిర్మించిన సాంఘిక సంక్షేమ శాఖ బాయ్స్ హాస్టల్ నిరాదరణకు గురైంది. గత ఐదు సంవత్సరాల






నుంచి శిథిలావస్థకు చేరినట్లు దీనిని అధికారులు మూసివేశారు. ఈ హాస్టల్ 200 మంది విద్యార్థులకు ఆశ్రయం కల్పించేది స్థానికంగా ఉండే పాఠశాలల్లో విద్యార్థులు చదువుకొని హాస్టల్ వసతి పొందేందుకు అనుగుణంగా ఉండేది చుట్టుపక్కల నర్సంపేట వర్ధన్నపేట ములుగు ఏటూరునాగారం తాడ్వాయి మంగపేట పరకాల జనగామ స్టేషన్ ఘన్పూర్ కిలా వరంగల్ వంటి ప్రాంతాల నుంచి ఈ హాస్టల్లో పాఠశాల విద్యార్థులు బస చేసేవారు. గత ఐదు సంవత్సరాల క్రితం భారీగా వర్షాలు కురవడంతో పైకప్పు గుత్తేదారు సక్రమంగా నిర్మించకుండా నీటి క్యూరింగ్ చేయకుండా వదలడంతో పెచ్చులు ఊడుతున్నాయని ఇలా ఉంటే విద్యార్థులకు ప్రమాదకరంగా మారుతుందని కొంతకాలం మూసివేశారు. తదనంతరం కొంతకాలం పాటు డిగ్రీ చదివే విద్యార్థులకు అవకాశం కల్పిస్తూ మరల కొనసాగించారు. కానీ ఇటీవల కాలంలో ఐదు సంవత్సరాల నుండి పూర్తిగా మూసి చేశారు. ఈ భవనం ఇండ్ల మధ్యలో ఉండడంతో పక్కనే సీకేఎం కళాశాల మైదానం చెరువు విశాలంగా ఉండడం వలన ఆకతాయిలు పోకిరీలు వచ్చి హాస్టల్లో అసాంఘిక కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు. స్థానికులు అనేకసార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లిన ప్రయోజనం లేకుండా పోయింది. ఈ హాస్టల్లో అవసరమైతే ప్రభుత్వ కార్యాలయాలు లేదా ప్రజోపకార అవసరాలకు ఉపయోగిస్తే మేలు జరిగేది. గతంలో తహసిల్దార్ కార్యాలయం, లేదా పోలీస్ స్టేషన్ పెడతారని వార్తలు వచ్చాయి కానీ అటువంటివి జరగడం లేదు పైగా ఇదే హాస్టల్లో పోలీసులు రెక్కి నిర్వహించి గతంలో గంజాయి సరఫరా చేస్తున్న వారిని పట్టుకుని అరెస్టు చేశారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు ఇక్కడ ఉన్న సాంఘిక సంక్షేమ వసతిగృహంతో పాటు, కొంతకాలంగా ఉపాధ్యాయులు లేక మూత పడ్డ నెహ్రూ మెమోరియల్ స్మారక పాఠశాల కూడా వినియోగంలోకి తీసుకువచ్చి ప్రజా ఉపకార కార్యక్రమాలకు వినియోగిస్తే ప్రజల ఆస్తులను కాపాడి ప్రభుత్వ అవసరాలకు ఉపయోగించుకునేందుకు భావితరాలకు గొప్ప అందించిన వారం అవుతాం లేకపోతే వీటిని కబ్జా చేసి గతంలో కొన్ని ప్రభుత్వ ఆస్తులు లీజుకు తీసుకున్నట్టు వీటిని కూడా ప్రైవేట్ వ్యక్తులు రాజకీయ శక్తులు ఆక్రమించుకొని సొంతం చేసుకునే అవకాశాలు ఉన్నాయని స్థానికులు తమ గోడు వెళ్లబుచ్చుతున్నారు...

## కొనుగోలు కేంద్రంలో రైతుల గోస

### సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి

చౌటుప్పల్ మే 7 (సాక్ష్యం):
ధాన్యం కొనుగోలులో రాష్ట్రప్రభుత్వం విఫలమైందని చౌటుప్పల్ సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి అన్నారు.చౌటుప్పల్



పట్టణకేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించడానికి వచ్చారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి వారిని శాలువాతో సన్మానించి పూల బొకే అందజేశారు. ఈ సందర్భంగా వారు మాజీ మంత్రికి వివరిస్తూ..నెల రోజులుగా ధాన్యం రాశులతో రైతులు పడిగాపులు కాస్తున్నారని, పొద్దున ఆరబెట్టడం, రాత్రి కుప్ప చేయడం పనిగా మారిందని, ధాన్యం రవాణాకు లారీలు రావడం లేదని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావుకు రైతుల పక్షాన వివరించారు.కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని, గన్నీ సంచులు అందించకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు వారితో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోలు చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి చేయాలని వారికి సూచించారు.

## ప్రపంచ ఆర్య వైశ్య మహాసభ గ్లోబల్ సలహా దారులుగా కౌటికే విఠల్ నియామకం

చౌటుప్పల్ మే 7 (సాక్ష్యం): ప్రపంచ ఆర్య వైశ్య మహాసభ గ్లోబల్ సలహాదారులుగా కౌటికే విఠల్ ని సంస్థ గ్లోబల్ చైర్మన్ టీ.జీ. వెంకటేష్



నియమించారు. ఈ సందర్భంగా నియామక పత్రాన్ని అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కౌటికే విఠల్ బహుముఖ ప్రజ్ఞాశాలి అని కొనియాడారు. వారు ఎన్నో సంవత్సరాలుగా భారతదేశంలో చీఫ్ లైఫ్ ఇన్సూరెన్స్ సలహాదారులలో అగ్రస్థానంలో కొనసాగుతున్నారని తెలిపారు. తమ పాలసీదారుల జన్మదినోత్సవాల సందర్భంగా ప్రతి సంవత్సరం వెయ్యిమందికి ఉచిత అన్నదానం నిర్వహించడం, చలికాలంలో నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేయడం, ఎండాకాలంలో వేలాది మందికి ఉచితంగా నీటి బాటిళ్లు అందించడం వంటి అనేక సేవా కార్యక్రమాల ద్వారా సమాజంలో విశేష గుర్తింపు పొందారని పేర్కొన్నారు. ఇలాంటి సేవాభావం, నాయకత్వ లక్షణాలు, సమాజపట్ల అంకితభావాన్ని గుర్తించి ప్రపంచ ఆర్య వైశ్య మహాసభ గ్లోబల్ సలహాదారులుగా నియమించినట్లు తెలిపారు.. అనంతరం కౌటికే విఠల్ మాట్లాడుతూ నాకు ఈ పదవీ బాధ్యతలు ఇచ్చిన సందర్భంగా నేను ఆర్యవైశ్య సంఘం అభివృద్ధి కీ తొడ్పాటు అందిస్తానని తెలిపారు.ఈ సభకు మదుపల్లి రవి గుప్త , అధ్యక్షత వహించగా, కార్యక్రమంలో బి ఎన్ చారీ తదితరులు పాల్గొన్నారు.

## విశాలభారతిలో ఘనంగా వరల్డ్ అథ్లెటిక్ డే సంబరాలు

చౌటుప్పల్ మే 7 (సాక్ష్యం)
చౌటుప్పల్ పట్టణంలోని విశాల భారతి హై స్కూల్ నందు వరల్డ్





అథ్లెటిక్ డే సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో సమ్మర్ క్యాంప్ లో పాల్గొన్న విద్యార్థులకు వివిధ రకాల క్రీడలను ఆడిపించారు. క్రీడలలో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల కరస్పాండెంట్ చైతన్య క్రాంతి వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ... వివిధ ఆటలు మానవ శరీరానికి ఏ విధంగా ఉపయోగపడతాయో తెలియజేశారు. అలాగే రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి సందర్భంగా వారికి ఘనంగా నివాళులర్పించారు. వారి యొక్క గొప్పదనం గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఫౌండర్ కందుల మల్లారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముత్యం శ్రీనివాస్, పి ఇ టి ప్రవీణ్ కుమార్, అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో సమీక్ష సమావేశం లో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

యాదగిరిగుట్ట, సాక్ష్యం న్యూస్:
హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ కాన్ఫరెన్స్ హాల్‌లో గురువారం రోజు ఉమ్మడి నల్గొండ జిల్లాకు సంబంధించిన రెవెన్యూ, గృహనిర్మాణ అంశాలపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ★తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ, గత అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించిన యాదాద్రి భువనగిరి జిల్లాలోని యాదగిరిగుట్ట, ఆలేరు ప్రాంతాల్లో 22A కింద నిషేధిత జాబితాలో నమోదైన పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన సుమారు 20 వేల ఇళ్లు, ఇళ్ల స్థలాలను నిషేధిత జాబితా నుండి తొలగించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కోరినట్లు తెలిపారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందిస్తూ




సమస్యను తక్షణమే పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని CCLA అధికారులతో పాటు జిల్లా కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు. అలాగే యాదగిరిగుట్ట రిజిస్ట్రేషన్ కార్యాలయానికి నూతన భవనం మంజూరు చేయాలని కోరగా, దీనిపై కూడా మంత్రి గారు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. అదేవిధంగా తుర్కపల్లి మండలానికి అదనంగా మరో 50 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని కోరగా, వాటి మంజూరుకు చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.ఇంకా తుర్కపల్లి మండలం మల్కాపూర్ గ్రామంలో గతంలో నిర్మించిన ఇళ్లను ఫారెస్ట్ భూములుగా గుర్తించడం వల్ల కొత్త ఇళ్ల నిర్మాణాలకు అనుమతులు నిలిచిపోయిన విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే సంబంధిత భూములను ఫారెస్ట్ జాబితా నుండి తొలగించి ఇళ్ల నిర్మాణాలకు అనుమతులు ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. అదేవిధంగా పెరిగిన రేషన్ కార్డుల సంఖ్యకు అనుగుణంగా నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో కొత్త రేషన్ దుకాణాలను ఏర్పాటు చేయాలని కోరగా, దీనిపై కూడా మంత్రి సానుకూలంగా స్పందించినట్లు వెల్లడించారు. ధాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి జాప్యం జరగకుండా రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయాలని, అలాగే కొనుగోలు చేసిన ధాన్యం రవాణాలో కూడా ఆలస్యం లేకుండా అందుబాటులో ఉన్న వాహనాలను వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లాకు సంబంధించిన అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.

సాక్ష్యం



## రాజీనామాకు మమత ససేమిరా

మొదటిపేజీ తరువాయి..

రెండు విడతలుగా ఎన్నికలు జరిగాయి. మే 4వ తేదీన ఈ ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో అధికారాన్ని బీజేపీకి కట్టబెట్టారు. దీంతో సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే స్పష్టమైన మెజార్టీ ఇచ్చారు. దీంతో ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి బీజేపీ అగ్రనేతలు ముహూర్తం ఖరారు చేశారు. మే 9వ తేదీ ఉదయం10 గంటలకు ప్రతిష్టాత్మక బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమం జరుగుతుందని పశ్చిమ బెంగాల్ బీజేపీ చీఫ్ సమిక్ భట్టాచార్య ప్రకటించారు. రోవైపు ముఖ్యమంత్రి అభ్యర్థిపై పలువురి పేర్లు తెరపైకి వచ్చాయి. అయితే టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీపై ఘన విజయం సాధించిన సువేందు అధికారిని ముఖ్యమంత్రిగా నియమిస్తారనే ప్రచారం రాష్ట్రవ్యాప్తంగా జరుగుతోంది. ఇంకోవైపు ఈ ఎన్నికల్లో ఓటమి పాలవడంతో ఎన్నికల సంఘంపై మమతా బెనర్జీ తీవ్ర ఆరోపణలు చేశారు. అసలు విలన్ ఈసీ అంటూ మండిపడ్డారు. ముఖ్యమంత్రి పదవికి తాను రాజీనామా చేసే ప్రసక్తే లేదంటూ ఆమె భీష్మించుకున్నారు. బెంగాల్ అసెంబ్లీ కాలపరిమితి గురువారంతో ముగిసింది. అయినా సీఎం పదవికి మమతా బెనర్జీ రాజీనామా చేయకపోవడంతో గత ప్రభుత్వాన్ని రద్దు చేస్తున్నట్లు గవర్నర్ ఆర్.ఎన్.రవి ప్రకటించారు.

## విజయ్‌ను అడ్డుకుంటున్న కేంద్రం

**ఒక్క సీటున్న బిజెపి రాజకీయం తగదు**

**గవర్నర్ తీరుతో ప్రజాస్వామ్యం అపహాస్యం**

**కాంగ్రెస్ ఎంపీ మాణికం ఠాగూర్ ఆగ్రహం**

చెన్నైచెన్నై,మే7(సాక్ష్యం): తమిళనాడులో తదుపరి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే ప్రయత్నాల్లో ఉన్న 'తమిళగ వెట్రి కజగం' అధినేత విజయ్‌కు కాంగ్రెస్ ఎంపీ మాణికం ఠాగూర్ పూర్తి మద్దతు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు మార్పు కోసం ఎంతో ఆశగా ఓటు వేసినప్పటికీ, నటుడిగా రాజకీయాల్లోకి వచ్చిన విజయ్‌ను అడ్డుకోవడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. తమిళనాడులో వచ్చిన తీర్పు విజయ్ నాయకత్వానికి ప్రజల మద్దతును స్పష్టంగా ప్రతిబింబిస్తోందని ఠాగూర్ పేర్కొన్నారు. గవర్నర్ వెంటనే విజయ్‌ని ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి ఆహ్వానించాలని, సభలో తన మెజారిటీని నిరూపించుకోవడానికి అనుమతించాలని ఆయన డిమాండ్ చేశారు. 'తమిళనాడులో ప్రజలు మార్పు కోసం ఓటు వేశారని మనందరికీ తెలుసు.. ప్రజలు ఒక కొత్త నాయకుడి కోసం ఓటు వేశారు. ఆ పార్టీ నుంచి 108 మంది సభ్యులు ఎన్నికయ్యారు'. అని ఠాగూర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఐదుగురు ఎమ్మెల్యేల మద్దతుతో బలం 113కు చేరిందని, 234 మంది సభ్యులున్న అసెంబ్లీలో మెజారిటీ మార్కుకు కేవలం కొన్ని సీట్ల దూరంలోనే ఉందని ఆయన గుర్తుచేశారు. 'గవర్నర్ బీజేపీకి చెందిన వ్యక్తి.. ఆయన గతంలో బీజేపీలో పనిచేశారు. ఆయనకు బీజేపీ మనస్తత్వం ఉందని మనందరికీ తెలుసు. విజయ్‌ను ముఖ్యమంత్రిని చేయకూడదన్నదే 'ఢిల్లీ' ఆలోచన'. అని ఆయన ఆరోపించారు. గవర్నర్‌పై బీజేపీ నాయకత్వం నుంచి ఒత్తిడి ఉందని ఠాగూర్ అన్నారు. రాష్ట్ర అసెంబ్లీలో కేవలం ఒక్క ఎమ్మెల్యే మాత్రమే ఉన్నప్పటికీ, బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు ప్రక్రియను ఆలస్యం చేయడానికి ప్రయత్నిస్తోందని ఆయన విమర్శించారు. రాజ్యాంగ సంప్రదాయాలు, ప్రజాస్వామ్య నిబంధనలకు అనుగుణంగా, నిర్ణీత గడువులోగా విజయ్‌ను సభలో బలాన్ని నిరూపించుకునే అవకాశం కల్పించాలని కాంగ్రెస్ ఎంపీ సూచించారు. 'విజయ్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి త్వరగా ఆహ్వానించాలని, సభలో బలాన్ని నిరూపించుకోవడానికి అనుమతించాలని భావిస్తున్నా.. అదే న్యాయం.' అని ఠాగూర్ అన్నారు.

## రేవంత్‌తో బండిసంజయ్ మిలాఖత్

కరీంనగర్,మే7(సాక్ష్యం): కేంద్ర మంత్రి బండి సంజయ్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. బండి సంజయ్, సీఎం రేవంత్ రెడ్డి మధ్య మ్యాచ్ ఫిక్సింగ్ జరిగిందని ఆరోపించారు. రేవంత్ ఏది మాట్లాడితే.. బండి సంజయ్ అదే మాట్లాడుతున్నారని తెలిపారు. బండి సంజయ్ తిట్టాల్సింది కేటీఆర్‌నా .. రేవంత్ రెడ్డినా అని ప్రశ్నించారు. బంగారం షాపులో దొంగతనం జరిగితే ప్రభుత్వానికి బాధ్యత లేదా అని నిలదీశారు. రేవంత్‌ను సంజయ్ ఒక్క మాట కూడా ఎందుకు అనడం లేదని అన్నారు. భార్య పుస్తెలు అమ్మి పోటీ చేసిన బండి సంజయ్‌కు కోట్ల రూపాయలు ఎక్కడివని ఎమ్మెల్యే ప్రశ్నించారు. బండి సంజయ్‌కు రేవంత్ రెడ్డి డబ్బులు పంపిస్తున్నారని ఆరోపించారు. కేటీఆర్‌ను విమర్శించే స్థాయి కేంద్ర మంత్రికి లేదన్నారు. బండి సంజయ్‌కు దమ్ముంటే కేటీఆర్‌తో చర్చకు రావాలని సవాల్ విసిరారు.

# ఇంకా అనిశ్చితే..!!

మొదటిపేజీ తరువాయి..

గవర్నర్‌ను కోరింది. అయితే ప్రభుత్వ ఏర్పాటుకు సహకరించే అవకాశంపై మాత్రం స్పష్టత ఇవ్వలేదు. ఇద్దరేసి ఎమ్మెల్యేలున్న వీసీకే, సీపీఐ సానుకూలంగా స్పందించినా, ఇంకా అధికారికంగా చెప్పలేదు. టీవీకేకు తొలుత అవకాశం ఇవ్వాలనే అభిప్రాయాన్ని డీఎంకే కూడా వ్యక్తం చేసింది. ప్రొటోకాల్ ప్రకారం తమిళనాడు ముఖ్యమంత్రికి అందించే పోలీసు కాన్వాయ్‌ను విజయ్ నిరాకరించారు. ప్రమాణస్వీకారానికి ముందే ఆ ఏర్పాటు తనకు వద్దని విజయ్ చెప్పినట్లు టీవీకే వెల్లడించింది. తమిళనాడులో టీవీకే నేతృత్వంలో ప్రభుత్వ ఏర్పాటుపై సందిగ్ధం నెలకొనడంతో ఆయన కాన్వాయ్‌ను వెనక్కి తీసుకున్నారంటూ వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. గురువారం పార్టీ నుంచి వచ్చిన స్పందనను పోలీసు అధికారులు కూడా ధ్రువీకరించారు. తమిళనాడు ఎన్నికల ఫలితాల అనంతరం ప్రొటోకాల్ ప్రకారం అందించిన సీఎం కాన్వాయ్ వాహనాలను విజయ్ తిరిగి ఇచ్చేశారని, తాము ఉపసంహరించుకోలేదని పోలీసు అధికారి ఒకరు వెల్లడించారు. అలాగే ప్రమాణస్వీకార కార్యక్రమానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని చెప్పారు. మే 4న ఫలితాల తర్వాత నాలుగు కాన్వాయ్ వాహనాలను పోలీసు శాఖ అందించింది. అలాగే ఆయన ఇంటి వద్ద కూడా భద్రతను పెంచింది. కాగా.. గవర్నర్ వద్దకు వెళ్లేటప్పుడు విజయ్ ప్రభుత్వ వాహనాన్ని వినియోగించలేదని పార్టీ వర్గాలు వెల్లడించాయి. తమిళనాట రాజకీయ అనిశ్చితి నెలకొంది. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో విజయ్ నేతృత్వంలోని టీవీకే అతిపెద్ద పార్టీగా అవతరించినప్పటికీ.. స్పష్టమైన మెజార్టీ లేక తిప్పలు పడుతోంది. దీంతో ప్రభుత్వ ఏర్పాటుపై సందిగ్ధత కొనసాగుతూనే ఉంది. అయితే, గతంలోనూ పలు రాష్ట్రాల్లో హంగ్ వచ్చినప్పుడు. గవర్నర్ ఆదేశాలతో మైనార్టీ ప్రభుత్వాలు ఏర్పడిన సందర్భాలున్నాయి. రాజ్యాంగ నిబంధనల ప్రకారం ముఖ్యమంత్రిని నియమించే అధికారం గవర్నర్‌కు ఉంటుంది. ఒకవేళ హంగ్ ఏర్పడితే.. గవర్నర్ తన విచక్షణ మేరకు వ్యవహరించి సరైన అభ్యర్థిని ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానిస్తారు. అలా గత దశాబ్దంన్నర కాలంలో ఐదు రాష్ట్రాల్లో ఇలాంటి మైనార్టీ ప్రభుత్వాలు ఏర్పాటయ్యాయి. ఇటీవలి కాలంలో ప్రభుత్వ ఏర్పాటులో అత్యంత నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నదంటే మహారాష్ట్రలోనే..! 2019లో దాదాపు 34 రోజుల పాటు అక్కడ హైడ్రామా నడిచింది. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత ప్రభుత్వ ఏర్పాటుపై వచ్చిన విభేదాల కారణంగా దశాబ్దాల నాటి భాజపా-శివసేన కూటమి విచ్ఛిన్నమైంది. అనంతరం అప్పటి అవిభజిత నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ నేత అజిత్ పవార్.. తన చిన్నాన్న శరద్ పవార్‌తో విభేదించి భాజపాతో చేతులు కలిపారు. అజిత్ వర్గం మద్దతు తీసుకుని ప్రభుత్వ ఏర్పాటుకు భాజపా నేత దేవేంద్ర ఫడణవీస్ ముందుకొచ్చారు. గవర్నర్ ఇందుకు సమ్మతించడంతో ఆ ఏడాది నవంబరు 23న ఫడణవీస్ సీఎంగా.. అజిత్ డిప్యూటీగా ప్రమాణం చేశారు. కానీ, ఈ ప్రభుత్వం మూడు రోజులకే కుప్పకూలింది. వ్యక్తిగత కారణాలతో భాజపాకు గుడ్‌బై చెప్పిన అజిత్ పవార్.. తిరిగి శరద్ పవార్ వద్దకు చేరుకున్నారు.

అనంతరం అనూహ్యంగా కాంగ్రెస్, నాటి అవిభజిత శివసేన, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ కలిసి 'మహా వికాస్ అఘాడీ'గా ఏర్పడ్డాయి. ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలో ఈ సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడింది. 288 శాసనసభ స్థానాలున్న ఆ ఎన్నికల్లో భాజపాకు 105, శివసేనకు 56, ఎన్సీపీకి 54, కాంగ్రెస్‌కు 44 సీట్లు వచ్చాయి. 2018లో దక్షిణాది రాష్ట్రం కర్ణాటకలోనూ ఇదే తరహా పరిస్థితులు నెలకొన్నాయి. రాష్ట్రంలో మొత్తం 222 శాసనసభ స్థానాలుండగా.. ఆ ఎన్నికల్లో భాజపా 104 సీట్లతో అతిపెద్ద పార్టీగా అవతరించింది. కాంగ్రెస్‌కు 80, జేడీఎస్‌కు 37 సీట్లు దక్కాయి. అయితే, ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన 113 సీట్ల మెజార్టీ మార్క్ ఎవరికీ రాలేదు. దీంతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలంటూ నాటి గవర్నర్ వాజూభాయ్ వాలా.. భాజపా నేత యడియూరప్పను ఆహ్వానించారు. ఫలితంగా ఆయన ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. ఆ తర్వాత ఈ వ్యవహారం సుప్రీంకోర్టుకు చేరడంతో బలపరీక్ష అనివార్యమైంది. భాజపాకు సంఖ్యాబలం లేకపోవడంతో విశ్వాసపరీక్షకు వెళ్లకుండానే మూడు రోజులకే యడియూరప్ప ప్రభుత్వం కూలిపోయింది. అనంతరం కాంగ్రెస్, జేడీఎస్ కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేశాయి. గోవాలో 40 శాసనసభ స్థానాలుండగా.. 2017లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఏ పార్టీకి స్పష్టమైన మెజార్టీ దక్కలేదు. కాంగ్రెస్ 17, భాజపా 13 సీట్లు గెలుచుకున్నాయి. అతిపెద్ద పార్టీగా అవతరించిన కాంగ్రెస్‌ను ప్రభుత్వ ఏర్పాటుకు గవర్నర్ ఆహ్వానిస్తారని అంతా భావించారు. అయితే, అనూహ్యంగా నాటి గవర్నర్ మృదులా సిన్హా.. భాజపా నేత మనోహర్ పారికర్‌ను ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించారు. అనంతరం అసెంబ్లీలో బలపరీక్ష నిర్వహించగా.. చిన్న పార్టీల మద్దతుతో నాడు భాజపా సర్కారు గట్టెక్కింది. అదే ఏడాది (2017) మణిపుర్‌లో ఇదే తరహా పరిస్థితులు చోటుచేసుకున్నాయి. నాటి ఎన్నికల్లో కాంగ్రెస్ 28, భాజపా 22 సీట్లు గెలుచుకున్నాయి. ఆ సమయంలో చకచకా పావులు కదిపిన భాజపా.. చిన్న పార్టీలతో కలిసి కూటమిగా ఏర్పడింది. మెజార్టీ చూపించడంతో నాటి గవర్నర్ నజ్మా హెప్తుల్లా ప్రభుత్వ ఏర్పాటుకు అనుమతించారు. దీంతో బీరేన్ సింగ్ సీఎంగా ప్రమాణస్వీకారం చేశారు. మణిపుర్‌లో మొత్తం 60 శాసనసభ స్థానాలున్నాయి.

దేశ రాజధాని దిల్లీలో 70 శాసనసభ స్థానాలుండగా.. 2013లో జరిగిన ఎన్నికల్లో ఏ పార్టీకి స్పష్టమైన మెజార్టీ దక్కలేదు. 31 సీట్లతో భాజపా అతిపెద్ద పార్టీగా అవతరించింది. ఆమ్ ఆద్మీ పార్టీకి 28, కాంగ్రెస్‌కు 8 సీట్లు దక్కాయి. నాడు సంఖ్యాబలం లేకపోవడంతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు భాజపా ముందుకు రాలేదు. ఆ తర్వాత గవర్నర్.. ఆమ్ ఆద్మీ పార్టీని ఆహ్వానించారు. దీంతో అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలో మైనార్టీ ప్రభుత్వం ఏర్పాటైంది. నాడు ఆయనకు కాంగ్రెస్ వెలుపలి మద్దతు ప్రకటించింది. అయితే, ఈ ప్రభుత్వం ఎన్నో రోజులు నిలవలేదు. 49 రోజుల తర్వాత కేజ్రీవాల్ తన పదవికి రాజీనామా చేశారు. దీంతో దిల్లీలో రాష్ట్రపతి పాలన ఏర్పడింది. ఆ తర్వాత 2015లో మళ్లీ అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించగా.. ఆమ్ ఆద్మీ పార్టీ ఘన విజయం సాధించింది.

## గవర్నర్ తీరుపై కాంగ్రెస్ ఆగ్రహం

- నేడు లోక్‌భవన్ ముట్టడికి నిర్ణయం
- రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలకు పిలుపు
- అతిపెద్ద పార్టీగా టీవీకేను ఆహ్వానించాలి
- గవర్నర్ తాత్సారం చేయడం తగదు
- తమిళనాడు లెఫ్ట్ పార్టీల డిమాండ్

చెన్నైచెన్నై,మే7(సాక్ష్యం): తమిళనాడులో ప్రభుత్వం ఏర్పాటు అంశం ఇప్పుడు రాజ్యాంగ సంక్షోభానికి దారితీస్తోంది. అత్యధిక స్థానాలు సాధించిన టివికె అధినేత విజయ్‌ను ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించడంలో గవర్నర్ ఆలస్యం చేస్తుండటాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ పోరుబాట పట్టబోతోంది. గవర్నర్ వైఖరిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, నేడురాష్ట్రవ్యాప్త ఆందోళనలకు పిలుపునిచ్చింది. తమిళనాడు కాంగ్రెస్ కమిటీ గవర్నర్ నిర్ణయాన్ని నిరసిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. నేడు చెన్నైలోని గవర్నర్ అధికారిక నివాసం లోక్ భవన్‌ను ముట్టడించాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చింది. కేవలం చెన్నైలోనే కాకుండా, రాష్ట్రంలోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో భారీ ఎత్తున ధర్నాలు నిర్వహించాలని నిర్ణయించింది. ప్రజలు ఇచ్చిన తీర్పును గవర్నర్ కాలరాస్తున్నారని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కాంగ్రెస్ ఈ నిరసనలకు శ్రీకారం చుట్టింది. గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ తీరు కేవలం కాలయాపన చేయడమే నని కాంగ్రెస్ నేతలు మండిపడుతున్నారు. 108 సీట్లతో అతిపెద్ద పార్టీగా ఉన్న టివికెకి, కాంగ్రెస్ (5 సీట్లు) వామపక్షాల మద్దతు కలిపితే మెజారిటీకి చేరువలో ఉన్నామని, ఈ తరుణంలో ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించకపోవడం వెనుక రాజకీయ కుట్ర ఉందని ఆరోపిస్తున్నారు. 'ప్రజలు మార్పును కోరుకున్నారు, కానీ గవర్నర్ మాత్రం ఢిల్లీ ఆదేశాల కోసం ఎదురుచూస్తున్నారు' అని కాంగ్రెస్ నేతలు విమర్శించారు. కాంగ్రెస్ పిలుపుతో తమిళనాడులో భద్రతను కట్టుదిట్టం చేశారు. ఇప్పటికే టివికె కార్యకర్తలు ఆందోళనలో ఉండగా, ఇప్పుడు కాంగ్రెస్ కూడా తోడవడంతో రాష్ట్రంలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. సీపీఎం, సీపీఐ పార్టీలు కూడా ఈ ఆందోళనలకు మద్దతు ఇచ్చే అవకాశం కనిపిస్తోంది. అతిపెద్ద పార్టీగా ఉన్న టీవీకే అధినేత విజయ్‌ను వెంటనే ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారానికి ఆహ్వానించాలని కాంగ్రెస్, వామపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. గవర్నర్ వ్యవస్థను ఉపయోగించుకుని బీజేపీ రాష్ట్రంలో అస్థిరత సృష్టించాలని చూస్తోందని.. అందుకోసమే, నేటి ఉదయం నుంచే తమిళనాడులోని అన్ని ప్రధాన పట్టణాల్లో కాంగ్రెస్ శ్రేణులు రోడ్ల మీదకు రానున్నాయని కాంగ్రెస్ ప్రకటించింది.

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం రాష్ట్రంలో రాజకీయ సమీకరణాలు శరవేగంగా మారుతున్నాయి. నటుడు, రాజకీయ నాయకుడు విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం అతిపెద్ద పార్టీగా అవతరించినప్పటికీ, ప్రభుత్వం ఏర్పాటు చేసే విషయంలో గవర్నర్ కార్యాలయం తీసుకున్న నిర్ణయం ఇప్పుడు హాట్ టాపిక్ అయింది. ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన స్పష్టమైన మెజారిటీ మద్దతు ప్రస్తుతం టీవీకే వద్ద లేదని గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ స్పష్టం చేశారు. ఇందులో భాగంగా అసెంబ్లీలో ప్రభుత్వం ఏర్పాటు చేయాలంటే ఉండాల్సిన సంఖ్యాబలంపై గవర్నర్.. విజయ్‌కు మార్గనిర్దేశర చేశారు. కేవలం అతిపెద్ద పార్టీగా ఉండటమే కాకుండా, సభలో తగినంత మంది ఎమ్మెల్యేల మద్దతు ఉన్నట్లు ఆధారాలు చూపాలని సూచించారు. మరోవైపు, అతిపెద్ద పార్టీగా అవతరించిన టీవీకే అధినేత విజయ్‌కే ప్రభుత్వం ఏర్పాటు చేసే మొదటి అవకాశం ఇవ్వాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి పి. శణ్ముగం డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన విడుదల చేసిన ప్రకటనలో పలు కీలక అంశాలను లేవనెత్తారు. 234 స్థానాలున్న అసెంబ్లీలో ఏ పార్టీకి పూర్తి మెజారిటీ రాలేదని, అయితే 108 మంది ఎమ్మెల్యేలతో టీవీకే అతిపెద్ద పార్టీగా నిలిచిందని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో కేవలం విజయ్ మాత్రమే ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని ముందుకు వచ్చారని, మరే ఇతర కూటమి హక్కు కోరనప్పుడు గవర్నర్ ఎందుకు ఆలస్యం చేస్తున్నారని ప్రశ్నించారు.

గవర్నర్ వ్యవహరిస్తున్న తీరు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని, బీజేపీ రాజకీయ ప్రయోజనాల కోసం గవర్నర్ వ్యవస్థను వాడుకుంటోందని సీపీఎం తీవ్రంగా ఆరోపించింది. విజయ్‌కు కేవలం సీపీఎం మాత్రమే కాకుండా, ఇతర పార్టీల నుంచి కూడా మద్దతు లభిస్తోంది. సిపిఐ తదితర పార్టీలు కూడా ప్రజా తీర్పును గౌరవించి విజయ్‌కు అవకాశం ఇవ్వాలని కోరుతున్నాయి. కాంగ్రెస్ సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ, తమిళనాడు ప్రజల తీర్పును గౌరవించాలని హితవు పలికింది. 118 సీట్ల మెజారిటీ మార్కును అందుకోవడానికి టీవీకేకు ఇంకా మరో 10 మంది ఎమ్మెల్యేల మద్దతు అవసరం. ఒకవేళ కాంగ్రెస్ (5 సీట్లు), సీపీఎం, సీపీఐ, వీసీకే వంటి పార్టీలు అధికారికంగా మద్దతు లేఖలు అందజేస్తే విజయ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసేందుకు మార్గం సుగమం అవుతుంది. అప్పటి వరకు తమిళ రాజకీయాల్లో ఈ ఉత్కంఠ కొనసాగుతూనే ఉంటుంది.

## డ్రగ్స్ కట్టడి చేయడమే తొలి ప్రాధాన్యం

మొదటిపేజీ తరువాయి..

తొలిసారిగా ఈగల్ ఫోర్స్‌పై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డీజీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ.. పోలీస్ శాఖలోని 35 విభాగాలపై సమీక్ష నిర్వహించామని తెలిపారు. నార్కోటిక్స్‌పై అలర్ట్‌గా ఉన్నామని.. డ్రగ్స్ కట్టడి చేయడంలో మొదటి ప్రాధాన్యతతో ఉన్నామన్నారు. రాష్ట్రంతోపాటు దేశవ్యాప్తంగా జరిగిన ఆపరేషన్‌పై ఈ సమీక్షలో చర్చించామని వివరించారు. ఈగల్ ఫోర్స్ ద్వారా మంచి ఫలితాలు వచ్చాయని చెప్పారు. అంతర్జాతీయ స్థాయిలో ఆపరేషన్‌లు నిర్వహించడం ద్వారా నిందితులను అరెస్ట్ చేసి.. వారి వద్ద నుంచి భారీగా డ్రగ్స్ స్వాధీనం చేసుకుని సీజ్ చేశామన్నారు. డ్రగ్స్ విషయంలో సరఫరాతోపాటు డిమాండ్.. ఈ రెండింటిపై దృష్టి సారించామని పేర్కొన్నారు. ఈగల్‌లో సిబ్బంది కొరత ఉందన్నారు. సివిల్ ఫోర్స్ అవసరం కూడా ఉందని చెప్పారు. డ్రగ్స్ సప్లయర్స్ ఆస్తులను సీజ్ చేయడం వంటి చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా డీజీపీ సీవీ ఆనంద్ ప్రకటించారు. జిల్లాలో కమిషనర్లు, ఎస్పీలు కూడా డ్రగ్స్ కట్టడిలో కీలక పాత్ర పోషించాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. జిల్లా స్థాయిలో నిఘా లోపించిందని ఈ సమీక్షా ద్వారా బహిర్గతమైందని చెప్పారు. నార్కోటిక్ ఐదు పోలీస్ స్టేషన్‌లు మంచిగా పని చేసి, ఫలితాలు వచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఇక నుంచి యూనివర్సిటీలతోపాటు విద్యాసంస్థల్లో డ్రగ్స్ దొరికితే ఆ బాధ్యత యజమాన్యాలదేనని డీజీపీ సీవీ ఆనంద్ కుండబద్దలు కొట్టారు. రాష్ట్రవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ నిధులతో డి అడిక్షన్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. జిల్లాల్లో అధికారులు డ్రగ్స్ కేసుల దర్యాప్తు చేయడంలో అలసత్వం ప్రదర్శిస్తున్నారనే అభిప్రాయం వ్యక్తమైందన్నారు. జిల్లాల్లో డ్రగ్స్ కేసుల విచారణపై అధికారులకు ఈగల్ ఫోర్స్ ద్వారా శిక్షణ ఇస్తామని డీజీపీ సీవీ ఆనంద్ వెల్లడించారు.

## 2లక్షల రుణమాఫీ చూపించండి

హైదరాబాద్,మే 7 (సాక్ష్యం): రాహుల్ గాంధీ చెప్పినట్లు ప్రతి రైతుకు రూ. 2 లక్షల రుణమాఫీ జరిగి ఉంటే.. తాను రాజకీయ సన్యాసం తీసుకుంటా.. నువ్వు సిద్ధమా అంటూ టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌కు మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి సవాల్ విసిరారు. గురువారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సవాల్ విసిరారు. రూ.50వేల కోట్ల రుణమాఫీ చేస్తామని కేవలం రూ.12 వేల కోట్లు మాత్రమే ఇప్పటివరకు మాఫీ చేశారని వెల్లడించారు. రుణమాఫీపై ఇచ్చిన హామీ గురించి, రేవంత్‌రెడ్డి రుణమాఫీ ఎందు చేయడం లేదని రాహుల్‌గాంధీని ప్రశ్నిస్తున్నామని అందులో తప్పేమిలేదని అన్నారు. కేసీఆర్, కేటీఆర్‌తోనే పదేళ్ల పాటు రైతన్నలు సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. 2009 నుంచి కేటీఆర్ అప్రతిహతంగా ఎమ్మెల్యేగా ఎన్నుకోబడుతున్నారని, పది సంవత్సరాలు ప్రపంచంలోనే అత్యుత్తమ మంత్రిగా పేరొందిన వ్యక్తని ప్రశంసించారు. జాతీయ మీడియా కూడా కేటీఆర్‌ను జాతీయ స్థాయి నాయకుడిగా గుర్తించిందని వివరించారు. కేటీఆర్ ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారని, ఒక్కసారైనా ఎమ్మెల్యేగా మహేష్‌కుమార్ గెలవలేదని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి మెప్పుకోసం అడ్డగోలుగా, పీసీసీ స్థాయిని మరిచిపోయి , ధనం, అధికార అహంకారంతో మాట్లాడుతు న్నారని విమర్శించారు.

# పరస్పర దాడులు

మొదటిపేజీ తరువాయి..



పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. బీఆర్ఎస్ కార్యకర్తలను క్యాంప్ కార్యాలయానికి తరలించి, గేట్లు మూసేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్‌పై కౌశిక్ రెడ్డి చేసిన వివాదాస్పద వ్యాఖ్యల నేపథ్యంలో బీజేపీ శ్రేణులు ఆగ్రహానికి గురయ్యారు. గురువారం ఉదయం కరీంనగర్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంప్ కార్యాలయంతో పాటు పాడి కౌశిక్‌రెడ్డి కారు అద్దాలను ధ్వంసం చేశారు. దీంతో వెంటనే అప్రమత్తమైన పోలీసులు.. బీజేపీ శ్రేణులను చెదరగొట్టారు. భారీ బందోబస్తు నడుమ కౌశిక్ రెడ్డిని కరీంనగర్ నుంచి హుజురాబాద్‌కు తరలించారు. హుజురాబాద్ క్యాంప్ కార్యాలయంలో కార్యకర్తలతో ఎమ్మెల్యే మాట్లాడుతున్న సమయంలో బీజేపీ శ్రేణులు ఒక్కసారిగా లోపలికి దూసుకొచ్చే ప్రయత్నం చేశారు. కౌశిక్ రెడ్డి క్యాంప్ కార్యాలయంపై దాడికి యత్నించారు. దీంతో వారిని బీఆర్ఎస్ కార్యకర్తలు, కౌశిక్ రెడ్డి అనుచరులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. పోలీసులు ఉండగానే బీజేపీ శ్రేణులు చొచ్చుకురావడంతో కౌశిక్ రెడ్డి అనుచరులు వారిపై కర్రలతో దాడి చేశారు. దీంతో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. కరీంనగర్‌లో ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంపు కార్యాలయంపై, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కారుపై బీజేపీ శ్రేణులు దాడి చేయడంపై మాజీ మంత్రి కేటీఆర్ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. దాడులను తీవ్రంగా ఖండించారు. పట్టపగలు గూండాల్లా వచ్చి వాహనాలు, ఆఫీసుపై దాడి చేయడం దుర్మార్గమైన చర్య అంటూ వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ నేతలు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేకే ఈ పిరికిపంద చర్యలకు ఉసిగొల్పుతున్నారంటూ బండి సంజయ్‌పై మాజీ మంత్రి ఫైర్ అయ్యారు. 'ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డితో పాటు కరీంనగర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంప్ కార్యాలయంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ అనుచరుల హేయమైన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నా. దాడి జరిగిన వెంటనే ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డితో మాట్లాడాం. పట్టపగలు గుండాల మాదిరిగా క్యాంపు కార్యాలయంలోకి ప్రవేశించి వాహనాలను, ఆఫీసును ధ్వంసం చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య. కళ్లముందే ఇంత అరాచకం సృష్టిస్తున్నా పోలీసులు ప్రేక్షక పాత్ర వహిస్తూ చోద్యం చూడటం సిగ్గుచేటు. సీఎం రేవంత్‌కు బీ-టీంగా మారిన బండి సంజయ్.. బీఆర్ఎస్ నేతలు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేకే ఈ పిరికిపంద చర్యలకు ఉసిగొలుపుతున్నారు. ప్రతిసారి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఫల్యాన్ని కప్పిపుచ్చేందుకు కుప్పిగంతులు వేయడం తప్ప కరీంనగర్ ప్రజలకు బండి సంజయ్ చేసిందేమీ లేదు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా ఉండి తన అనుచరులతోనే శాంతి భద్రతలను దెబ్బతీసేలా వ్యవహరించడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే. జై తెలంగాణ' అంటూ కేటీఆర్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. బండి సంజయ్ అనుచరుల దాడిని మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రంగా ఖండించారు. కరీంనగర్ పట్టణంలో బీజేపీ గుండాలు ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంప్ ఆఫీస్‌పై కర్రలు, రాడ్లతో దాడి చేసి కిటికీల అద్దాలు పగులగొట్టారని తెలిసిందే. హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ప్రెస్ మీట్ ముగిసిన 10 నిమిషాలకే బీజేపీ నాయకులు, కార్యకర్తలు దాడికి పాల్పడి కౌశిక్ రెడ్డి వాహనం ధ్వంసం చేశారు. కౌశిక్ రెడ్డిపై సైతం దాడికి యత్నించారు. ఈ నేపథ్యంలో కేటీఆర్ ఎమ్మెల్యే పార్టీ కౌశిక్ రెడ్డితో ఫోన్లో మాట్లాడి నాయకులు, కార్యకర్తల యోగక్షేమాల అడిగి తెలుసుకున్నారు. ఏకంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలోనే, ఆయన అనుచరులు దాడి చేయడం అత్యంత దురదృష్టకరమని కేటీఆర్ అన్నారు.

సాక్ష్యం

రాష్ట్రీయం STATE

హైదరాబాద్
శుక్రవారం 08 మే 2026



# జిల్లా వ్యాప్తంగా ఘనంగా కీ"శే"పాలపర్తి డేవిడ్ రాజు జయంతి వేడుకలు

– పాలపర్తి డేవిడ్ రాజు యర్రగొండపాలెం నియోజకవర్గానికి చేసింది అభివృద్ధి కాదు.. అది ఒక యజ్ఞం..!

– పాలపర్తి డేవిడ్ రాజు గారి రాజకీయ జీవిత విశేషాలు – " ఎంపీటీసీ నుండి ఎమ్మెల్యే స్థాయికి – ప్రజల గుండెల్లో గుడి కట్టుకున్న పీపుల్స్ లీడర్ "

**మార్కాపురం జిల్లా బ్యూరో : సాక్ష్యం** బాల్యం విద్యాభ్యాసం : పునాది పడిన రోజులు 1958 మే 7న ప్రకాశంజిల్లా, నాగులుప్పలపాడు మండలం,మట్టిగుంట గ్రామంలో సామాన్య రైతు కుటుంబంలో జననం.విద్యఆంధ్ర యూనివర్సిటీ నుండి ఎం.ఏ,ఎల్.ఎల్.బి పూర్తి చేశారు.చదువుతో పాటు సమాజం పై అవగాహన,పేదల కష్టాలు దగ్గరగా చూసిన అనుభవం ఆయన్ను రాజకీయాల వైపు నడిపించింది.

**రాజకీయ ఆరంగేట్రం :** గడపగడపకూ డేవిడ్ రాజు 1982 లు తెలుగుదేశం పార్టీ ద్వారా రాజకీయాల్లోకి ఎంట్రీ.

**తొలి మెట్టు – ఎంపీటీసీ :** ప్రజలతో మమేకమై,ప్రతి ఇంటి సమస్య తన సమస్యగా భావించి పనిచేశారు.పేరుపేరునా పలకరించే ఆయన ఆప్యాయతే ఆయన బలం.

**జెడ్పీటీసీ జెడ్పీ ఛైర్మన్ :** తర్వాత జెడ్పీటీసీగా గెలిచి,ప్రకాశం జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా ఎన్నికయ్యారు.జెడ్పీ ఛైర్మన్‌గా ఆయన హయాం స్వర్ణయుగం..

**జెడ్పీ ఛైర్మన్‌గా చేసిన అభివృద్ధి :-**

**తాగునీటి పథకాలు :** మెట్ట ప్రాంతమైన పశ్చిమ ప్రకాశంలో ప్రతి గూడెంకు మంచినీటి సౌకర్యం.బోర్లు, ట్యాంకుల నిర్మాణం.

**రోడ్ల విప్లవం :** పల్లెలను మండల కేంద్రాలతో కలిపే బీటీ రోడ్లు." డేవిడ్ రాజు వేసిన రోడ్డు " అని ఇప్పటికీ పెద్దలు చెప్పుకుంటారు.

**విద్య, వైద్యం :** జిల్లా పరిషత్ పాఠశాలలకు భవనాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆధునీకరణ.

**పేదలకు ఇళ్లు :** ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో పక్షపాతం లేకుండా అర్హులందరికీ న్యాయం చేశారు.

శాసనసభలో అడుగు : సంతనూతలపాడు ఎమ్మెల్యేగా

**1999 -- 2004 :** సంతనూతలపాడు నుండి టీడీపీ తరపున పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థి గుర్రాల వెంకట శేషు పై ఘన విజయం.



**సంతనూతలపాడులో సేవ : సాగునీటి ప్రాజెక్టులు :** రామతీర్థం సాగర్ కాలువల మరమ్మతులు, చివరి ఆయకట్టు వరకు నీళ్లు.

**దళితవాడల అభివృద్ధి :** సీసీ రోడ్లు, కమ్యూనిటీ హాళ్లు,మంచినీటి పథకాలు.

**యువతకు ఉపాధి :** స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణలు,ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థానికులకు ప్రాధాన్యం.

2004 : రాష్ట్రంలో కాంగ్రెస్ వేవ్‌లో స్వల్ప తేడాతో ఓటమి.కానీ ప్రజల్లో ఆయన గౌరవం ఏమాత్రం తగ్గలేదు.యర్రగొండపాలెం ప్రజల గుండె చప్పుడు : 2014 -- 2019 2014 లో రాష్ట్ర విభజన తర్వాత జరిగిన ఎన్నికల్లో ఎర్రగొండపాలెం నుండి టీడీపీ తరపున పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిచారు. ఎందుకు గెలిచారు " మన డేవిడ్ రాజు వస్తే మన కష్టాలు తీరుతాయి " అనే నమ్మకం ప్రతి పల్లెలో ఉంది.

**2014--2019 యర్రగొండపాలెం స్వర్ణయుగం..!**

సాగర్ జలాలను ఇంటింటికీ : " కొళాయి కలెక్షన్ " విప్లవం నల్లమల అడవుల్లో,మెట్ట ప్రాంతంలో తాగునీటి కష్టాలు డేవిడ్ రాజు తెలుసు.నాగార్జున సాగర్ జలాలతో మెగా పథకం వెలుగొండ ప్రాజెక్టు పూర్తి కాకముందే,సాగర్ కాలువ నుండి లిఫ్ట్ ద్వారా నీళ్లు తెచ్చారు.యర్రగొండపాలెం,త్రిపురాంతకం, పుల్లలచెరువు,దోర్నాల మండలాల్లోని 150 ం గ్రామాలకు తాగునీరు అందించారు. ఇంటింటికీ కొళాయి " మంచినీళ్ల కోసం ఆడబిడ్డలు బిందెలు మోయకూడదు " అని ప్రతి ఇంటికీ కొళాయి కనెక్షన్ ఇప్పించారు. ౹ాజ,ఞా కాలనీలకు మొదటి ప్రాధాన్యత.

సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు వేసవిలో నీటి ఎద్దడి రాకుండా పెద్ద చెరువులను సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులుగా మార్చారు.

**చెరువులకు పునర్జన్మ : కోటగట్ల చెరువు, గండిచెరువు..**

కోటగట్ల చెరువు ఆధునీకరణకు యర్రగొండపాలెం పట్టణ ప్రజలకు ప్రధాన నీటి వనరు.పూడిక తీత,తూముల మరమ్మతు, కట్ట పటిష్టం కోసం 2.5 కోట్లకు పైగా నిధులు తెచ్చారు.దీంతో 500 ఎకరాలకు సాగునీరు, పట్టణానికి తాగునీరు. గండిచెరువు అభివృద్ధికి ఎర్రగొండపాలెం మండలంలోని ఈ పెద్ద చెరువుకు గేట్లు బిగించి,కాలువలు బాగు చేయించారు.చివరి ఆయకట్టు వరకు నీళ్లు వెళ్లేలా చేశారు. "డేవిడ్ రాజు వల్లే మా చెరువు నిండింది" అని రైతులు ఇప్పటికీ చెబుతారు. చిన్న నీటి వనరులు నియోజకవర్గంలోని 40కి పైగా కుంటలు,చిన్న చెరువుల్లో పూడికతీత, చెక్ డ్యామ్‌ల నిర్మాణాలు చేపట్టారు.

**రోడ్లు, భవనాలు నియోజకవర్గ రూపురేఖలు మార్చిన పనులు**

దీ రోడ్ల నిర్మాణంయర్రగొండపాలెం -- నంద్యాల రహదారి,దోర్నాల -- శ్రీశైలం ఘాట్ రోడ్డు మరమ్మతులు.మారుమూల తండాలు, గిరిజన గూడేలకు 100ం కి.మీ కొత్త బీటీ రోడ్లును ఏర్పాటుచేశాడు. ప్రభుత్వ భవనాలు యర్రగొండపాలెం ఏరియా ఆసుపత్రి 30 నుండి 50 పడకలకు అప్‌గ్రేడ్, నూతన భవనం.డిగ్రీ కళాశాల భవనం నియోజకవర్గంలో మొదటి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు శాశ్వత భవనం.గురుకుల పాఠశాలలు ఎస్సీ,ఎస్టీ,బీసీ గురుకులాలకు అదనపు తరగతి గదులు,డార్మిటరీలు. ఎమ్మార్వో,ఎంపీడీవో కార్యాలయాలు నూతన సముదాయాలు. సామాజిక న్యాయం : మాదిగల శ్మశానవాటికలకు ప్రహరీలు

**" చావులో కూడా గౌరవం దక్కాలి " అనేది ఆయన సిద్ధాంతం.**

ప్రహరీల నిర్మాణంనియోజకవర్గంలోని 60 కి పైగా ఎస్సీ,ఎస్టీ కాలనీల శ్మశానవాటికలకులి చుట్టూ ప్రహరీ గోడలు,గేట్లు,నీటి సౌకర్యం కల్పించారు.దీనికోసం ఎస్సీ కార్పొరేషన్ నుండి ప్రత్యేక నిధులు తెచ్చారు.

**దత్తత గ్రామం గోళ్ళవిడిపి – అభివృద్ధికి చిరునామా..**

డేవిడ్ రాజు యర్రగొండపాలెం మండలం గోళ్ళవిడిపి గ్రామాన్ని దత్తత తీసుకున్నారు. " ఒక గ్రామాన్నైనా ఆదర్శంగా తీర్చిదిద్దాలి " అనేది ఆయన సంకల్పం.

**గోళ్ళవిడిపిలో చేసిన పనులు :**

100% కొళాయి కనెక్షన్లు గ్రామంలో ప్రతి ఇంటికీ రక్షిత మంచినీరు. సీసీ రోడ్లు ఉ డ్రైనేజీలు గ్రామంలో ఒక్క మట్టి రోడ్డు లేకుండా అన్నీ సిమెంట్ రోడ్లు. మురుగునీరు పోవడానికి పక్కా డ్రైన్లు.డిజిటల్ క్లాస్‌రూమ్ ప్రభుత్వ పాఠశాలను స్మార్ట్ స్కూల్‌గా మార్చారు.కంప్యూటర్ ల్యాబ్,డిజిటల్ బోర్డులు. హెల్త్ క్యాంపులు ప్రతి నెలా ఉచిత వైద్య శిబిరాలు,కంటి ఆపరేషన్లు.

**వీధి దీపాలు గ్రామమంతా ఎల్ ఈ.డీ. వీధిలైట్లు.**

స్కిల్ డెవలప్‌మెంట్ యువతకు ఉచితంగా కంప్యూటర్,టైలరింగ్ శిక్షణ.50 మందికి పైగా ఉద్యోగాలు వచ్చాయి.ప్రకృతి వ్యవసాయం రైతులకు డ్రిప్ సెట్లు, సబ్సిడీ పై విత్తనాలు,ఎరువులు ఇప్పించారు.గోళ్ళవిడిపి ప్రజలు ఇప్పటికీ చెబుతారు ఆయన మాకు ఎమ్మెల్యే కాదు,మా ఇంటి పెద్ద కొడుకు..ఫీజు రీయింబర్స్‌మెంట్ పేద విద్యార్థులకు సకాలంలో ఫీజులు వచ్చేలా కలెక్టరేట్‌లోనే కూర్చునేవారు.పెన్షన్లు అర్హులైన ఒక్కరికీ పెన్షన్ ఆగకుండా చూసుకున్నారు."వితంతు పెన్షన్ ఆగిందని అవ్వ వస్తే,సొంత జేబులో నుండి డబ్బులిచ్చేవారు " అని సిబ్బంది చెబుతారు.శ్రీశైలం యాత్రికులు దోర్నాల ఘాట్ రోడ్డులో తాగునీరు,మరుగుదొడ్లు,రాత్రి బస సౌకర్యాలు ఏర్పాటు చేశారు.. ప్రస్తుత విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ చెప్పినట్టు జెడ్పీ ఛైర్మన్ స్థాయి నుండి ఎమ్మెల్యే స్థాయికి ఎదిగినా,ఆయన కాళు నేలమీదే ఉండేవి."ప్రజలే దేవుళ్లు,సేవే మార్గం"అని నమ్మిన నాయకుడు.

**డేవిడ్ రాజు చివరి రోజులు :**

పదవులు కాదు,ప్రజలే శాశ్వతం2019 తర్వాత క్రియాశీల రాజకీయాలకు దూరంగా ఉన్నా,ప్రజా సమస్యల పై పోరాటం ఆపలేదు. 2024 ఆగస్టు 25 హైదరాబాద్‌లో అనారోగ్యంతో కన్నుమూశారు.తెలుగు రాజకీయాల్లో ఒక శకం ముగిసింది...

**ఆయన గొప్పతనం ఏంటంటే..**

పార్టీలు మారినా,ప్రజల మనసులు మారలేదు,టీడీపీలో ఉన్నా,తర్వాత వైసీపీ నుండి గెలిచినా," ఆయన మనోడు " అనే భావన ప్రతి ఒక్కరిలో ఉంది.ఎంపీటీసీ నుండి ఎమ్మెల్యే దాకా పదవులు ఆయన్ని వెతుక్కుంటూ వచ్చాయి,ఆయన పదవుల కోసం వెంపర్లాడలేదు.నిజాయితీ,నిబద్ధత అవినీతి మరక అంటని నాయకుడిగా,పేదల పెన్నిధిగా పేరు తెచ్చుకున్నారు.అందరి వాడు కులం,మతం,పార్టీ చూడకుండా సాయం చేసే మనస్తత్వం.చర్చికి వెళ్లినా, గుడికి వెళ్లినా,మసీదుకు వెళ్లినా అందరూ " మా డేవిడ్ రాజు " అనేవారు.. డేవిడ్ రాజు భౌతికంగా లేకపోయినా,ఆయన వేసిన రోడ్డులో,కట్టించిన స్కూల్లో,తిప్పిన కుళాయిలో ఆయన ఇంకా బతికే ఉన్నారు. డేవిడ్ రాజు వేసిన ప్రతి రోడ్డు,తవ్వించిన ప్రతి బోరు,కట్టించిన ప్రతి ప్రహరీ ఇప్పటికీ ఆయన పేరు చెబుతూనే ఉంది.అదే నిజమైన " ప్రజా నాయకుడిగా కీ"శే" పాలపర్తి డేవిడ్ రాజు చరిత్రకీ..అమరహే డేవిడ్ రాజ్ ...జోహార్ డేవిడ్ రాజు..

## వ్యాపారస్తులు తమ వ్యాపార వస్తువులతో రోడ్డు ఆక్రమిస్తే కఠినచర్యలు



**ఆర్మూర్ సాక్ష్యం న్యూస్ ఏప్రిల్ 7:** వ్యాపారస్తులు తమ వ్యాపార వస్తువులతో రోడ్డును ఆక్రమించి ప్రయాణికులకు ఇబ్బంది కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్మూర్ ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ గౌడ్ సూచించారు. గురువారం ఆర్మూర్ పట్టణంలోని ప్రధాన రోడ్డుపై తమ వ్యాపారాలకు సంబంధించిన బోర్డులను రోడ్డుపైకి తీసుకువచ్చి ప్రయాణికులకు ఇబ్బంది కలిగిస్తున్నందున స్పెషల్ డ్రైవ్ చేపట్టి ఆయా బోర్డులను తొలగించి పోలీస్ స్టేషన్ కు తరలించారు. నిత్యం ప్రయాణికులతో ఇబ్బందిగా మారుతున్న రోడ్లపై తమ స్వలాభం కొరకు వ్యాపారస్తులు ఫుడ్ పాతును దాటి రోడ్డుపై వ్యాపార వస్తువులను, తమ వ్యాపారాల పేరుతో కూడిన బోర్డులను ఉంచడం ద్వారా తీవ్ర ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుందని ఆయన అన్నారు. ప్రయాణికులకు ఆటంకం కలిగించే ఈ వ్యాపారస్తులు కూడా తమ పరిధి దాటి రోడ్డుపై వస్తువులను ఉంచి రోడ్డును ఆక్రమిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఆయన ఘాటుగా హెచ్చరించారు. ఇక పండ్లు వ్యాపారం నిర్వహించేవారు ఏకంగా తమ తోపుడుబండ్లను రోడ్లపై నిలిపి ఉంచడం ద్వారా పాదచారులకు కానీ ద్విచక్ర వాహనాల దారులకు తీవ్ర ఆటంకం ఏర్పడుతుంది. తోపుడుబండ్లను రోడ్లపై దర్జాగా నిలిపి తమ వ్యాపారాలను నిర్వహించడమే కాకుండా పక్కకు తొల గామని చెప్పే వారి తో గొడవలకు దిగడం జరుగుతుంది. ఇకనైనా వ్యాపారులు తమకు కేటాయించిన స్థలంలో వ్యాపారాన్ని నిర్వహించుకొని ఇతరులకు ఆటంకం కలిగించరాదని ఆయన పేర్కొన్నారు.

## వైద్యరంగం బలోపేతం దిశగా ప్రభుత్వం చర్యలు

– జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్




**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (సాక్ష్యం)మే 7 :** ప్రభుత్వం వైద్య రంగాన్ని బలోపేతం చేసే దిశగా అనేక చర్యలు చేపడుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని చెన్నూర్ మండల కేంద్రంలో కొనసాగుతున్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన, వేగవంతమైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, ఈ నేపథ్యంలో చెన్నూర్ మండల కేంద్రంలో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేస్తుందని తెలిపారు. ఆసుపత్రుల నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని, పనులు మరింత వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ గుత్తేదారుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగుల విలీనంపై ఎండీకి వినతిపత్రం

– జూన్ 2న అపాయింటెడ్ డేట్ ప్రకటించాలని బహుజన వర్కర్స్ యూనియన్ డిమాండ్

**సికింద్రాబాద్, మే 7 (సాక్ష్యం):** టీజీఎస్ఆర్టీసీ బహుజన వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు, ప్రధాన కార్యదర్శి సుద్దాల సురేష్ ఆధ్వర్యంలో ఆర్టీసీ వీసీ అండ్ ఎండీని కలిసి పలు కీలక డిమాండ్లపై వినతిపత్రం సమర్పించారు. ఈ బృందంలో వర్కింగ్ ప్రెసిడెంట్ గౌడ రవి కిరణ్, ఉప ప్రధాన కార్యదర్శి డి. రామచంద్ర, రాష్ట్ర కార్యదర్శి ఎ. శ్రీనివాస్, సంతోష్ కుమార్ లకావత్, జె. సత్యనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయాలని, ఈ నెల 24వ తేదీన అధికారిక ప్రకటన చేయాలని వారు డిమాండ్ చేశారు. ఒకవేళ ఆ తేదీన సాధ్యం కాకపోతే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవమైన జూన్ 2న అపాయింటెడ్ డేట్ ప్రకటించాలని వినతిపత్రంలో కోరారు. విలీన ప్రక్రియకు సంబంధించి కొన్ని విధివిధానాలను రూపొందించి, వాటిపై సమగ్ర నివేదికను వీసీ అండ్ ఎండీకి అందజేసినట్లు నాయకులు తెలిపారు. అలాగే ఇటీవల మరణించిన శంకర్ గౌడ్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించేందుకు ప్రతి ఉద్యోగి మే నెల జీతం నుంచి రూ.300 చొప్పున కట్ చేసి అందించాలని లేఖ ద్వారా విజ్ఞప్తి చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా యూనియన్ సమర్పించిన నివేదికను పరిశీలించిన ఎండీ, ప్రభుత్వానికి తగిన సూచనలతో పంపిస్తామని, యాజమాన్య పరంగా ఉద్యోగుల విలీనానికి సహకారం అందిస్తామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జి. సురేఖ, తిరుపతయ్య, బి. శ్రీనివాస్ గౌడ్, టి. కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.



## హైదరాబాద్‌కు 'నేషనల్ సైన్స్ సెంటర్'

# నిర్మాణ పనులు పరిశీలించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

– మంత్రి కిషన్ రెడ్డిని ఘనంగా సన్మానించిన మల్లెల నర్సింగరావు







**సికింద్రాబాద్, మే 7 (సాక్ష్యం):** తార్నాకలో నిర్మాణంలో ఉన్న 'హైదరాబాద్ నేషనల్ సైన్స్ సెంటర్' పనులను కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, ఎంపీ ఈటల రాజేందర్ కలిసి పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన కిషన్ రెడ్డి, వేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ నగరానికి ఈ సైన్స్ సెంటర్ మరో ప్రతిష్ఠాత్మక కేంద్ర ప్రభుత్వ సంస్థగా నిలవబోతుందని తెలిపారు. రక్షణ, సైన్స్, ఐటీ, విద్యా రంగాల్లో ఇప్పటికే ప్రముఖ పరిశోధనా సంస్థలు ఉన్న హైదరాబాద్‌లో ఇప్పుడు నేషనల్ సైన్స్ సెంటర్ ఏర్పాటు కావడం గర్వకారణమన్నారు. యువత, విద్యార్థులు, పరిశోధకులకు సైన్స్, టెక్నాలజీ రంగాల్లో ఇది ఎంతో ఉపయోగకరంగా మారుతుందని పేర్కొన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ ప్రత్యేక చొరవతో ఈ సైన్స్ సెంటర్ హైదరాబాద్‌కు మంజూరైందని, వచ్చే ఏడాది చివరి నాటికి పూర్తి చేసి ప్రజలకు అంకితం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. అధికారుల సమాచారం ప్రకారం వచ్చే ఏడాది మే లేదా జూన్ నాటికి నిర్మాణ పనులు పూర్తయ్యే అవకాశం ఉందన్నారు.ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ఈ నెల 10న హైదరాబాద్‌కు రానున్నట్లు వెల్లడించిన కిషన్ రెడ్డి, రాష్ట్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. జహీరాబాద్‌లో ఇండస్ట్రియల్ పార్క్, వరంగల్‌లో ప్రధానమంత్రి మెగా టెక్స్‌టైల్ కాకతీయ పార్క్ పనులకు భూమిపూజలు, ప్రారంభోత్సవాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. అలాగే జాతీయ రహదారులు, రైల్వే నెట్‌వర్క్ అభివృద్ధి పనులను జాతికి అంకితం చేయనున్నట్లు తెలిపారు. వరంగల్ ఎయిర్‌పోర్ట్, వరంగల్ రైల్ మాన్యుఫాక్చరింగ్ యూనిట్, సికింద్రాబాద్, నాంపల్లి రైల్వే స్టేషన్ల ఆధునీకరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని వెల్లడించారు. ములుగులో ఏర్పాటు కానున్న ట్రైబల్ యూనివర్సిటీ, ఎయిమ్స్ తరహా ఆసుపత్రుల భూమిపూజలు లేదా ప్రారంభోత్సవాలను కూడా రాబోయే మూడు నుంచి నాలుగు నెలల్లో ప్రధానమంత్రి చేతుల మీదుగా నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. .....కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని ఘనంగా సన్మానించిన మల్లెల నర్సింగరావు ఐఐసీటీలో నిర్మాణంలో ఉన్న వివిధ అభివృద్ధి పనులను పరిశీలించేందుకు వచ్చిన కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డిని మేడ్చల్ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు మల్లెల నరసింగరావు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు కాటిపల్లి రవీందర్ రెడ్డి, మల్క ప్రకాష్, కురపాక అంజి, భాస్కర్ తదితరులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిబంధనల ప్రకారం రైతుల వద్ద నుండి

# నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేయాలి

– జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాములు





**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (సాక్ష్యం)మే 7 :** ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేస్తుందని, ఈ క్రమంలో కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. గురువారం జిల్లాలోని జైపూర్ మండల కేంద్రం, చెన్నూర్ మండలం సోమనపల్లి, ఆస్నాద్ లలో ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో రైతులు నిబంధనల ప్రకారం వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా రైతులకు అవగాహన కల్పించి, నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని తెలిపారు. అకాల వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టి త్వరగా మిల్లులకు తరలించాలని నిర్వాహకులకు సూచించారు. ఆయా కేంద్రాలలో రైతులతో మాట్లాడి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, రైతులు తాలు, తప్ప, మట్టి గడ్డలు, తేమ లేని ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని తెలిపారు. రైతుల కోసం కొనుగోలు కేంద్రాలలో త్రాగునీరు, నీడ, తూకం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, ఇతర సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జైపూర్ మండలం ఇందారం లోని జయలక్ష్మి రైస్ మిల్, భీమారం మండల కేంద్రంలోని సమత ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్లులను సందర్శించి కొనుగోలు కేంద్రాల నుండి కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు తరలించిన ధాన్యాన్ని త్వరగా దిగుమతి చేసుకోవాలని తెలిపారు. ఒక రోజులో కనీసం 10 లారీల ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలని, అవసరం మేరకు హమాలీల సంఖ్య పెంపొందించుకోవాలని సూచించారు.అనంతరం చెన్నూర్, భీమారం లలో గల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఇంటర్మీడియట్ గోదాములను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల తహసీల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోదీ సభకు లక్షలాదిగా తరలిరండి: మేకల సారంగపాణి



**సికింద్రాబాద్, మే 7 (సాక్ష్యం):** ఈ నెల 10వ తేదీన సాయంత్రం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించనున్న ప్రధాని నరేంద్ర మోదీ బహిరంగ సభకు లక్షలాదిమంది హాజరై విజయవంతం చేయాలని బీజేపీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి పిలుపునిచ్చారు. గురువారం బీఎన్‌ఆర్ గార్డెన్‌లో సికింద్రాబాద్ నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశం కందటి నాగేశ్వర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మేకల సారంగపాణి మాట్లాడుతూ, ప్రధాని మోదీ సభను విజయవంతం చేసేందుకు శుక్రవారం ఉదయం 8 గంటలకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ శివాజీ విగ్రహం సమీపంలోని ఆర్కేఎం ఫంక్షన్ హాల్‌లో ముఖ్య నాయకుల సమావేశానికి హాజరుకానున్నట్లు తెలిపారు. సికింద్రాబాద్ మహంకాళి జిల్లాకు సంబంధించి సుమారు 25 వేల మంది జనసమీకరణ లక్ష్యంగా పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నాయని పేర్కొన్నారు. సభకు భారీ సంఖ్యలో ప్రజలను తరలించేందుకు కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు బండ కార్తీక్ రెడ్డి, రాచమల్ల కృష్ణమూర్తి మాట్లాడుతూ, కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి వివిధ వర్గాల ప్రజలు, కుల సంఘాలు, మేధావులు, యువత, మహిళలను వ్యక్తిగతంగా కలిసి ఆహ్వాన పత్రికలు, కరపత్రాలు అందజేస్తున్నామని చెప్పారు. అందరూ పెద్ద సంఖ్యలో సభకు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవి ప్రసాద్ గౌడ్, కనకట్ల హరి, ఆకారం రమేష్, అనూష, వెంకటేష్ గౌడ్, కొల్లి నాగేశ్వరరావు, అనిత, శారద మల్లేష్, అజయ్ నాయుడు, మాజీ డివిజన్ అధ్యక్షుడు అమల రాజేశ్వరరావు, శ్రీధర్, దత్త సాయి, డివిజన్ అధ్యక్షులు ఇవి నరేష్, ఉపేందర్ యాదవ్, సాయి ప్రసాద్, ఆదర్శ్ కుమార్, గాజుల సౌందర్య, సేతు మహేష్, సుబ్బారావు, హనుమంతు ముదిరాజ్ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల ఖాళీలను త్వరలో భర్తీ చేస్తాం: మంత్రి సీతక్క





**ఉప్పల్, మే 7 (సాక్ష్యం):** అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల ఖాళీలను త్వరలోనే భర్తీ చేస్తామని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క వెల్లడించారు. ఖాళీల భర్తీకి సంబంధించిన ఫైల్‌పై తాను ఇప్పటికే సంతకం చేసినట్లు తెలిపారు. నాచారం పారిశ్రామిక వాడలోని తెలంగాణ ఫుడ్స్ సంస్థలో క్యాంటీన్, నూతన గోదాంల నిర్మాణాలకు గురువారం ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, దేశంలో మహిళలు, చిన్నారుల సంక్షేమం కోసం మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ప్రారంభించిన ఐసిడిఎస్ సేవలు పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని అన్నారు. ప్రజలకు పోషకాహారం అందించాలనే ప్రభుత్వ లక్ష్యాన్ని తెలంగాణ ఫుడ్స్ సమర్థవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. ప్రస్తుతం తెలంగాణ ఫుడ్స్ దేశంలోనే నెంబర్‌వన్ స్థాయిలో నిలుస్తోందని పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు బాలామృతం, స్నాక్స్ వంటి పోషకాహార పదార్థాలను నాణ్యతతో తయారు చేస్తున్నారని, దీనిని కాపాడుకోవాల్సిన బాధ్యత సిబ్బంది, కార్మికులపై ఉందన్నారు. కార్మికులు కష్టపడి పనిచేస్తూ తమ వంతు సహకారం అందిస్తున్నారని ప్రశంసించారు. అయితే కొన్నిసార్లు బాలామృతం పక్కదారి పడుతున్న ఘటనలు వెలుగులోకి వస్తున్నాయని, అలాంటి ఘటనలను అరికట్టేందుకు అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అంగన్వాడీ సేవల విషయంలో ఎలాంటి రాజీ ఉండదని, నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. హైదరాబాద్‌లోని కొన్ని అంగన్వాడీ కేంద్రాల్లో చిన్న కోడిగుడ్లు సరఫరా చేస్తున్నారనే విషయం తమ దృష్టికి వచ్చిందని, దీనిపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి విజ్ఞప్తి మేరకు నియోజకవర్గంలో కొత్త అంగన్వాడీ కేంద్రాలను మంజూరు చేయనున్నట్లు తెలిపారు. అలాగే ఖాళీ పోస్టుల భర్తీతో పాటు, కొత్త భవనాలు నిర్మించలేని ప్రాంతాల్లో మొబైల్ అంగన్వాడీ వాహనాల ద్వారా సేవలు అందించే చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనిత రామచంద్రన్, టీజీ ఫుడ్స్ ఎండీ చంద్రశేఖర్ రెడ్డి, చైర్మన్ ఎఫ్.ఏ. ఫయామ్, కనీస వేతన మండలి చైర్మన్ జన ప్రసాద్ తదితరులు, టీజీ ఫుడ్స్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతుల వద్ద నుండి చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం

– రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి(సాక్ష్యం)మే 7 :** రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేస్తుందని, ఈ క్రమంలో చివరి గింజ వరకు కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. గురువారం జిల్లాలోని చెన్నూర్ మండల కేంద్రంలో గల శాసనసభ్యుల క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మండల తహసిల్దార్ మల్లికార్జున్, మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, మున్సిపల్ చైర్ పర్సన్ పెద్దింటి పద్మ, వైస్ చైర్ పర్సన్ వినయ్ కుమార్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ రైతుల వద్ద నుండి చివరి గింజ వరకు కొనుగోలు చేసే విధంగా కార్యాచరణ రూపొందించడం జరిగిందని తెలిపారు. ధాన్యం కొనుగోలు, రవాణా అంశాలలో వేసవి ఉష్ణోగ్రతతో పాటు ఇతర రాష్ట్రాలలో కొనసాగుతున్న ఎన్నికల సందర్భంగా హమాలీల కొరత ఏర్పడిందని తెలిపారు. ఈ పరిస్థితులలో సైతం జిల్లాలో రోజుకు 150 లారీల ధాన్యం తరలించడం జరుగుతుందని తెలిపారు. అకాల వర్షాల కారణంగా దెబ్బతిన్న ధాన్యం త్వరగా ఆరబెట్టి రైస్ మిల్లులకు తరలించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆలోచన మేరకు జిల్లాలో గోదాములను అద్దెకు తీసుకుని కొనుగోలు చేసిన ధాన్యం తడవకుండా నిల్వ చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాష్ట్రంలోని రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తుందని, రైతు భరోసా, రైతు బీమా, రైతు రుణమాఫీల ద్వారా అనేక చర్యలు చేపడుతుందని తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లించడం జరుగుతుందని, సన్న రకం వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ అందించడం జరుగుతుందని తెలిపారు.. ఈ క్రమంలో ఇతర రాష్ట్రాల నుండి ధాన్యం రాకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతుల ఖాతాలలో సంబంధిత నగదు జమ చేసే విధంగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వేసవి దృష్ట్యా ఉదయం, సాయంత్రం వేళలలో ధాన్యం కొనుగోలు, రవాణా ప్రక్రియ కొనసాగించడం జరుగుతుందని, హమాలీల కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో 1 లక్ష 83 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు అంచనా చేయడం జరిగిందని, ఈ మేరకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అకాల వర్షాల కారణంగా ధాన్యం దెబ్బతినకుండా గోదాములలో నిల్వ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అంతకుముందు రాష్ట్ర మంత్రి, జిల్లా కలెక్టర్ తో కలిసి చెన్నూర్ మున్సిపల్ కౌన్సిలర్లతో పట్టణ అభివృద్ధి పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ చెన్నూర్ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా అంతర్గత రహదారులు, మురుగు కాలువల వ్యవస్థ ఏర్పాటు పనులను వేగవంతం చేసి పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో చెన్నూర్ మున్సిపల్ పరిధిలో చేపట్టిన రహదారి విస్తరణ, మురుగు కాలువల వ్యవస్థ నిర్మాణంలో భాగంగా నిర్వహిస్తున్న అభివృద్ధి పనుల కారణంగా ఎవరికి ఎలాంటి నష్టం కలుగకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రహదారి విస్తరణలో దుకాణాలు కోల్పోయిన వారికి మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ లో దుకాణాలు కేటాయించేందుకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, స్థలం కోల్పోయిన వారికి టి డి ఆర్ లో వెసులుబాటు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ విషయంలో అనవసర పుకార్లను నమ్మవద్దని, ప్రజా సంక్షేమం, అభివృద్ధి దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

– వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్





**హనుమకొండ 7 మే (సాక్ష్యం)** బాధితులు ఇచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వార్షిక తనిఖీల్లో భాగంగా వరంగల్ సీపీ గురువారం వెస్ట్ జోన్ పరిధిలోని చిల్పూర్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు. ఉదయం చిల్పూర్ పోలీస్ స్టేషన్ అధికారులు కమిషనర్ కు మొక్కలను అందజేసి స్వాగతం పలికారు. స్టేషన్ పరిసరాలను పరిశీలించిన అనంతరం స్టేషన్ రిసెప్షన్, ఐటీ సిబ్బంది, ఇతర పోలీస్ సిబ్బంది పనితీరును సీపీ అడిగి తెలుసుకోవడంతో పాటు స్టేషన్ నిర్వహణకు సంబంధించిన రికార్డులతో పాటు, రౌడీ షీటర్లు, అనుమానితుల రికార్డులు, ప్రస్తుతం పెండింగ్ కేసుల రికార్డ్ లను తనిఖీ చేశారు. పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి కానిస్టేబుల్ గ్రామాలను సందర్శించి శాంతి భద్రతలకు సంబంధించిన సమస్యలను అడిగి తెలుసుకోవడంతో పాటు, ప్రతి గ్రామస్తుడు తప్పని సరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించే విధంగా ట్రాఫిక్ రూల్స్ పై అవగహనా కల్పించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకై ముందస్తు చర్యలు తీసుకోవాలని, అక్రమ ఇసుక రవాణా, పాఠశాలల పరిసరాల్లో పోగాకు ఉత్పత్తుల విక్రయాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహారించాలని పోలీస్ కమిషనర్ అధికారులు, సిబ్బందికి తెలిపారు. ఈ తనిఖీల్లో వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్రనాయక్, ఏసీపీ భీం శర్మ, సిఐ శ్రీనివాస్ రెడ్డి, ఎస్.ఐ నవీన్ కుమార్ వున్నారు.

**చిల్పూర్ బుగులు వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న సీపీ**

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ గురువారం సిర్పూర్ లోని బుగులు వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి పోలీస్ కమిషనర్ కు తీర్ధ ప్రసాదాలు స్వామివారి శేష వస్త్రాలను అందజేశారు. అనంతరం ఆలయ విశిష్టతను, ప్రాముఖ్యత, ఆలయంలో జరిగే కార్యక్రమాల వివరాలను ఆలయ పూజారి పోలీస్ కమిషనర్ కు వివరించారు.

## హనుమకొండలో
# రాష్ట్రస్థాయి మెగా రైతు మేళా



**హనుమకొండ 7 మే (సాక్ష్యం)** ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా రాష్ట్రస్థాయి మెగా రైతు మేళా ఈ నెల 5వ తేదీ నుంచి 7వ తేదీ వరకు హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో నిర్వహించబడుతోంది. గురువారం జరిగిన కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథులుగా హాజరై వివిధ స్టాళ్లను సందర్శించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, కె.ఆర్. నాగరాజు, గండ్ర సత్యనారాయణ రావు, ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సురేంద్ర మోహన్, రాష్ట్ర హార్టికల్చర్ డైరెక్టర్ యాస్మిన్ బాషా, హనుమకొండ, వరంగల్ జిల్లా కలెక్టర్లు చాహత్ బాజ్‌పాయి, డాక్టర్ సత్య శారద, కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సదస్సులో పంటల వైవిధ్యీకరణ, ప్రత్యామ్నాయ పంటల సాగు, ఆధునిక వ్యవసాయ పద్ధతులు, రైతు సంక్షేమ పథకాలు వంటి అంశాలపై రైతులకు అవగాహన కలుగుతుందని మంత్రులు తెలిపారు.

# చంద్రశేఖర్ చికిత్సకు రూ.1 లక్ష ఎల్ఓసీ మంజూరు

– ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి కుటుంబ సభ్యుల కృతజ్ఞతలు



**ఉప్పల్, మే 7 (సాక్ష్యం):** రాఘవేంద్ర నగర్‌కు చెందిన చంద్రశేఖర్ అనారోగ్య సమస్యలతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా, వైద్య ఖర్చులకు సుమారు రూ.2 లక్షలు అవసరమని వైద్యులు సూచించారు. మధ్యతరగతి కుటుంబానికి చెందిన చంద్రశేఖర్‌కు అంత మొత్తం భరించే ఆర్థిక స్థోమత లేకపోవడంతో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కలిసి సహాయం కోరారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, వెంటనే రూ.1 లక్ష విలువైన ఎల్‌ఓసీ (లెటర్ ఆఫ్ క్రెడిట్) మంజూరు చేయించారు. ఈ ఎల్‌ఓసీ పత్రాన్ని బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ బాధితుడు చంద్రశేఖర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కట్ట బుచ్చన్న గౌడ్, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలుగు అకాడమీ చైర్మన్‌గా నియమితులైన
# ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణకు సన్మానం



**హనుమకొండ 7 మే (సాక్ష్యం)** బిసి ఇంటలెక్చువల్ ఫోరం ఆధ్వర్యంలో తెలుగు అకాడమీ చైర్మన్ గా నియమితులైన ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణను వారి స్వగృహంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో బిసి ఇంటలెక్చువల్ ఫోరం రాష్ట్ర సహాయ కార్యదర్శి డాక్టర్ కూరపాటి రమేష్, రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు మండల పరశురాములు, జిల్లా కోర్ కమిటీ సభ్యులు రాజగోవిందు, తుమ్మ తిరుపతి, దారం జనార్ధన్, డాక్టర్ కూరపాటి రాధిక, వేల్పుల రాజు, సంబరతి మల్లేశం, డాక్టర్ రాజ్ మహమ్మద్, డాక్టర్ తిరుపతి, నాగేశ్వర్రావు, శైలెంద్ర మొదలగు వారు హాజరై అభినందనలు తెలియజేసి పుష్ప గుచ్చాలను ఇచ్చి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా చీఫ్ కో ఆర్డినేటర్ డాక్టర్ కె వీరస్వామి మాట్లాడుతూ వెంకటనారాయణ సార్ చేసిన సేవలకు గుర్తింపుగా రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రధానమైన బాధ్యతను అప్పజెప్పింది దానిని సమర్థవంతంగా నిర్వహించగల శక్తి సార్ కు ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు, జూనియర్ లెక్చరర్స్, ప్రభుత్వ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అండగా కాంగ్రెస్
# ప్రజా ప్రభుత్వం పని చేస్తుంది: ఎమ్మెల్యే జీఎస్సార్



**(సాక్ష్యం) న్యూస్ భూపాలపల్లి, మే 7 :** రైతులకు అండగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం హన్మకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆవరణలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన రాష్ట్ర స్థాయి మెగా రైతు మేళా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తో కలిసి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులతో పాటు స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి, భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు , వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య , వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ,వర్ధన్నపేట శాసనసభ్యులు కే ఆర్ నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎస్సార్ మాట్లాడుతూ రైతును రాజును చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. అందుకోసమే రైతులకు రుణమాఫీ చేశామని, రైతులు పండించిన పంటలకు మద్దతు ధరతో పాటు సన్న ధాన్యానికి బోనస్ కూడా అందిస్తున్నామని, ఉచిత విద్యుత్ అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ విషయాలు తెలిసినా తెలియనట్టుగా ప్రతిపక్ష పార్టీల నాయకులు మాట్లాడటం హాస్యాస్పదమని అన్నారు. గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో రైతులను పట్టించుకోలేదని విమర్శించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేకనే బి.ఆర్.ఎస్ నాయకులు విమర్శలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా జిల్లాల కలెక్టర్లు, కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ పార్టీ తదితరులు పాల్గొన్నారు.

## భూపాలపల్లి అర్బన్ యందు
# ఎస్సీ కార్పొరేషన్ లోన్ దరఖాస్తులు మొత్తం 114



**(సాక్ష్యం) న్యూస్ భూపాలపల్లి మే 7 :** భూపాలపల్లి అర్బన్ యందు ఎస్సీ కార్పొరేషన్ లోన్ దరఖాస్తులు మొత్తం 114 వచ్చాయి. భూపాలపల్లి పురపాలక సంఘ కార్యాలయం నందు భూపాలపల్లి పరిధిలో గల ఎస్సీ కార్పొరేషన్ లోన్ గూర్చి గురువారం నాడు దరఖాస్తుదారులకు సంబంధిత బ్యాంకు అధికారులచే డాక్యుమెంట్ వెరిఫికేషన్ చేయడం జరిగినది ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ కే. ఉదయ్ కుమార్ జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడి ఇందిరా మెప్మా విభాగపు అధికారి రాజేశ్వరి బ్యాంకు అధికారులు పాల్గొనారు. భూపాలపల్లి అర్బన్ యందు మొత్తం 114 దరఖాస్తులు రావడం జరిగినది. ఈ విషయాన్ని పత్రిక ప్రకటన ద్వారా పురపాలక సంఘం కమిషనర్ తెలియజేశారు.

## సరస్వతి అంత్య పుష్కరాల
# ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలి

దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యర్



**(సాక్ష్యం) న్యూస్ భూపాలపల్లి, మే 7 :** సరస్వతి అంత్య పుష్కరాల ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేసి, భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవాలని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యర్ అధికారులను ఆదేశించారు. గురువారం కాళేశ్వరం వద్ద జరుగుతున్న అంత్య పుష్కరాల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సరస్వతి ఘాట్‌ను సందర్శించి, ఘాట్‌లో వేస్తున్న పార్కింగ్ టైల్స్ పనులు, సరస్వతి విగ్రహం వద్ద ఏర్పాటు చేసే ప్రహరీగోడాలు, చలువ పందిళ్ల ఏర్పాట్లపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఘాట్ పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్న పార్కింగ్ స్థలాలు, శాశ్వత ప్రాతిపదికన నిర్మిస్తున్న బీటీ రోడ్డు పనులు, మద్దులపల్లి, పూసుకుపల్లి, బలిజాపూర్ మరియు గోదావరి వంతెన వద్ద ఏర్పాటు చేస్తున్న పార్కింగ్ ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం మ్యూజియం పనులను పరిశీలించి, ఈ నెల 18వ తేదీ నాటికి విగ్రహాల ప్రతిష్ఠాపన వాస్తు ప్రకారం పూర్తి చేయాలని సూచించారు. తదుపరి ఈఓ కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడుతూ, ఈనెల 21 నుండి జూన్ 1 వరకు నిర్వహించే సరస్వతి అంత్య పుష్కరాలకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తారని, గత పుష్కరాల అనుభవాలను దృష్టిలో ఉంచుకొని అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గతంలో జరిగిన పొరపాట్లు పునరావృతం కాకుండా ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు.

## వేసవిలో పశువుల సంరక్షణపై జాగ్రత్తలు పాటించాలి

– జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి కుమారస్వామి



**భూపాలపల్లి, మే 7: (సాక్ష్యం)** వేసవి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో పశువుల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా. ఆసోడా కుమారస్వామి సూచించారు. ఉదయం, సాయంత్రం వేళల్లోనే పశువులను మేతకు పంపాలని, తగిన నీరు, నీడ కల్పించాలని తెలిపారు. అధిక ఉష్ణోగ్రతలతో పశువుల్లో వ్యాధులు వ్యాపించే అవకాశముండటంతో టీకాలు, వైద్య పరీక్షలు నిర్లక్ష్యం చేయరాదన్నారు. శుక్రవారం నిర్వహించే ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సమగ్ర పశుసంవర్ధక సేవలపై రైతులకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు, గర్భ నిర్ధారణ పరీక్షలు, టీకాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అలాగే మేలు జాతి దూడల ప్రదర్శన, పశుగ్రాస ఉత్పత్తిపై శిక్షణ కార్యక్రమాలు కూడా చేపడుతున్నట్లు వెల్లడించారు.

## డిండి ప్రభుత్వ పారిశ్రామిక సంస్థలో సీట్ల భర్తీకై దరఖాస్తులకు ఆహ్వానం

**డిండి. సాక్ష్యం న్యూస్:** డిండి మండల కేంద్రంలోని ప్రభుత్వ పారిశ్రామిక సంస్థ ఐటిఐ లో మొదటి విడత సీట్ల భర్తీకై ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆ సంస్థ ప్రిన్సిపాల్ గురువారం ఓ ప్రకటనలో కోరారు. ఇట్టి దరఖాస్తులను మే 14 నుండి వచ్చేనెల జూన్ 8వ తేదీలోగా, పదో తరగతి పాసైన మేమో 4వ తరగతి నుండి పదో తరగతి వరకు చదివిన బోనాపైడ్ సర్టిఫికెట్లు, కుల ధ్రువీకరణ పత్రం, ఈమెయిల్ ఐడి, సెల్ నెంబర్, పాస్పోర్ట్ ఫోటోలతో ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు . దరఖాస్తులకు ముందు ఎస్ఎస్సి మేములో ఆధార్ కార్డులో పేరు, పుట్టిన తేదీలు ఒకే విధంగా ఉండాలని, ఆన్లైన్ దరఖాస్తు కోసం 100 రూపాయల ఆన్లైన్ ద్వారా చెల్లించాలని ప్రిన్సిపాల్ కోరారు.

## ఆలయంలో నిత్యారాధనలు






**యాదగిరి కొండ సాక్ష్యం న్యూస్.** యాదగిరి పుణ్యక్షేత్రంలో గురువారం పంచనారసింహులను ఆరాధిస్తూ చేపట్టిన నిత్య పూజలు ఆలయ ఆచారంగా కొనసాగాయి. వేకువ జామున సుప్రభాతం చేపట్టిన పూజారులు గర్భాలయ ద్వారాలను తెరచి మూలవరులను హారతినిచ్చి కొలిచారు. పాలతో నిజాభిషేకం నిర్వహించాక, తులసి పత్రాలతో అర్చన చేపట్టారు. మహా ముఖమండపంలో అష్టోత్తరం, సువర్ణ పుష్పార్చన క్రతువులు కొనసాగించారు. ఉగ్ర నరహరిని శాంతింప జేసేందుకు శ్రీ సుదర్శన నా రసింహ హోమం నిర్వహించారు. లోక కళ్యాణార్థమై శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ఆలయ ఆచారంగా చేపట్టారు. గజవాహనంపై సేవా పర్వాన్ని నిర్వహించారు. సాయంత్రం అలంకార జోడు సేవలు మంగళ వాయిద్యాలు, మంత్ర పటణాలతో మాడవీధులలో ఊరేగించారు. రాత్రి గర్భాలయంలోని స్వయంభూలను కొలుస్తూ ప్రత్యేక ఆరాధన జరిపారు. దర్బారు సేవోత్సవంలో నిత్య ఆదాయం వెల్లడించారు. గురువారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం. 21,48,319/-

## ప్రభుత్వం నిబంధనల పేరుతో రైతులను ఇబ్బంది పెడుతుంది

– మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి



**చౌటుప్పల్ మే 7 (సాక్ష్యం)** కాంగ్రెస్ ప్రభుత్వం నిబంధనల పేరుతో రైతులను ఇబ్బంది పెడుతున్నదని మునుగోడు మాజీ శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి విమర్శించారు. గురువారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ డిప్యూటి ఫ్లోర్లీడర్ తన్నీరు హరీశ్ రావు తో కలిసి మునుగోడు మాజీ శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం పేరుకే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు కానీ ఒక్క గింజ కూడా ప్రభుత్వం కొనడం లేదని మండిపడ్డారు.వడ్లకు బోనస్ ఇస్తామని చెప్పారని.. అది కాస్త బోగస్ అయ్యిందని కూసుకుంట్ల విమర్శించారు. ఎరువులు కొనాలంటే యాప్ కావాలి.. వడ్లు కొనాలంటే ఆన్లైన్ కావాలి అంటూ రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం ఇబ్బందిహో పెడుతుందని మండిపడ్డారు.రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోలు చేయడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఫెయిల్ అయిందని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు వడ్లను ప్రభుత్వం కొనుగోలు చేయాలని రైతులు ధర్నాలు చేస్తున్నారని తెలిపారు.వడ్లు కొనుగోలు కోసం ఆందోళన చేస్తున్న రైతులు వడదెబ్బ కారణంగా వరి కుప్పలపై చనిపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.నెల రోజులుగా వడ్లు కొనుగోలు చేయడం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారని చెప్పారు.గతంలో వడ్లు కొన్నట్లే.. ప్రస్తుతం కూడా వాటిని కొనుగోలు చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

**కోదాడ మే 7, (సాక్ష్యం)** వాసవి క్లబ్ సీనియర్ సిటిజన్స్ కోదాడ ఆధ్వర్యంలో గురువారం క్లబ్ కార్యదర్శి తోట రమేష్ కుమారుడు తోట భరత్ జన్మదినోత్సవ సందర్భంగా హుజూర్నగర్ రోడ్డు లోని పశువుల సంత ఆవరణలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న కారణంగా పాదచారులకు, బాటసారులకు చల్లని మజ్జిగ 40 లీటర్లు పంపకం జరిగింది. ఈ కార్యక్రమానికి వాసవి క్లబ్ సీనియర్ సిటిజన్స్ కోదాడ అధ్యక్షులు స్వామి పుల్లయ్య, కార్యదర్శి తోట రమేష్ బాబు, కోశాధికారి శ్రీకాకుళం బ్రహ్మానందం, రీజియన్ చైర్మన్ వంగవీటి నాగరాజు, ఐపిసి చల్లా విజయ శేఖర్, ఐపిసి వంగవీటి లోకేష్, జిల్లా ఇంచార్జ్ బెలిదే భరత్, జిల్లా సహాయ కార్యదర్శి ఇమ్మడి సతీష్ బాబు, జిల్లా సహాయ కోశాధికారి బండారు శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు మట్టపల్లి శ్రీనివాస్ రావు, పబ్బా వెంకటేశ్వర్లు, ముక్కా ప్రభాకర్, ఓరుగంటి నరసింహారావు, తోట రజనీకుమారి, స్వామి అనురాధ, అఖిల్ సాయి, గరిడేపల్లి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రేవంత్ రెడ్డికి రైతులపై కనీస కనికరం లేదు

– మాజీ మంత్రి హరీశ్ రావు







**చౌటుప్పల్ మే 7 (సాక్ష్యం)** చౌటుప్పల్ రాష్ట్ర వ్యాప్తంగా వడ్ల కొనుగోలులో కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేస్తోంది. కొనుగోలు కేంద్రాల వద్దనే రైతుల గుండెలు ఆగిపోతున్నా సీఎం రేవంత్ రెడ్డికి కనీస కనికరం లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ డిప్యూటి ఫ్లోర్లీడర్ తన్నీరు హరీశ్ రావు ఆవేధన వ్యక్తం చేశారు. గురువారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించారు. వడ్ల కుప్పల వద్దకు వెళ్లి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా రైతులు నెలరోజులైనా వడ్లు కొనడం లేదని, తరుగు పేరుతో దోచుకుంటున్నారని ఆయన వద్ద ఆవేధన వ్యక్తం చేశారు.ఆనంతరం ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రభుత్వంలో వడ్ల కొనుగోళ్లలో ఏనాడు ఇంతటి దారుణ పరిస్థితులు లేవన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతులకు యూరియా, రైతుబంధు, సాగునీరు, కరెంటు, చివరికి పండిన పంట అమ్ముకునే దాకా అడుగడుగునా ఇబ్బందులే ఎదురువుతున్నాయని ఆయన ఆవేధన వ్యక్తం చేశారు. జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రెస్ మీట్ పెట్టి వడ్లు కొంటున్నాం ఎవరికి ఇబ్బంది లేదన్నారు. ఇలా ఏసీ రూంలో కూర్చుని మాట్లాడం కాదు. క్షేత్రస్థాయిలో పర్యటించి మాట్లాడాలని ఆయన పేర్కొన్నారు. ఇక్కడ రైతులు వడ్ల మార్కెట్ కు ధాన్యం తెచ్చి 24 రోజులైంది. ఏప్రిల్ 30వ తేదిన మాయిశ్చర్ వచ్చిన కూడా గత 8 రోజులుగా కాంటా పెట్టే దిక్కేలేదన్నారు. ఎండలకు రైతులు నెల రోజులుగా వడిగాపులు కాస్తున్నారని ఆయన పేర్కొన్నారు. అయినా ప్రభుత్వ పని తీరు మారడం లేదన్నారు. మాయిశ్చర్, సంచులివ్వడానికి, కాంటా వేయడానికి రోజులు పడటం సరైంది కాదన్నారు. మిల్లరు కూడా 4,5 బస్తాలు కటింగ్ పెడుతుంటే ఏమీ చేస్తున్నారని ప్రశ్నించారు. అంతేకాకుండా వాతావరణ శాఖ ఆకాల వర్షాలు, తుఫాను హెచ్చరికలు జారీ చేస్తోంది. వర్షం వస్తే చౌటుప్పల్ మార్కెట్ అంతా నీట మునిగి వడ్లు కొట్టుకుపోయే ప్రమాదం ఉందని రైతులు భయపడుతున్నారు. ప్రభుత్వం తక్షణమే మేల్కోని మార్కెట్లకు సరిపడా లారీలు, గన్నీ బ్యాగులు పంపాలన్నారు. మిల్లర్లకు కచ్చితమైన ఆదేశాలు జారీ చేసి యుద్ధ ప్రాతిపదికన వడ్లు కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వారితో పాటు సందర్శించిన వారిలో మునుగోడు మాజీ శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, పాల్వాయి స్రవంతి, పల్లె రవికుమార్ గౌడ్, చౌటుప్పల్ సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, కౌన్సిలర్లు కొయ్యడ శేఖర్ ఊదరి యాదయ్య, గడ్డం ఇందిర రాజారత్నం, మండల, మున్సిపాలిటీ భీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్, బొమ్మిరెడ్డి వెంకటరెడ్డి, నాయకులు పెద్దిటి బుచ్చిరెడ్డి, సుర్వి మల్లేశం, గోవర్ధన్ రెడ్డి, తాడూరి పరమేష్,ఉడుగు మల్లేష్ గౌడ్, బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, అతహర్ పాషా, అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు, రైతులు పాల్గొన్నారు.

## ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

– మాజీ ఆలేరు ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి





**యాదగిరిగుట్ట సాక్ష్యం న్యూస్..** ఆలేరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య రెండున్నరేళ్ల పాలనలో అభివృద్ధి పూర్తిగా నిలిచిపోయిందని, ప్రజా సమస్యలను పట్టించుకోకుండా కేవలం ఫొటోలకు ఆయన ఫోజులు ఇస్తూ కాలం గడుపుతున్నారని మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆరోపించారు.గురువారం రాజాపేట మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎన్నికల సమయంలో ప్రజలకు భారీ హామీలు ఇచ్చిన ఎమ్మెల్యే ఐలయ్య, వాటి అమలులో పూర్తిగా విఫలమయ్యారన్నారు. ప్రస్తుతం ప్రజలకు అందుబాటులో కూడా లేకుండా పోయారన్నారు. రాజాపేట మండలానికి సాగునీరు అందించాలనే లక్ష్యంతో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాళేశ్వరం 15వ ప్యాకేజీ కింద కాల్వల పనులను సగం వరకు పూర్తి చేశామని తెలిపారు. మిగిలిన పనులను ఆరు నెలల్లో పూర్తి చేస్తానని ఐలయ్య హామీ ఇచ్చినా, రెండున్నరేళ్లు గడిచినా ఒక్క అడుగు ముందుకు పడలేదని మండిపడ్డారు. సాగునీరు అందక పంటలు ఎండిపోతుండటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలపై ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభమై నెలరోజులు గడిచినా కేవలం 20 శాతం ధాన్యం మాత్రమే కొనుగోలు చేశారని ఆరోపించారు. ఎమ్మెల్యే అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించకపోవడం, ప్రణాళికాబద్ధంగా వ్యవహరించకపోవడం వల్ల రైతులు రోజుల తరబడి ధాన్యం అమ్ముకునేందుకు ఎదురుచూడాల్సి వస్తోందన్నారు. రైతుల పాలిట ఈ ప్రభుత్వం శాపంగా మారిందన్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 300 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, వారి కుటుంబాలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. రైతు భరోసా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తోందని, మూడు విడతల రైతు భరోసా నిధులను విడుదల చేయకుండా మూడుసార్లు ఎగ్గొట్టిందన్నారు. రైతులు రాత్రింబవళ్లు ఎరువుల కోసం క్యూ లైన్లలో నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అలాగే ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి ప్రభుత్వ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సట్టు తిరుమలేష్, పీఏసీఎస్ చైర్మన్ చింతలపూరి భాస్కర్ రెడ్డి, మదర్ డైరీ డైరెక్టర్ సంధిళ్ల భాస్కర్ గౌడ్, గుంటి మధుసూదన్ రెడ్డి, చింతల పూరి వెంకట్రాంరెడ్డి, ఎర్ర గోగుల జశ్వంత్, ఎడ్ల నరేష్ రెడ్డి, సర్పంచులు చింతల సంపత్, బొడ్డు భాస్కర్, గోపిరెడ్డి, నరేష్ రెడ్డి, మోత్కుపల్లి బాలకృష్ణ, దగ్గుల విష్ణు పాల్గొన్నారు.

## గొంగిడి మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**యాదగిరిగుట్ట సాక్ష్యం న్యూస్** యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామంలో టీఆర్ఎస్ నేత గొంగిడి మహేందర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామంలోని పిఎసిఎస్ కార్యాలయం ఆవరణలో ఆయన పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆయనను పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలకు తినిపించారు. ఆయనకు వంగపల్లి గ్రామంతో పాటు వివిధ గ్రామాలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయనకు నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు. తనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసేందుకు వివిధ గ్రామాల నుండి వచ్చిన నాయకులకు, కార్యకర్తలకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామాజీపేట సర్పంచ్ దేవేందర్, మైలార్ గూడెం సర్పంచ్ మా రెడ్డి కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సౌర విద్యుత్ వినియోగం పై అవగాహన



**ఏటూరునాగారం, మే 07, (సాక్ష్యం) ;** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక, 99 రోజుల కార్యాచరణ రైతు వారోత్సవాలలో భాగంగా ములుగు జిల్లా ఏటూరునాగారం రైతు వేదికలో ఏటూరునాగారం డివిజనల్ విద్యుత్ శాఖ, వ్యవసాయ శాఖ సంయుక్తంగా నిర్వహించినవ్యవసాయ క్షేత్రాలు సౌర విద్యుత్ కేంద్రాలు, పీఎం కుసుం అనే అంశం పై రైతులకు గురవారం అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎన్పీడిసీఎల్ డివిజనల్ అధికారి పురుషోత్తం మాట్లాడుతూ ఎన్పీడీసీఎల్ లో రైతుల శ్రేయస్సు కొరకు అందిస్తున్న గృహ జ్యోతి ,పాలం బాట,పీఎం కుసుమ్,సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకం గురించి దృశ్య రూపకంగా ప్రదర్శన చేసి రైతులకు అవగాహన కల్పించారు. రాష్ట్రంలోని వ్యవసాయనికి ఉచిత విద్యుత్ సరఫరా అందిస్తున్నామని , రైతులకు ఆర్థిక భారం తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తుందని రైతులకు వివరించారు.ఈ సందర్భంగా ఏటూరునాగారం డివిజనల్ సబ్ ఇంజనీర్ సుమంత్ కుమార్ మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం అందిస్తున్న సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకంలో మంచి సబ్సిడీలు ఉన్నాయని, గృహవసరాలకు పీఎం సూర్యఘర్ పథకం క్రింద సోలార్ రూఫ్ టాప్ ను ప్రోత్సహిస్తున్నామని చెప్పారు.పీఎం కుసుమ్-ఏ పథకం క్రింద రైతులు తమ వ్యవసాయ భూముల్లో సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయడం ద్వారా మిగిలిన విద్యుత్ ను డిస్కం కు విక్రయించడం ద్వారా రైతులు అదనపు ఆదాయం పొందవచ్చని చెప్పారు.అలాగే పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకంలో భాగంగా వినియోగదారులు మిగిలిన విద్యుత్ ను గ్రిడ్ కు బదలాయించిన విద్యుత్ కు 6 నెలలకు ఒకసారి ఆదాయం సమకూరుతుందని,ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.మరో సబ్ ఇంజనీర్ క్రాంతి కుమార్ మాట్లాడుతూ పీఎం సూర్య ఘర్ పథకం గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని, థర్మల్,జల విద్యుత్ కంటే సోలార్ విద్యుత్ ఉపయోగాలు వివరిస్తున్నామని తెలిపారు. ఒక కిలో వాట్ కు 30 వేలు,రెండు కిలో వాట్లకు 60 వేలు,మూడు కిలో వాట్లకు 78 వేలు సబ్సిడీ కేంద్ర ప్రభుత్వం అందిస్తుందని,మిగిలిన మొత్తానికి బ్యాంకు లోను సౌకర్యం కూడా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫర్టిలైజర్ యజమానులు మోడెం రమేష్, ఆకుల శ్రీను, బండి శ్రీను, అల్లి రఘు, కొలిపాక ప్రశాంత్, ఇందారపు నగేష్, ఎల్మిసిటీ సిబ్బంది కొండ సమ్మయ్య, అమర్, సతీష్ రైతులు పాల్గొన్నారు.

## సాయిమందిరంలో విశేష పూజలు, అన్నదానం





**కోదాడ మే 7, (సాక్ష్యం)** కోదాడ మండల పరిధిలోని నల్లబండగూడెం గ్రామ షిర్డీ సాయిబాబా మందిరంలో గురువారం సందర్భంగా విశేష పూజలు నిర్వహించారు. దాతలు బుర్రా.శ్రీనివాసరెడ్డి, రజిత పాశం అభిలాష్ రెడ్డి, శ్రీరంజని సహకారంతో భక్తులకు అన్నదానం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నల్లపాటి నరసింహారావు, అర్చకుడు సాయి శర్మ, ముంద్రా రామారావు, నల్లపాటి ఆదినారాయణ, హేమంత్ చౌదరి, భక్తులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్ళను వేగవంతం చేయాలని వినతి

**కోదాడ మే 7, (సాక్ష్యం)** ధాన్యం కొనుగోళ్ళను వేగవంతం చేయాలని



కోదాడ పిఎసిఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం కోదాడ మండల తహసిల్దార్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సంతోష్ కిరణ్ కు స్వాగతం పలికి పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ అందరి సహకారంతో సమస్యలు పరిష్కారాన్ని కృషి చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ నరేష్, డైరెక్టర్లు ఉన్నారు.



# ‘టాప్’ లేపిన సన్ రైజర్స్..

ఐపీఎల్ 2026 సీజన్లో మాజీ చాంపియన్ సన్ రైజర్స్ హైదరాబాద్ దుమ్ము రేపింది. బుధవారం టేబుల్ టాపర్ పంజాబ్ కింగ్స్ తో జరిగిన మ్యాచ్ లో 33 పరుగులతో ఘనవిజయం సాధించింది. దీంతో తొలిసారిగా టోర్నీలో టాప్ ప్లేస్ ను దక్కించుకుంది. అంతకుముందు స్థానిక హైదరాబాద్ ఉప్పల్ స్టేడియంలో జరిగిన లీగ్ మ్యాచ్ లో టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన సన్ రైజర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లకు 235 పరుగులు చేసింది. మిడిలార్డర్ బ్యాటర్ హెన్రిచ్ క్లాసెన్ స్టన్నింగ్ ఫిఫ్టీ (43 బంతుల్లో 69, 3 ఫోర్లు, 4 సిక్సర్లు) తో టాప్ స్కోరర్ గా నిలిచి, ఆరెంజ్ క్యాప్ ను సొంతం చేసుకున్నాడు. అనంతరం ఛేజింగ్ లో పంజాబ్ అనుకున్న స్థాయిలో రాణించలేకపోయింది. ఓవర్లన్నీ ఆడిన పంజాబ్ .. 7 వికెట్లకు 202 పరుగులు చేసి, ఓడిపోయింది. వన్ డౌన్ బ్యాటర్ కూపర్ కాన్లీ సూపర్బ్ సెంచరీ (59 బంతుల్లో 107 నాటౌట్, 7 ఫోర్లు, 8 సిక్సర్లు)తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. బౌలర్లలో పాట్ కమిన్స్, శివాంగ్ కుమార్ కు రెండేసి వికెట్లు దక్కాయి. ఈ విజయంతో ఏడు విజయాలతో టేబుల్ టాప్ ప్లేస్ ను సన్ రైజర్స్ దక్కించుకుంది. మరోవైపు పంజాబ్ కు ఇది వరుసగా మూడో ఓటమి కావడం విశేషం. గురువారం జరిగే మ్యాచ్ లో రాయల్ చాలేంజర్స్ బెంగళూరుతో లక్నో సూపర్ జెయింట్స్ తలపడనుంది. భారీ స్కోరుతో బరిలోకి దిగిన పంజాబ్ కు ఆరంభంలోనే ఎదురుదెబ్బ తగిలింది. సూపర్ ఫామ్ లో ఉన్న ప్రియాంశ్ ఆర్య (1) తొలి ఓవర్లోనే ఔట్ కావడం షాకింగ్ గా మారింది. తర్వాతి ఓవర్ లోనే మరో విధ్వంసక ఓపెనర్ ప్రభ్ సిమ్రాన్ సింగ్ (3) కూడా వెనుదిరగడంతో పంజాబ్ కోలుకోలేకపోయింది. ఈ సీజన్ లో వీరిద్దరూ మెరుపు ఆరంభాలను ఇస్తూ, రాణిస్తున్నారు. అయితే వరుస బంతుల్లో వీరిద్దరూ వెనుదిరగడంతో పంజాబ్ కష్టాల్లో పడింది. ఆ తర్వాత కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (5)ను ఇషాన్ మలింగా బోల్తా కొట్టించాడు. ఆ తర్వాత మార్కస్ స్టొయినిస్ (28) వేగంగా ఆడే ప్రయత్నం చేశాడు. అయితే శివాంగ్ బౌలింగ్ లో భారీ షాట్ కు ప్రయత్నించి, కీపర్ క్యాచ్ ఇచ్చి పెవిలియన్ కు చేరాడు. దీంతో పంజాబ్ పీకల్లోతు కష్టాల్లో పడింది. మరోవైపు నాలుగు వికెట్లు పడినా, కాన్నోలీ ఏమాత్రం వెనుకంజ వేయలేదు. చకచకా పరుగులు సాధిస్తూ, వేగంగా ఆడాడు. దీంతో పవర్ ప్లేలో 57 పరుగులు వచ్చాయి. సూర్యాంశ్ షెడ్గే (25) తనకు మంచి సహకారం అందించాడు. వీరిద్దరూ ఐదో వికెట్ కు 47 పరుగులు జోడించడంతో పంజాబ్ కాస్త కోలుకున్నట్లు అయింది. ఈ దశలో 34 బంతుల్లో అర్ధ సెంచరీ చేసిన కాన్నోలీ, అన్ స్టాపబుల్ గా అనిపించాడు. మరోవైపు షెడ్గే ఔటైన తర్వాత శశాంక్ సింగ్ (4), మార్కో యన్సెన్ (19) విఫలమైనా తను మాత్రం చివరికంటా నిలిచాడు. ఈక్రమంలో 57 బంతుల్లో సెంచరీని కంప్లీట్ చేసుకున్నాడు. అతని పోరాటంతో పంజాబ్ రన్ రేట్ పడిపోకుండా ఓటమి పాలైంది. ఇక చక్కగా బౌలింగ్ చేసిన సన్ కెప్టెన్ పాట్ కమిన్స్ కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది.

## ఆర్సీబీతో మ్యాచ్‌కు ఇద్దరు స్టార్ ఆటగాళ్లు దూరం!

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తో జరగబోయే తదుపరి మ్యాచ్‌కు ముందు ముంబై ఇండియన్స్ జట్టుకు భారీ షాక్ తగిలింది. ఇప్పటికే గత మ్యాచ్‌కు కెప్టెన్ హార్దిక్ పాండ్యా దూరంగా ఉండగా.. ఇప్పుడు ఆర్సీబీతో మ్యాచ్‌కు మరో స్టార్ ఆటగాడు దూరమయ్యే అవకాశం కనిపిస్తోంది. బెంగళూరు, ముంబై మధ్య ఈ ఆదివారం మ్యాచ్ జరగనుంది. ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యాతో పాటు.. సూర్యకుమార్ యాదవ్ కూడా ఈ కీలక మ్యాచ్‌కు దూరమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ముంబై రెగ్యులర్ కెప్టెన్‌గా హార్దిక్ పాండ్యా, మే 4న లక్నో సూపర్ జెయింట్స్ తో జరిగిన గత మ్యాచ్‌కు దూరమయ్యాడు. వెన్ను నొప్పి కారణంగా పాండ్యా ఆ మ్యాచ్ ఆడలేకపోయాడు. అదే కారణంతో హార్దిక్ ఆర్సీబీ మ్యాచ్‌కు కూడా దూరం కానున్నట్లు తెలుస్తోంది. ముంబై ఆడిన గత మ్యాచ్‌లో హార్దిక్ పాండ్యా గైర్హాజరీ నేపథ్యంలో సూర్యకుమార్ యాదవ్ ముంబై ఇండియన్స్ జట్టుకు తాత్కాలిక కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఇప్పుడు వ్యక్తిగత కారణాల వల్ల సూర్య కుమార్ యాదవ్ రాబోయే ఆర్సీబీ మ్యాచ్‌కు దూరం కానున్నడని సమాచారం. అయితే దీనిపై ఆ జట్టు యాజమాన్యం ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీలో లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ముంబై ఘన విజయం సాధించింది. మొన్నటి వరకు ప్లేఆఫ్స్ రేసు నుంచి తప్పుకున్నట్లు పరిస్థితి కనిపించినా.. లక్నోపై విజయంతో మరోసారి రేసులో ఉన్నామని ప్రత్యర్థులకు తెలియజేసింది.హార్దిక్ లేదా సూర్య మాత్రమే కాకుండా, కొంతమంది విదేశీ ఆటగాళ్లు, ఇద్దరు ప్రముఖ భారత ఆటగాళ్లు కూడా ఆర్సీబీతో జరగబోయే మ్యాచ్‌కు దూరంగా ఉంటున్నారని సమాచారం. అయితే ఈ క్రమంలో ఆర్సీబీతో మ్యాచ్‌లో కెప్టెన్‌గా ఎవరుంటారనే దానిపై ఇప్పుడు చర్చ జరుగుతోంది. హార్దిక్ పాండ్యా, సూర్యకుమార్ యాదవ్ లేని సమయంలో.. జట్టుకు తాత్కాలిక కెప్టెన్ ఎవరు అవుతారో చూడటం ఆసక్తికరంగా ఉంటుంది. రోహిత్ శర్మతో పాటు స్టార్ బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా జట్టు పగ్గాలను దక్కించుకునే అవకాశం ఉంది.



## తండ్రైన సూర్యకుమార్ యాదవ్

భారత టీ20 జట్టు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ దంపతులు శుభవార్త చెప్పారు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో మ్యాచ్‌కు ముంబై ఇండియన్స్‌కు చెందిన ఈ స్టార్ బ్యాటర్ తుదిజట్టు నుంచి పక్కకి తప్పుకోవడం పట్ల పెద్ద చర్చ జరిగింది. ఈ క్రమంలో ఆయన భార్య దేవిషా శెట్టిలకు పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చిందని తెలిసి ముంబై ఫ్యాన్స్ ఊపిరి పీల్చుకున్నారు. తన కుటుంబ అవసరాల కోసం సూర్యకుమార్ రాబోయే మ్యాచ్ నుంచి వైదొలగినట్లు తెలియడంతో ఫ్యాన్స్‌కు క్లారిటీ వచ్చింది. సూర్యకుమార్ కెరీర్ పరంగా చెప్పాలంటే 2026 ఎంతో గొప్పగా సాగింది. ఆయన కెప్టెన్సీలో టీమ్ఇండియా జట్టు టీ20 ప్రపంచకప్ లో విజేతగా నిలవగా.. ఇప్పుడు ఆయన భార్య ఆడబిడ్డకు జన్మనిచ్చింది. దీంతో సూర్యకుమార్ యాదవ్ ఆనందం రెట్టింపు అయ్యింది. మరోవైపు ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో సూర్యకుమార్ ప్రాతినిధ్యం వహిస్తున్న ముంబై ఇండియన్స్



ప్లేఆఫ్స్ రేసులో అతికష్టం మీద సాగుతోంది. 10 మ్యాచ్‌ల తర్వాత కేవలం ఆరు పాయింట్లతో పట్టికలో తొమ్మిదో స్థానంలో ముంబై ఇండియన్స్ నిలిచింది. ఈ టీమ్ ప్లేఆఫ్స్‌కు చేరాలంటే ఆడే ఇకపై లీగ్‌లో ఆడాల్సిన ప్రతి మ్యాచ్ తప్పక గెలవడంతో పాటు నెట్ రన్‌రేట్ కూడా మెరుగ్గా ఉండాల్సిన అవసరం ఉంది.అతని వ్యక్తిగత ఫామ్ ఏమాత్రం సంతృప్తికరంగా లేనప్పటికీ.. ఈ ఆటగాడికి 2026 ఏడాది అదృష్టాన్ని తెచ్చిపెట్టింది. ఎందుకంటే, దాదాపు రెండు నెలల క్రితం మార్చి 8న అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరిగిన ఫైనల్‌లో న్యూజిలాండ్‌ను 96 పరుగుల తేడాతో చిత్తుగా ఓడించి, అతను కెప్టెన్‌గా వ్యవహరించి భారత్‌కు 2026 టీ20 ప్రపంచ కప్ టైటిల్‌ను అందించాడు. ఐపీఎల్ 2026లో తిరిగి ఫామ్‌లోకి రావాలని సూర్యకుమార్ ఆశిస్తున్నాడు. ఇప్పటివరకు జరిగిన 10 మ్యాచ్‌లలో అతను 19.50 సగటుతో, 145.52 స్ట్రైక్ రేట్‌తో కేవలం 195 పరుగులు మాత్రమే చేయగలిగాడు. ఈ ఐపీఎల్ సీజన్‌లో ఆరోగ్య సమస్యల కారణంగా రెండు మ్యాచ్‌లకు ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా దూరమవ్వగా.. ఇప్పుడు సూర్య కుమార్ యాదవ్ కూడా ఆర్సీబీతో మ్యాచ్‌లో తప్పుకోవడంతో జట్టుకు జస్‌ప్రీత్ బుమ్రా లేదా రోహిత్ శర్మ కెప్టెన్సీ వ్యవహరించే అవకాశం ఉంది.

## ప్రతి సిక్సర్‌కు 6 ఇళ్లకు విద్యుత్!

ఐపీఎల్ 2026 సీజన్లో భాగంగా రాజస్థాన్ రాయల్స్ మరోసారి తన సామాజిక బాధ్యతను చాటుకుంటోంది. మే 9న జైపూర్లోని సవాయ్ మాన్‌సింగ్ స్టేడియంలో గుజరాత్ టైటాన్స్ జట్టుతో జరగనున్న మ్యాచ్‌ను ‘పింక్ ప్రామిస్ మ్యాచ్’గా రాజస్థాన్ రాయల్స్ ప్రకటించింది. ఆ జట్టు వరుసగా మూడో ఏడాది ‘పింక్ ప్రామిస్ మ్యాచ్’ను నిర్వహిస్తోంది. మహిళల నేతృత్వంలోని సమూల మార్పును ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం. ఇందులో భాగంగా మే 9న జరిగే మ్యాచ్‌లో రాజస్థాన్ ప్లేయర్లు తమ సాధారణ జెర్సీకి బదులుగా పూర్తి గులాబీ రంగు జెర్సీని ధరించి మైదానంలోకి దిగనున్నారు. “ఔరత్ హై తో భారత్ హై” (మహిళ ఉంటేనే



భారత్ ఉంది) అనే నినాదంతో ఈ కార్యక్రమం సాగుతోంది. ఈ సీజన్ కోసం రూపొందించిన పింక్ జెర్సీకి ఓ ప్రత్యేకత ఉంది. దేశవ్యాప్తంగా నిర్వహించిన డిజైన్ పోటీలో నాసిక్‌కు చెందిన 19 ఏళ్ల సమీక్ష రామేశ్వర్ ముండాడ రూపొందించిన డిజైన్‌ను ఎంపిక చేశారు. ఈ జెర్సీపై ఉన్న అలల వంటి ఆకృతి.. మార్పు అనేది ఓ వ్యక్తితో మొదలై కుటుంబం, సమాజం అంతటా ఎలా విస్తరిస్తుందో సూచిస్తుంది. అలాగే రాయల్ రాజస్థాన్ ఫౌండేషన్ మద్దతు పొందుతున్న మహిళల పేర్లను కూడా ఈ జెర్సీపై ముద్రించడం విశేషం.ఈ చొరవలో అత్యంత ఆసక్తికరమైన అంశం ఏమిటంటే,, గ్రౌండ్‌లో ప్లేయర్లు ప్రదర్శించే ప్రతిభ నేరుగా సామాజిక మార్పుకు తోడ్పడుతుంది. ఈ మ్యాచ్‌లో ఆటగాళ్లు బాదే ప్రతి సిక్సర్‌కు ప్రతిఫలంగా ఆరు ఇళ్లకు సోలార్ విద్యుత్ సౌకర్యాన్ని రాజస్థాన్ రాయల్స్ కల్పిస్తుంది. గత రెండేళ్లలో ఈ కార్యక్రమం ద్వారా సుమారు 780 ఇళ్లకు సోలార్ పవర్ అందించారు. ఈ ఏడాది కూడా అదే స్ఫూర్తితో మరిన్ని గ్రామాల్లో వెలుగులు నింపాలని జట్టు లక్ష్యంగా పెట్టుకుంది.రాజస్థాన్ రాయల్స్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అలోక్ చిత్రే మాట్లాడుతూ.. పింక్ ప్రామిస్ అనేది కేవలం ఓ మ్యాచ్ మాత్రమే కాదని, అది ఒక ఉద్యమమని పేర్కొన్నారు. కేవలం క్రికెట్‌కే పరిమితం కాకుండా సమాజంలో మహిళల స్థాయిని పెంచడం, క్లీన్ ఎనర్జీని ప్రోత్సహించడం తమ బాధ్యతని ఆయన అన్నారు. సంభార్ ప్రాంతంలోని మహిళలకు సోలార్ మౌలిక సదుపాయాల నిర్వహణలో శిక్షణ ఇచ్చి, వారిని స్వావలంబన దిశగా ఈ ప్రాజెక్ట్ నడిపిస్తోంది. క్రికెట్ ద్వారా సామాజిక మార్పును తీసుకురావడంలో రాజస్థాన్ రాయల్స్ వేస్తున్న ఈ అడుగులు ప్రశంసనీయం.



## చరిత్ర సృష్టించిన కనోలి

సన్‌రైజర్స్‌తో మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ ఓడిపోయినా ఆ జట్టు యువ సంచలనం కూపర్ కనోలి అద్భుత సెంచరీతో ఆకట్టుకున్నాడు. భారీ లక్ష్య ఛేదనలో మరో ఎండ్‌లో సహకారం లేకున్నా పోరాటపటిమతో ఆత్మవిశ్వాసం ప్రదర్శించాడు. ఈ క్రమంలోనే శతకం బాదేశాడు. దీంతో కనోలి ఐపీఎల్‌లో అద్భుతమైన రికార్డు నెలకొల్పాడు. అతడి తాజా సెంచరీతో 10ఏళ్ల రికార్డు బ్రేక్ అయ్యింది. 22 ఏళ్ల కనోలి ఈ మ్యాచ్‌లో వన్ డౌన్‌లో బ్యాటింగ్‌కు దిగాడు. మొత్తం 59 బంతుల్లో 107 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. ఇందులో 8 సిక్స్‌లు1 7 ఫోర్లు ఉండడం విశేషం. దీంతో కనోలి 19ఏళ్ల ఐపీఎల్ చరిత్రలో సెంచరీ నమోదు చేసిన అతిపిన్న విదేశీ ఆటగాడిగా అరుదైన రికార్డు కొట్టాడు. ఈ సెంచరీ నమోదు చేసే నాటికి కనోలి వయసు 22 ఏళ్ల 257 రోజులు. ఈ మ్యాచ్‌కు ముందు ఈ రికార్డు సౌతాఫ్రికా బ్యాటర్ క్వింటన్ డి కాక్ పేరిట ఉండేది. అతడు 2016లో దిల్లీ డేర్ డెవిల్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తూ, ఆర్సీబీపై సెంచరీ బాదాడు. ఆ రోజుకి డికాక్ వయసు 23ఏళ్ల 122 రోజులు. గత 10ఏళ్లుగా ఈ రికార్డు అతడి పేరిటే కొనసాగుతూ వస్తోంది. తాజా మ్యాచ్‌తో కనోలి ఆ రికార్డు బద్దలుకొట్టాడు.అలాగే ఈ మ్యాచ్‌తో యూనివర్సల్ బాస్ క్రిస్ గేల్ రికార్డును కూడా కనోలి బ్రేక్ చేశాడు. ఐపీఎల్‌లో పంజాబ్‌కు ప్రాతినిధ్యం వహిస్తూ అత్యధిక వ్యక్తిగత స్కోర్ నమోదు చేసిన రెండో బ్యాటర్‌గా కనోలి నిలిచాడు. ఈ క్రమంలో అతడు క్రిస్ గేల్ (104 పరుగులు ఒం సన్‌రైజర్స్, 2018లో) ను అధిగమించాడు. ఈ లిస్ట్‌లో పాల్ పాల్ధాటీ టాప్‌లో ఉన్నాడు. అతడు 2011లో చెన్నై సూపర్ కింగ్స్‌పై 120 రన్స్ చేశాడు. ఇక రెండో స్థానంలో కనోని ఉండగా, ఆ తర్వాత ఈ లిస్ట్‌లో వరుసగా డేవిడ్ మిల్లర్ (101), హాషీమ్ ఆమ్లా (100), మయంక్ అగర్వాల్ (100) ఉన్నారు.కాగా, పంజాబ్ కింగ్స్ తరఫున 22ఏళ్లకే సెంచరీ బాదిన రెండో బ్యాటర్ గా కనోలి నిలిచాడు. అతడి కంటే ముందు ప్రభ్‌సిమ్రన్ సింగ్ ఈ ఫీట్ సాధించాడు. ప్రభ్‌సిమ్రన్ 2023 ఎడిషన్‌లో దిల్లీ క్యాపిటల్స్‌పై సెంచరీ చేశాడు. అలాగే ఇదే ఏజ్‌లో పంజాబ్ కింగ్స్ తరఫున సింగిల్ ఎడిషన్‌లో అత్యధిక సిక్స్‌లు బాదిన ఆటగాడిగానూ రికార్డు కొట్టాడు. ఈ మ్యాచ్‌లో కనోలి 8 సిక్స్‌లు బాదాడు. ఇదివరకు కూడా ఈ రికార్డు కనోలి పేరిటే ఉంది. ఇదే సీజన్‌లో లఖ్‌నవూతో మ్యాచ్‌లో 7 సిక్స్‌లు కొట్టాడు.

# కమిన్స్‌కు భారీ ఆఫర్

సన్‌రైజర్స్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ ప్రస్తుతం ఐపీఎల్ లో బిజీగా ఉన్నాడు. గాయం కారణంగా కొన్ని నెలల విరామం తర్వాత బరిలోకి దిగిన కమిన్స్ బౌలింగ్‌తోపాటు కెప్టెన్సీలో ఆకట్టుకుంటున్నాడు. అయితే ఐపీఎల్‌లో ఆడుతుండగానే కమిన్స్‌కు భారీ ఆఫర్ వచ్చినట్లు తెలుస్తోంది. అతడికి క్రికెట్ ఆస్ట్రేలియా బోర్డు రూ.113 కోట్లు ఆఫర్ చేసిందని సిడ్నీ మార్నింగ్ హెరాల్డ్ పేర్కొంది. రానున్న మూడేళ్లలో క్రికెట్‌లో ఐసీసీ కీలక టోర్నమెంట్‌లు ఉన్నాయి. వన్డే వరల్డ్‌కప్, టీ20 ప్రపంచకప్, టెస్టు ఛాంపియన్‌షిప్ లాంటి టోర్నీలు జరగాల్సి ఉన్నాయి. ఇదే సమయంలో కొన్నేళ్లుగా కమిన్స్ అన్ని ఫార్మాట్లలో కెప్టెన్‌గా, ప్లేయర్‌గా ఆకట్టుకుంటున్నాడు. ఇంటర్నేషనల్ క్రికెట్ తోపాటు, ఫ్రాంచైజీ లీగుల్లోనూ రాణిస్తున్నాడు. దీంతో అతడిని ఇంకొంతకాలం ఆస్ట్రేలియా జాతీయ జట్టులో కొనసాగించాలని ఆసీస్ క్రికెట్ బోర్డు భావిస్తుంది. ఈ క్రమంలోనే అతడికి లాంగ్ టర్మ్ కాంట్రాక్ట్ ఆఫర్ చేసినట్లు వార్తలు వస్తున్నాయి. మూడేళ్ల కాలానికి 12 మిలియన్ డాలర్ల (దాదాపు రూ.113 కోట్లు) భారీ ఆఫర్ ఇచ్చినట్లు తెలుస్తోంది. అంటే ఏడాదికి 4 మిలియన్ డాలర్లు. ఈ బిగ్ డీల్‌తో కమిన్స్‌తో మూడేళ్లకు అగ్రిమెంట్ చేసుకోవాలని ప్లాన్ చేస్తుందని సమాచారం. ఈ సమయంలో వన్డే, టీ20, టెస్టు మూడు ఫార్మాట్లలో ఆసీస్ జట్టు తరఫున తొలి ప్రాధాన్యంగా ఆడేలా ఒప్పందం చేసుకోవాలని చూస్తున్నట్లు తెలిసింది. ఒకవేళ ఇది నిజమైతే క్రికెట్ వర్గాల్లో ఇదే భారీ డీల్ అవుతుంది! కమిన్స్‌తోపాటు, మార్నస్ లబుషేన్, ట్రావిస్ హెడ్ తో కూడా ఇలాంటి అగ్రిమెంట్ చేసుకోవాలని భావిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. 2024లో సన్‌రైజర్స్ కెప్టెన్ అయిన తర్వాత కమిన్స్ ఐపీఎల్ లో తనదైన మార్క్ చూపిస్తున్నాడు. జట్టులో డేరింగ్ గేమ్ అప్రోచ్ తీసుకురావడంలో సక్సెస్ అయ్యాడు. అప్పట్నుంచి సన్‌రైజర్స్ 200ం స్కోర్లు ఈజీగా నమోదు చేస్తోంది. ఇక ఇదే డాషింగ్ ఆటతీరుతో ఆ సీజన్‌లో జట్టును కమిన్స్ ఫైనల్ చేర్చాడు. ఇక ఈ సీజన్‌లోనూ అతడు ఆకట్టుకుంటున్నాడు. ఈ క్రమంలో ఐపీఎల్‌లోని ఓ ఫ్రాంచైజీ అతడికి భారీ మొత్తంలో ఆఫర్ చేసిందని తెలిసింది. ఆస్ట్రేలియా జట్టును వదిలేసి, వరల్డ్‌వైడ్‌గా ఉన్న టీ20 లీగ్‌ల్లో తమ ఫ్రాంచైజీ తరఫున ఆడేందుకు 6.6 మిలియన్ డాలర్లు (దాదాపు రూ.62 కోట్లు) ఇచ్చేందుకు రెడీ అయ్యిందని సిడ్నీ మార్నింగ్ హెరాల్డ్ పేర్కొంది.ఐపీఎల్ ఫ్రాంచైజీ ఆఫర్‌తో ఆసీస్ బోర్డు అప్రమత్తమైనట్లు తెలిసింది. ఈక్రమంలోనే కమిన్స్‌తో డీల్ కుదుర్చుకునేందుకు బోర్డు ప్రయత్నాలు చేస్తుందని తెలిసింది. అయితే గతంలో కొందమంది వెస్టిండీస్ స్టార్ ప్లేయర్లు జాతీయ జట్టును కాదని ఫ్రాంచైజీ క్రికెట్ ఆడేందుకు అగ్రిమెంట్లు చేసుకున్నారు. దీంతో విండీస్ జాతీయ జట్టు ఇబ్బందులు ఎదుర్కొంది. అందుకే తమకు ఈ పరిస్థితి రాకూడదనే ఉద్దేశంతో ఆసీస్ బోర్డు అప్రమత్తమైనట్లు సమాచారం!దీనిపై క్రికెట్ ఆస్ట్రేలియా హెడ్ జేమ్స్ అల్సోప్ప్ స్పందించారు. తమ జట్టులోని స్టార్ ప్లేయర్లు ఆర్థికపరమైన భద్రత, భారీ రెమ్యూనరేషన్స్‌కు అర్హులేనని తెలిపారు. కానీ ఇలాంటి ఆఫర్ చేసినట్లు మాత్రం ఆయన చెప్పలేదు. ‘సంపాదించుకోవడానికి మా ప్లేయర్లకు హక్కు ఉంది. ఆస్ట్రేలియా కోసం మూడు ఫార్మాట్లలో అనేక అద్భుత ప్రదర్శన చేశారు. మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగానే ఆటగాళ్ల విలువ కూడా పెరుగుతుంటుంది. కమిన్స్, జోష్ హేజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్‌లాంటి మూడు ఫార్మాట్ల ప్లేయర్లకు మంచి డిమాండ్ ఉంది’ అని ఆయన అన్నారు.



## "విజువల్ వండర్ లాంటి 'అగధ' లో టీజర్‌లో చూపించని ఎన్నో అంశాలు ఉంటాయి"

## టీజర్ లాంచ్ ఈవెంట్‌లో ఎం.ఎస్. రాజు

ఎం. ఎస్. రాజు రచన, దర్శకత్వం లో శ్రీ ఆది వరాహ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై కాశీ విశాలాక్షి బలుసు 'అగధ' చిత్రాన్ని తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం, హిందీ భాషలలో ఏకకాలంలో భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో కామాక్షి భాస్కర్ల, శ్రవణ్ రెడ్డి, ఉల్కా గుప్తా, జోవికా విజయ్ కుమార్, సిజ్జు , రోషన్, శ్రేయరాణి రెడ్డి తదితరులు ముఖ్య పాత్రలను పోషించారు. తాజాగా గురువారం నాడు ఈ మూవీ టీజర్‌ను రిలీజ్ చేశారు. ఈ మేరకు



నిర్వహించిన టీజర్ లాంచ్ ఈవెంట్‌లో.. ఎం. ఎస్. రాజు మాట్లాడుతూ .. ''ఫిల్మ్ మేకర్స్‌గా మాకెన్నో కలలుంటాయి. నా కలలకు తగ్గట్టుగా నేను ఎన్నో చిత్రాల్ని తీశాను. ఇప్పుడు నా డ్రీమ్ ప్రాజెక్ట్ అయిన 'అగధ'ని ఈ స్థాయికి తీసుకు వచ్చిన నా సోదరి సమానురాలైన విశాలాక్షి గారికి, డా. రాజు గారు, సుబ్బరాజు, ఇంకో మిత్రుడికి థాంక్స్. మా టీజర్ అందరికీ నచ్చే ఉంటుందని భావిస్తున్నాను. నేను నమ్ముకున్న అమ్మవారి ఆశీస్సులతో ఈ చిత్రం పెద్ద విజయం సాధిస్తుందని అనుకుంటున్నాను. టెక్నీషియన్ల పనితనం, ఆర్టిస్టుల వర్క్ ఎలా ఉండబోతోందో టీజర్ చూస్తేనే అర్థమై ఉంటుంది. విజువల్ వండర్‌గా ఈ సినిమా ఉంటుంది. టీజర్‌లో చూపించని ఎన్నో అంశాలు సినిమాలో ఉంటాయి. మహాదేవిగా కామాక్షి డెడికేషన్, సిన్సియారిటీకి హ్యాట్సాఫ్. ఈ ప్రాజెక్టులో 'పొలిమేర' ఫేమ్ అనిల్ గారు ఎంతో సపోర్ట్ చేశారు. శ్రవణ్ లేకపోతే ఈ సినిమా లేదు. ఈ మూవీతో శ్రవణ్ వేరే రేంజ్‌కి వెళ్తాడు. ఉల్కా అద్భుతమైన నటి. మంజుల గారి మనవరాలు, వనిత గారి కూతురు జోవిక ఈ సినిమాతో తెలుగు తెరకు పరిచయం కాబోతోన్నారు. మంజుల గారి లెగసీని జోవిక కంటిన్యూ చేస్తారు. ఎడిటర్ జునైద్, కెమెరామెన్ నాని, చైతన్య, రాజీవ్, విక్కీ, రాజేష్ ఇలా అందరూ ఈ సినిమాకి ప్రాణం పెట్టి పని చేశారు. 'అగధ' పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటున్నాను' అని అన్నారు. నిర్మాత కాశీ విశాలాక్షి బలుసు మాట్లాడుతూ .. ''అగధ' టీజర్ లాంచ్‌కు వచ్చిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. మా అన్న ఎం.ఎస్. రాజు గారి వల్లే సినిమా నిర్మాణంలోకి వచ్చాను. ఈ ప్రయాణంలో సపోర్ట్ చేసిన రాజు గారికి, సుబ్బరాజు గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మా మూవీ టీజర్ అందరికీ నచ్చే ఉంటుందని భావిస్తున్నాను. మా సినిమాని అందరూ చూసి హిట్ చేస్తారని కోరుకుంటున్నాను' అని అన్నారు. కామాక్షి భాస్కర్ల మాట్లాడుతూ .. ''అగధ' లాంటి ఓ అద్భుతమైన చిత్రంలో నాకు అవకాశం ఇచ్చిన ఎం.ఎస్. రాజు గారికి థాంక్స్. 'పొలిమేర' పోస్టర్ బాగుందని రాజు గారు నాతో చెప్పారు. ఈ ప్రాజెక్ట్ కోసం ఆయన నన్ను పిలిచినప్పుడు ఎంతో సంతోషించాను. మహాదేవి పాత్రను నేను పోషించగలను అని నమ్మిన రాజు గారికి థాంక్స్. ఈ చిత్రం గురించి ముమ్ముందు ఇంకా వింటూనే ఉంటారు. కొన్ని సినిమాలు మాత్రమే మనతో నిత్యం ఉండిపోతాయి. 'అగధ' అలాంటి ఓ సినిమానే అవుతుంది. మహాదేవి పాత్ర ఎప్పటికీ నాతోనే, నాలోనే ఉండిపోతుంది. అదే ఫీలింగ్‌ను ఆడియెన్స్‌ను కూడా ఎక్స్‌పీరియెన్స్ చేస్తారని నమ్ముతున్నాను' అని అన్నారు. శ్రవణ్ రెడ్డి మాట్లాడుతూ .. ''డర్టీ హరి'తొ నన్ను ఎం.ఎస్.రాజు గారు తెరకు పరిచయం చేశారు. మళ్లీ ఆయనతోనే 'అగధ' చేయడం ఆనందంగా ఉంది. ఆ సినిమాకి, ఈ సినిమాకి ఎంతో తేడా ఉంటుంది. రాజు గారితో పని చేయడం వల్ల ఎంతో నేర్చుకున్నాను. ఈ మూవీలో ఎన్నో లేయర్స్ ఉంటాయి. నాకు ఇంత మంచి పాత్రను ఇచ్చిన రాజు గారికి, విశాలాక్షి గారికి థాంక్స్' అని అన్నారు. ఉల్కా గుప్తా మాట్లాడుతూ .. ''అగధ'లో నాకు అవకాశం ఇచ్చిన రాజు గారికి, విశాలాక్షి గారికి థాంక్స్. ఆరేళ్ల వయసు నుంచే యాక్టింగ్‌లోకి వచ్చాను. ఇలాంటి ఓ చిత్రంలో, ఇంత మంచి పాత్ర వస్తుందని నేను ఊహించలేదు. ఇది నాకు గొప్ప అవకాశం. కామాక్షి, శ్రవణ్ ఇలా అందరి నుంచి ఎంతో నేర్చుకున్నాను. మా 'అగధ' అందరికీ నచ్చుతుందని భావిస్తున్నాను' అని అన్నారు. జోవికా విజయ్ కుమార్ మాట్లాడుతూ .. ''అగధ'తో నేను తెలుగు చిత్ర పరిశ్రమలోకి అడుగు పెడుతున్నాను. నాకు ఈ అవకాశం ఇచ్చిన ఎం.ఎస్. రాజు గారికి ఎప్పుడూ రుణపడి ఉంటాను. ఫస్ట్ లుక్ చూసిన అందరూ మా అమ్మమ్మ మంజుల గారిలా ఉన్నానని ప్రశంసలు కురిపించారు. ఈ సినిమా, అందులో నా నటన అందరికీ నచ్చుతుందని భావిస్తున్నాను' అని అన్నారు. వనితా విజయ్ కుమార్ మాట్లాడుతూ .. ''ఇప్పటికీ నన్ను 'దేవి' సినిమాతోనే గుర్తు పడతారు. ఈ 'అగధ' సినిమాతో జోవికాని రాజు గారు ఇంట్రడ్యూస్ చేయడం ఆనందంగా ఉంది. ఓ పర్ఫార్మర్‌గా జోవికాని తెరకు పరిచయం చేయబోతోన్నారు. ఈ 'అగధ' చిత్రం 'దేవి' కంటే పెద్ద హిట్ అవుతుందని నమ్ముతున్నాను' అని అన్నారు.



### సమ్మర్ కానుకగా మే 22న విడుదల కాబోతోన్న ఫ్యామిలీ, కామెడీ ఎంటర్టైనర్ 'పురుష:'

బత్తుల సరస్వతి సమర్పణలో కళ్యాణ్ ప్రొడక్షన్స్ బ్యానర్ మీద బత్తుల కోటేశ్వర రావు 'పురుష:' సినిమాను నిర్మిస్తున్నారు. ఈ చిత్రంతో పవన్ కళ్యాణ్ బత్తుల హీరోగా పరిచయం కాబోతోన్నారు. ఈ మూవీకి వీరు వులవల దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రంలో పవన్ కళ్యాణ్, సప్తగిరి, కసిరెడ్డి రాజకుమార్, రాయంచ కొక్కుర, విషిక, హాసిని సుధీర్ ముఖ్య పాత్రలను పోషించారు. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన పోస్టర్లు, పాటలు, గ్లింప్స్, టీజర్ ఇలా అన్నీ కూడా ఆడియెన్స్‌లో ఇంట్రెస్ట్‌ను క్రియేట్ చేశాయి. ఇక ఇప్పుడు ఈ సినిమా రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. మే 22న సమ్మర్ కానుకగా ఈ మూవీని వరల్డ్ వైడ్‌గా గ్రాండ్‌గా రిలీజ్ చేయబోతోన్నారు. ఫ్యామిలీ అంతా కలిసి నవ్వుతూ ఎంజాయ్ చేసేలా ఈ చిత్రం ఉంటుంది. ఇక ముమ్ముందు ప్రమోషనల్ కార్యక్రమాలతో ఆడియెన్స్‌ని ఎంటర్టైన్ చేసేందుకు టీం రెడీ అవుతోంది. ఈ ప్రాజెక్ట్‌కి సినిమాటోగ్రఫర్‌గా సతీష్ ముత్యాల, సంగీత దర్శకుడుగా శ్రవణ్ భరద్వాజ్, ఎడిటర్‌గా కోటి, ఆర్ట్ డైరెక్టర్‌గా రవిబాబు దొండపాటి పని చేస్తున్నారు.

## జర్నలిస్టులు నిజాయితీగా ఉంటే సొసైటీ బాగుపడుతుందనే మంచి సందేశంతో "ఆపరేషన్ అరుణారెడ్డి" చిత్రాన్ని రూపొందించాను

### దర్శక నిర్మాత నటుడు పోసాని కృష్ణమురళి

ప్రముఖ రచయిత, నటుడు పోసాని కృష్ణమురళి నిర్మిస్తూ, దర్శకత్వం వహిస్తూ ప్రధాన పాత్రలో నటిస్తున్న సినిమా "ఆపరేషన్ అరుణారెడ్డి". ఈ చిత్రానికి కథ, స్క్రీన్ ప్లే, మాటలు, పాటలు, ఎడిటింగ్ బాధ్యతలు కూడా పోసాని కృష్ణమురళి వహిస్తుండటం విశేషం. హిందోళ చక్రవర్తి, కాజల్ శర్మ, ఆయేషా ఖాన్, బీజేపీ నేత రఘునందన్ రావు ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. ఈరోజు హైదరాబాద్ లో జరిగిన ప్రెస్ మీట్ లో "ఆపరేషన్ అరుణారెడ్డి" చిత్ర విశేషాలు తెలిపారు దర్శక నిర్మాత నటుడు పోసాని కృష్ణమురళి. ఈ కార్యక్రమంలో నటుడు, దర్శక, నిర్మాత పోసాని కృష్ణమురళి మాట్లాడుతూ – ఇది నిజాయితీపరులైన జర్నలిస్టుల కథ. జర్నలిస్టులు నిజాయితీగా ఉంటే సొసైటీ బాగుపడుతుంది అనేది ఈ చిత్ర కథాంశం. హిందోళ చక్రవర్తి అరుణారెడ్డి అనే జర్నలిస్ట్ క్యారెక్టర్ లో నటిస్తోంది. ఆమెది లీడ్ రోల్. రాజకీయాల్లోకి ప్రజాసేవ కోసం ఎవరు వచ్చారో, వ్యాపారం కోసం ఎవరు వచ్చారో ఆమె పాత్ర ప్రజల్ని హెచ్చరిస్తుంది. ఆ జర్నలిస్టు చేసిన హెచ్చరికలతో ప్రజలు ఎలా అప్రమత్తమయ్యారు, రాజకీయ నాయకుల ఎంపికలో ఎలాంటి నిర్ణయాలు తీసుకున్నారు అనేది ఈ చిత్రంలో ఆసక్తి కరంగా తెరకెక్కించాం. ఉన్నది ఉన్నట్లు మాట్లాడేవారు సమాజంలో ఉండకూడదు అనుకుంటారు చాలామంది. ఇలాంటి మంచి జర్నలిస్టు కొందరు చేసిన రాజకీయాలకు రోడ్డున పడే పరిస్థితి వస్తే ఒక మంచి ముఖ్యమంత్రి ఆమెకు హెల్ప్ చేస్తాడు. ఇలాంటి అమ్మాయి జర్నలిజంలో ఉండాలని అండగా నిలబడతాడు. ఆ సీఎం పాత్రలో ఎంపీ రఘునందన్ రావు గారు నటించారు. ఆయనకు థ్యాంక్స్ చెబుతున్నా. ఈ సినిమాకు పాలిటిక్స్ కు ఎలాంటి సంబంధం లేదు. వందశాతం సిన్సియర్ గా చేసిన సినిమా ఇది. ఆపరేషన్ అరుణారెడ్డి మూవీ స్క్రీన్ ప్లే..ఇండియాలోనే ఒక బెస్ట్ స్క్రీన్ ప్లే అవుతుందని గర్వంగా చెప్పగలను. నా కెరీర్ లో కూడా ఇది బెస్ట్ స్క్రీన్ ప్లేగా పేరు తెచ్చుకుంటుంది. సినిమా ప్రారంభం నుంచి చివరి దాకా ఏం జరుగుతుందో ఊహించలేరు. ఈ సినిమా ప్రజలకు బాగా నచ్చుతుందని నమ్ముతున్నా. అన్ని వర్గాల ప్రేక్షకులు భయం లేకుండా ఈ సినిమాను చూడొచ్చు. తెలుగుదేశం, వైసీపీ, కాంగ్రెస్, జనసేన, బీజేపీ, కమ్యూనిస్ట్ పార్టీలు..ఇలా అందరూ ఈ చిత్రాన్ని చూడొచ్చు. వాళ్లందరికీ నచ్చే చిత్రమిది. వంద చిత్రాలకు కథా స్క్రీన్ ప్లే రాసిన అనుభవం



నాకుంది. అలాగే ఎడిటింగ్ అంటే ఇష్టం. నేను ఏం చేయగలనో అదే ఈ చిత్రంలో చేశాను. రఘునందన్ రావు గారు అంటే నాకు ఇష్టం. నేనంటే ఆయనకు అభిమానం. ఈ చిత్రంలో సీఎం పాత్ర ఆయన చేస్తే బాగుంటుందని అనిపించింది. రఘునందన్ రావు గారు కూడా కథ విని బాగుంది మురళి నేను చేస్తా అన్నారు. ఈ సినిమాతో ఆయనకు ఇంతే సంబంధం. ఈ సినిమాలో ఒక్క బూతు గానీ, ఒక్క అసభ్యమైన సన్నివేశం గానీ ఉండదు. తమిళనాట విజయ్ లాంటి మంచి వ్యక్తి గెలవడం సంతోషంగా ఉంది. అతన్ని డీఎంకే, ఎన్నాడీఎంకే లాంటి పార్టీలు అనవసరంగా టార్గెట్ చేస్తున్నాయి. రాజకీయంగా బెటర్ అనుకున్నవారికి సపోర్ట్ చేశా. ఈ క్రమంలో ఎన్టీఆర్, చంద్రబాబు, చిరంజీవి, జగన్ ఇలా అందరి నాయకులకు సహకారం అందించా. అయితే ఎవరి దగ్గర నుంచి ఏమీ ఆశించలేదు. ఏ పదవులూ తీసుకోలేదు. ఏ పార్టీలో నాకు సభ్యత్వం లేదు. వైసీపీ ప్రభుత్వంలో ఎఫ్ డీసీ ఛైర్మన్ గా పనిచేశా. అది కూడా నంది అవార్డ్స్ ను సక్రమంగా నిర్వహించాలని అప్పటి ప్రభుత్వం కోరితే ఆ పదవి తీసుకున్నా. నా అధ్వర్యంలో నిర్వహించిన నంది అవార్డ్స్ కార్యక్రమాన్ని అప్పటి విపక్ష మీడియా కూడా అభినందించింది. మీ అందరి సహకారంతో మరిన్ని మంచి చిత్రాలు చేయాలని అనుకుంటున్నా. అన్నారు. హీరోయిన్ హిందోళ చక్రవర్తి మాట్లాడుతూ – ఆపరేషన్ అరుణారెడ్డి చిత్రంలో పోసాని గారితో కలిసి నటించడం సంతోషంగా ఉంది. ఆయనతో కలిసి నటించడం వల్ల కేవలం నటన మాత్రమే కాదు డెడికేషన్, సినిమాను కొత్తగా చూసే విధానం నేర్చుకున్నాను. పోసాని గారు ఈ కథ చెప్పినప్పుడు అరుణారెడ్డి పాత్రను ఎంతో ఇష్టపడ్డాను. అరుణ ఒక పవర్ ఫుల్ వుమెన్, సెన్సిటివ్, ఎమోషనల్ ను బ్యాలెన్స్ చేసుకుంటుంది. అరుణ లాంటి అమ్మాయిలు ఇప్పటి సమాజంలో ఉండాల్సిన అవసరం ఉంది. తెలుగు డైలాగ్స్, అరుణ పాత్ర స్వభావం ఎలా ఉండాలి అనేది పోసాని గారు ఎంతో సహనంతో నేర్పించారు. ఇలాంటి మంచివారితో కలిసి పనిచేసే అవకాశం రావడం హ్యాపీగా ఉంది.

## సినిమాపై నమ్మకంతోనే లక్షరూపాయల రివార్డు ప్రకటించాము

### "M4M (మోటివ్ ఫర్ మర్డర్)" మూవీ డైరెక్టర్ మోహన్ వడ్లపట్లతో ఇంటర్వ్యూ

- **కొత్తదనంతో కూడిన సినిమాలు చేయడమే ఇష్టం**
- **'M4M' ఒక డిఫరెంట్ సస్పెన్స్ థ్రిల్లర్**
- **రిలీజ్‌కు ముందే 15 ఇంటర్నేషనల్ అవార్డులు**
- **మే 8న "M4M (మోటివ్ ఫర్ మర్డర్)" విడుదల**
- **5 భాషల్లో విడుదలకు సిద్ధమైన "M4M" మూవీ**

టాలీవుడ్‌లో 'మల్లెపూవు', 'మెంటల్ కృష్ణ', 'కలవరమాయే మదిలో' లాంటి విజయవంతమైన సినిమాలను నిర్మించిన అభిరుచిగల నిర్మాతగా పేరు తెచ్చుకున్న మోహన్ వడ్లపట్ల కొత్త సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు. అయితే ఈ సారి దర్శకునిగా మారారు. అమెరికన్ నటి జో శర్మ (Jo Sharma) ప్రధాన పాత్రలో, దర్శకుడు మోహన్ వడ్లపట్ల తెరకెక్కించిన సస్పెన్స్ థ్రిల్లర్ M4M (Motive For Murder) చిత్రం మే 8న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. సౌత్ ఇండియా లో PVR Inox Pictures, నార్త్ ఇండియా లో JVEL, ఓవర్సీస్ Tekflix ద్వారా విడుదలవుతున్న ఈ సినిమా తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా మోహన్ వడ్లపట్ల



మీడియా ప్రతినిధులకు ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. సినిమా గురించి, తన కెరీర్ గురించి మోహన్ వడ్లపట్ల చెప్పిన విశేషాలు ఇవి..

**ప్రశ్న: ఈ "M4M" టైటిల్ వెనుక ఉన్న కథ ఏంటి?**

మోహన్ వడ్లపట్ల: అమెరికాలో సీరియల్ కిల్లర్స్ కాన్సెప్ట్ చాలా ఫేమస్. "వాట్ ఈజ్ ద మోటివ్ బిహైండ్ దిస్ మర్డర్?" అని ఆలోచించినప్పుడు, "మోటివ్ ఫర్ మర్డర్" (Motive for Murder) అని ఫిక్స్ అయ్యాం. దానికి షార్ట్ కట్ గానే "M4M" అని టైటిల్ పెట్టాం.

**ప్రశ్న: కొత్త ఆర్టిస్టులతో చేయడం వల్ల మేకింగ్ లో ఏమైనా ఛాలెంజెస్ ఎదురయ్యాయా?**

మోహన్ వడ్లపట్ల: ప్రతి సీన్ ని ఒక చిన్న సినిమా లాగా అంత కేర్ తీసుకొని చేశాను. స్క్రీన్ ప్లే చాలా జాగ్రత్తగా రాసుకున్నాను. చాలా ఫుటేజ్ ఉన్నా, దాన్ని క్రిస్ప్ గా ఎడిట్ చేసి హాలీవుడ్ స్టైల్ లో కేవలం 90 నిమిషాల సినిమాగా రెడీ చేశాం. ఇంటర్వెల్ కూడా అవసరం లేదు, కానీ మన వాళ్ళకి అలవాటు కాబట్టి ఒక ఇంటర్వెల్ బ్యాంగ్ పెట్టాం. ఒక క్లైమాక్స్ సీన్ లో మమ్మీ లాగా కట్టేసే సీన్ ఒకటి హాఫ్ డే పట్టింది, అది కొంచెం ఛాలెంజింగ్ గా అనిపించింది.

**ప్రశ్న: సినిమా రిలీజ్ కి వచ్చింది కదా, దీనికి సంబంధించిన వివరాలు ఏంటి?**

మోహన్ వడ్లపట్ల: కచ్చితంగా అండి. హానెస్ట్ గా చెప్పాలంటే సినిమా రిలీజ్ కొద్దిగా డిలే అయింది. దీనికి కారణం కొద్దిగా రీషూట్ చేయాల్సి రావడం. దానికి తోడు భాను మాస్టర్ తో ఒక ప్రోమో సాంగ్ కూడా చేయాల్సి వచ్చింది. ఫస్ట్ ఒకసారి షూట్ చేసి స్క్రాప్ చేశాం, మళ్ళీ ఇంకోటి షూట్ చేసి స్క్రాప్ చేసి, థర్డ్ టైం భాను మాస్టర్ తో ఫైనల్ చేశాం. సారథి స్టూడియోస్ లో కంటిన్యూస్ గా మూడున్నర రోజులు షూట్ చేశాం. ముందు ఓటీటీ వాళ్ళని కూడా ట్రై చేశాం, కానీ పిక్చర్ రిలీజ్ తర్వాత వర్కవుట్ చేద్దామని OTT వాళ్లు అన్నారు. ఇలా ఫస్ట్ ఒక షేప్ కి వచ్చేసింది.

**ప్రశ్న: రీషూట్స్ కి ప్రధాన కారణం ఏంటి?**

మోహన్ వడ్లపట్ల: Who is the Killer సాంగ్ ఫస్ట్ టైం సాంగ్ చేసినప్పుడు నేను అంతగా శాటిస్ఫై కాలేదు. తర్వాత ఒక మంచి కొరియోగ్రాఫర్ తో చేద్దామని మనసులో పడి, ట్రెండింగ్ లో ఉన్న భాను మాస్టర్ తో చేద్దామని నిర్ణయించుకున్నాం. దానికి తోడు సింగర్ నోయల్ తో ఒక ర్యాప్ కూడా పాడించాం. అది చాలా బాగా వచ్చింది.

**ప్రశ్న: రీషూట్స్ వల్ల బడ్జెట్ ఏమైనా పెరిగిందా?**

మోహన్ వడ్లపట్ల: డెఫినెట్ గా పెరిగిందండి. దాదాపు మూడున్నర రోజులు, అందులో నైట్ షిఫ్ట్ కూడా చేశాం. 10 డిఫరెంట్ సెటప్స్ వేశాం. భాను మాస్టర్ క్వాలిటీ విషయంలో అస్సలు కాంప్రమైజ్ కాలేదు. ఆయనకు ఫ్రీ హ్యాండ్ ఇచ్చాను. ఫైనల్ గా సాంగ్ చాలా అద్భుతంగా వచ్చింది.

**ప్రశ్న: సినిమా రిలీజ్ కి ముందే ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్స్ కి పంపించారు కదా?**

మోహన్ వడ్లపట్ల: అవును, ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్స్ చాలా వాటికి పంపించాం. మాక్సిమం ఒక 25–30 అవార్డ్స్ వచ్చాయి, కానీ IMDB రికగ్నైజ్ చేసినవి 15 అవార్డ్స్. ఇందులో బెస్ట్ ఫిల్మ్, బెస్ట్ డైరెక్టర్, బెస్ట్ యాక్ట్రెస్, బెస్ట్ మ్యూజిక్ కి అవార్డ్స్ వచ్చాయి.

**ప్రశ్న: ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్స్ లో గాని, ఇక్కడ గాని ఏమైనా ప్రీమియర్స్ వేశారా?**

మోహన్ వడ్లపట్ల: కాన్స్ (Cannes) ఫిల్మ్ ఫెస్టివల్ తర్వాత, ఇండియాలో ఇఫీ (IFFI) గోవాలో కూడా ప్రీమియర్ వేశాం.

**ప్రశ్న: సినిమాలో సీరియల్ కిల్లర్ ఎవరో చెప్తే లక్ష రూపాయలు ఇస్తామని అనౌన్స్ చేశారు కదా?**

మోహన్ వడ్లపట్ల: అవునండి, ఈ సినిమా ఇండియాలో 8వ తేదీన విడుదలైతే, 7వ తేదీన అమెరికాలో రిలీజ్ చేస్తున్నాం. ఎవరైతే సీరియల్ కిల్లర్ ని కనుక్కుంటారో వాళ్లకి లక్ష రూపాయలు రివార్డ్ ఇస్తాం. అమెరికాలో తెలుగు వాళ్లకు ఎవరో ఒకరు ఇంటి వాళ్లుగానీ, తెలిసిన వాళ్లుగానీ ఉంటారు కాబట్టి కిల్లర్ ఎవరనేది ఈజీగా లీక్ చేస్తారు కదా అని కొందరు అన్నారు. కానీ నేను ఇప్పటికీ ఛాలెంజ్ చేస్తున్నాను. సినిమాను జాగ్రత్తగా చూసి కిల్లర్ ఎవరో చెప్తే లక్ష రూపాయలు టేబుల్ మీద పెట్టి ఇస్తాను.

**ప్రశ్న: ఈ సినిమాలో సీరియల్ కిల్లర్ పాత్రను రివీల్ చేసే విషయంలో మీరు అంత కాన్ఫిడెంట్ గా ఎలా ఉన్నారు?**

మోహన్ వడ్లపట్ల: ఎందుకంటే ఈ కథను నేను చాలా ట్విస్ట్ అండ్ టర్న్స్ తో రాసుకున్నాను. కిల్లర్ ఎవరో అనే సస్పెన్స్ సినిమా చివరి వరకు ప్రేక్షకులను వెంటాడుతుంది. అందుకే ఎవరైనా కిల్లర్ పేరు చెప్పినా, వారు పూర్తి కథను గెస్ చేయలేరని నా నమ్మకం.

**ప్రశ్న: 90 నిమిషాల నిడివి అనేది తెలుగు సినిమాలకు కొంచెం రిస్క్ అనిపించలేదా?**

మోహన్ వడ్లపట్ల: లేదు, ప్రస్తుతం ఆడియన్స్ ట్రెండ్ మారుతోంది. హాలీవుడ్ స్టైల్ లో అనవసరమైన సీన్లు లేకుండా కథను వేగంగా నడిపించడమే నా ఉద్దేశ్యం. అందుకే దాదాపు 3 గంటల ఫుటేజ్ ఉన్నా, ఎడిటింగ్ లో చాలా వరకు తీసేసి కేవలం 90 నిమిషాల గ్రిప్పింగ్ థ్రిల్లర్‌గా దీనిని మలిచాం.

**ప్రశ్న: అమెరికాలో ఈ సినిమాను ఎలా ప్రమోట్ చేస్తున్నారు?**

మోహన్ వడ్లపట్ల: అమెరికాలోని తెలుగు ఆడియన్స్ కోసం ప్రత్యేకంగా ప్రీమియర్స్ ప్లాన్ చేశాం. అలాగే ఈ సీరియల్ కిల్లర్ ఛాలెంజ్ (లక్ష రూపాయల రివార్డ్) అనేది అక్కడ కూడా మంచి బజ్ క్రియేట్ చేస్తోంది. అక్కడి ప్రతి ఇంట్లో ఎవరో ఒకరు సినిమా చూసి కిల్లర్ ఎవరో లీక్ చేస్తారేమో అన్న భయం ఉన్నా, ఆ ట్విస్ట్ అంత ఈజీగా దొరకదని నేను భావిస్తున్నాను.

**ప్రశ్న: ఫేమస్ కొరియోగ్రాఫర్ భాను మాస్టర్ తో చేసిన ప్రోమో సాంగ్ ప్రత్యేకత ఏంటి?**

మోహన్ వడ్లపట్ల: భాను మాస్టర్ ప్రస్తుతం చాలా బిజీగా ఉన్నా, మా రిక్వెస్ట్ మీద ఈ సినిమా కోసం పనిచేశారు. సారథి స్టూడియోస్ లో 10 రకాల డిఫరెంట్ సెట్స్ వేసి, ఎక్కడా క్వాలిటీ తగ్గకుండా ఈ సాంగ్ షూట్ చేశాం. నోయల్ పాడిన ర్యాప్ ఈ సాంగ్ కు అదనపు ఆకర్షణగా నిలుస్తుంది.

**ప్రశ్న: ఒకసారి సీరియల్ కిల్లర్ ఎవరో రివీల్ అయిపోతే, నెక్స్ట్ చూసే ఆడియన్స్ కి ఫీలింగ్ ఎలా ఉంటుంది?**

మోహన్ వడ్లపట్ల: అదే ఈ సినిమాలోని బ్యూటీ అండి. వీడా, వాడా, ఇంతకీ ఎవడు అనే కన్ఫ్యూజన్ అండ్ క్యూరియాసిటీ ఆడియన్స్ కి కలుగుతుంది. సెకండ్ టైమ్ చూసినా ఆడియన్స్ కచ్చితంగా ఎంజాయ్ చేస్తారు.

**ప్రశ్న: మీరు ప్రొడ్యూసర్ గా చేసిన సినిమాలు ఒక ప్యాటర్న్ లో ఉంటే, దర్శకుడిగా చేసిన ఈ సినిమాను ఇంత డిఫరెంట్ గా ఎందుకు సెలెక్ట్ చేసుకున్నారు?**

మోహన్ వడ్లపట్ల: నేను హాలీవుడ్ లో టామ్ హాంక్స్ లాంటి వాళ్ళ వర్క్ ని ఫాలో అవుతుంటాను. నేను నిర్మించిన సినిమాలకు ఒకదానికొకటి సంబంధం ఉండదు. 'మల్లెపూవు'లో భూమికతో కొత్త కుర్రాడిని పరిచయం చేశాం. 'మెంటల్ కృష్ణ' లాంటి డిఫరెంట్ ప్రాజెక్ట్స్ చేశాం. బడ్జెట్ విషయంలో ఎప్పుడూ రిస్క్ తీసుకున్నాను. ఈ 'M4M' కూడా ఒక డిఫరెంట్ సస్పెన్స్ థ్రిల్లర్. మర్డర్ మిస్టరీగా, ఫుల్ ఆఫ్ ట్విస్టులతో తీశాం.

**ప్రశ్న: మ్యూజిక్ గురించి చెప్పండి. కొత్త మ్యూజిక్ డైరెక్టర్ ని ఎలా ఎంచుకున్నారు?**

మోహన్ వడ్లపట్ల: ఎప్పుడూ కొత్త వాళ్లకి అవకాశం ఇద్దామనే ఉద్దేశ్యంతో సోషల్ మీడియాలో సెర్చ్ చేశాం. చెన్నైకి చెందిన ఒక అబ్బాయి దొరికాడు. లాంగ్వేజ్ ప్రాబ్లం వస్తుందేమో అనుకున్నాను, కానీ మ్యూజిక్ కి లాంగ్వేజ్ బారియర్ ఉండదు కదా. స్టోరీ చెప్పగానే చాలా అద్భుతంగా చేశాడు. బ్యాక్ గ్రౌండ్ స్కోర్ కి దాదాపు 5–6 అవార్డ్స్ వచ్చాయి. నా ప్రతి సినిమాలోనూ కొత్త వాళ్లకే అవకాశాలు ఇస్తాను.

**ప్రశ్న: థియేటర్లలో పర్సంటేజీల గొడవ నడుస్తుంది కదా, దానిపై మీ అభిప్రాయం ఏంటి?**

మోహన్ వడ్లపట్ల: నేను ఎప్పుడూ పర్సంటేజ్ సిస్టమ్ కే మద్దతు ఇస్తాను. 98% ప్రొడ్యూసర్స్ దీనికి అంగీకరించారు. ఇప్పుడు థియేటర్ కు వెళ్లి సినిమా చూడాలంటే చాలా ఖర్చుతో కూడుకున్న పని. ఓటీటీల వల్ల ఆడియన్స్ థియేటర్స్ కి రావడం తగ్గింది. కాబట్టి ప్రొడ్యూసర్స్, థియేటర్ ఓనర్స్ పర్సంటేజ్ విధానం పాటిస్తే అందరికీ లాభదాయకం. ఇదే విషయాన్ని ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ మీటింగ్స్ లో కూడా చెప్పాను.

**ప్రశ్న: భవిష్యత్తులో మీరు ఇలాంటి ప్రయోగాత్మక చిత్రాలే చేస్తారా?**

మోహన్ వడ్లపట్ల: నా కెరీర్ లో 'మల్లెపూవు', 'మెంటల్ కృష్ణ' లాంటి విభిన్నమైన సినిమాలను నిర్మించాను.ఒక మేకర్ గా నాకు కొత్తదనం అంటే ఇష్టం. అందుకే ఈ "M4M" సినిమాను కూడా ఒక యూనిక్ పాయింట్ తో తీశాను, ముమ్ముందు కూడా విభిన్నమైన కథలతోనే సినిమాలు వస్తాయి.


Published ,printed and owend by Sudheer Kumar Katepally printed at Sree sesha Sai enterprises , plot no .98/part 1,co-operative industrial estate phase-II, Gandhi nagar Hyderabad,Medchal Malkajgiri , Telangana-500037. Published at 6-3-553,Flat no .G2, CLassic Court Ane A, opp:NKM Grand hotel, Erramanzil Colony, Somajiguda, Hyderabad, Telangana-500082.Editor : Sudheer kumar katepally ph: 9000657700 PRGI NO: TGTEL/A2380